వారం గత వారంలోకి ఓ విహంగ వీక్షణం

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com    WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ    fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

3-3-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 32 పేజీలు: 10+4 వెల: 8.00


చత్తీస్‌గఢ్‌లో బిజెపినేత దారుణ హత్య

పక్షం రోజుల్లోనే లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్

5లో








వారణాసి నుంచి మోడీ, గాంధీనగర్‌నుంచి అమిత్‌షా

## బిజెపి తొలిజాబితాలో 195 మంది

### కేంద్ర మంత్రులు - 34, మహిళలు - 28

### ఒబిసి - 57, ఎస్సీ - 27, ఎస్టీ - 18

### తెలంగాణ నుంచి 9 మంది ఎంపిక

### పొత్తులు తేలని కారణంగా ఎపి వాయిదా

**న్యూఢిల్లీ, మార్చి 2:** దేశవ్యాప్తంగా బిజెపి ఆశావహులు ఎంతో ఆసక్తితోను, ఉత్కంఠగా ఎదురుచూస్తున్న అభ్యర్థుల జాబితా రానేవచ్చింది. తొలిజాబితాలో వందమంది పేర్లు ఉంటాయని అందరూ ఊహించారు. అంచనాలకు భిన్నంగా మొత్తం 195 మందితో బిజెపి తొలిజాబితాను సిద్ధంచేసింది. రాష్ట్రాలవారీగాచూస్తే పశ్చిమబెంగాల్ 27, మధ్యప్రదేశ్ 24, గుజరాత్ 15, రాజస్థాన్ 15, కేరళ 12, తెలంగాణ 9, జార్ఖండ్ 11, ఛత్తీస్‌ఘర్ 12, ఢిల్లీ ఐదు, జమ్ముకాశ్మీర్ రెండు, ఉత్తరాఖండ్‌లో ముగ్గురు, అరుణాచల్‌ప్రదేశ్ రెండు, గోవా ఒకటి, త్రిపుర ఒకటి అండమాన్ నికోబార్ ఒకటి, డామన్ అండ్ దయ్యూ ఒకటి చొప్పున అభ్యర్థులను ప్రకటించింది. తొలిజాబితాలో 28 మంది మహిళలు, యువతకు 47 స్థానాలిచ్చిన బిజెపి ఎస్సీలకు 27, ఎస్టీలకు 18స్థానాలు కేటాయించామని బిజెపినేత వినోద్ తావ్‌డే తెలిపారు. అలాగే తొలిజాబితాలో 57 మంది ఒబిసి అభ్యర్థులుంటే 34 మంది కేంద్ర మంత్రులకు కూడా టికెట్లు ఇచ్చింది.అయితే >>2

# కొత్త పథకాలతో మేనిఫెస్టో

- తుది మెరుగులు దిద్దుతున్న సిఎం జగన్
- ప్రత్యక్ష ఎన్నికల్లోకి విజయసాయి
- నెల్లూరు లోక్‌సభనుంచి పోటీకి అవకాశం
- తొమ్మిదవ జాబితాలో ఒక ఎంపి, రెండు అసెంబ్లీ సీట్లకు అభ్యర్థులు



**విజయవాడ,మార్చి2,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీ 2024 సార్వత్రిక ఎన్నికలకు నూతన సంక్షేమ,అభివృద్ధి పథకాలతో నూతన మేనిఫెస్టోను దాదాపు సిద్ధం చేసింది. వ్యవసాయం. విద్యా, వైద్యం,మహిళా సంక్షేమ,గ్రామీణాభివృద్ధి,ఉపాధి కల్పన, పారిశ్రామీకరణ, దీర్ఘకాలిక రుణాల మాఫీ తదితరంశాలు కీలకం పరిగణనలోకి తీసుకుని ఈ ఎన్నికల ప్రణాళికను రూపొందిస్తున్నారు. నవరత్నాల కార్యక్రమాలను అమలు చేస్తూనే మరో అయిదేళ్ల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సిఎం జగన్ ఈ ఎన్నికల ప్రణాళికను రూపొందిస్తున్నారు. దాదాపు పలు అంశాలల్లో పార్టీ సీనియర్‌నేతలతోను,సామాజిక,ఆర్థిక నిపుణులు, ఆర్థికవేత్తలతో సిఎం జగన్ చర్చించిన అనంతరమే ఈ ప్రణాళికను ఒక కొలిక్కి తెస్తారంటున్నారు. ఈ నెల 10న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో మేనిఫేస్టోను సిఎం జగన్ విడుదల చేస్తారు. చంద్రబాబు,భవిష్యత్తు గ్యారెంటీ,ఆరు కీలక హామీలకు భిన్నంగా తాజా ఎన్నికల ప్రణాళికలో అమలుకు వీలైన అనేక అనుహ్య సంక్షేమ పథకాలను ప్రకటిస్తారంటున్నారు.ఎన్నికల హామీలో ప్రతి అంశం ప్రజలల్లో విశ్వసనీయతను పెంచే దిశలో ఉంటాయన్నారు.

చివరి క్షణం వరకు ఎన్నికల ప్రణాళికలోని అంశాలు బయటకు వెలువడకుండా ఉండాలని సిఎం జగన్ ఆదేశించినట్లు సమాచారం.కేవలం టిడిపి అనుకూల సర్వే సంస్థలు వెల్లడించే సర్వే ఫలితాలు తప్పించి,జాతీయ మీడియా,రాష్ట్రంలోని కీలక సంస్థలు,ఆఖరికి టిడిపి అనుకూల మాధ్యమాలు జరిపిన సర్వేలు మన పార్టీకి అనుకూల రీతిలో ఉన్నాయని సిఎం జగన్ అందుబాటులో ఉన్న మంత్రులు,ఎంఎల్‌ఏలతో వ్యాఖ్యానిస్తున్నట్లు సమాచారం. ఎన్నికల జాబితా దాదాపు ఖారారు అయిందని ఆయన పార్టీ వర్గాలుకు చెబుతున్నాయి. స్వల్పమార్పులతో ఆయన తాజాగా తొమ్మిదవ జాబితాను రూపొందించారు. పార్టీలో కీలక వ్యూహకర్తల్లో ఒక్కరిగా ఉన్న రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డిని ఆయన ప్రత్యక్ష ఎన్నికల రంగంలోకి దించుతున్నారు. ఇక పార్టీ అభ్యర్దులు, మార్పులు చేర్పులు చేస్తున్న సందర్భంలో అలిగి విపక్షాల గూటిలో చేరుతున్న ఎంఎల్‌ఎలు,ఎంపీల గురించి సిఎం జగన్ వద్ద పార్టీ నాయకులు ప్రస్తావిస్తుంటే, పార్టీ మీద,నాయకత్వం మీద నమ్మకం లేకుండా వాపును చూసి బలుపు అనుకునే వారి గురించి ఆలోచించడం అనసరమని సిఎం జగన్ వ్యాఖ్యానించారంటున్నారు.

ప్రజాభిప్రాయానికి అనుగుణంగానే మనం అభ్యర్దులను మార్చాం,ఆయా కొత్త అభ్యర్దులను రహస్యంగా సేకరించిన ప్రజాభిప్రాయం మేరకు మాత్రమే నియమించామని జగన్ వ్యాఖ్యానిస్తున్నారు. ప్రజలు పార్టీని నమ్ముతున్నారు.మన వాళ్ళకు విశ్వసనీయత ఉంది. పార్టీ వారు పదవులను నమ్ముకుంటున్నారు. విపక్షాల అనుకూల మాధ్యమాల,నాయకుల ప్రలోభాలకు లొంగుతున్నారు. కానివ్వండి దెబ్బ వాళ్లకే.నొప్పి వాళ్లకే మనకెందుకు అని సిఎం జగన్ చమత్కరించారంటున్నారు. వైఎస్సార్సీ ఇన్‌చార్జిల తొమ్మిదో జాబితాను సిఎం జగన్ తీవ్ర కసరత్తు తరువాత ప్రకటించారు.ఈ జాబితాలో ఆయన నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్దిగా ఆయన రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డిని ప్రకటించారు. మంగళగిరి అసెంబ్లీ స్ధానానికి ఇప్పటి వరకు గంజి చిరంజీవిని సమన్వయకర్తగా కొనసాగిస్తారని భావించారు.ఎంఎల్ఏ ఆర్కే బ్యాక్ టు పెవిలియన్ అన్నట్లుగా తిరిగి పార్టీలో వచ్చినందున ఆయన మాటకు విలువనిస్తూ మురుగుడు లావణ్యను అభ్యర్దిగా ప్రకటించారు. గంజి చిరంజీవికి మరో కీలక బాధ్యతను సిఎం జగన్ అప్పగిస్తారంటు న్నారు. చిరంజీవి ఇప్పటికే చేనేత >>2

## హథీరాంజీ మఠం 'మహంతు' బాగోతంపై తనిఖీలు



**తిరుమల,ఫిబ్రవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** దేవాదాయశాఖ పరిధిలోని హతీరాంజీమఠం కస్టోడియన్‌గా అర్జున్‌దాస్ మహంతు పాలనలో అక్రమాలు,అవినీతిపై రాష్ట్ర ధార్మికపరిషత్ అధికారులు తనిఖీలు చేపట్టారు. గత కొంత కాలంగా మఠం పాలన నుండి మహంతును తొలగించిన ప్రభుత్వం ఆ స్థానంలో ధార్మిక పరిషత్తుకు చెందిన అధికారిని నియమించిన విషయం విదితమే. ఆయన సారధ్యంలో శనివారం సాయంత్రం తిరుమలలోని హతీరాంజీ మఠం కార్యాలయంలో, మహంతు నివాసమున్న గదిలో దేవాదాయశాఖ అధికారి రామకృష్ణారెడ్డి, తిరుమల పోలీసులు, టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో దాదాపు రెండుగంటలపాటు తనిఖీలు చేశారు. పలు రికార్డులు స్వాధీనం చేసుకుని పరిశీలించిన తరువాత మఠంకు సంబంధించి తిరుపతి, తిరుమలతోబాటు చిత్తూరు జిల్లాలో స్థలాల అమ్మకాలు, అనధికారికంగా ఆక్రమణలపై దర్యాప్తు చేపడతామని దేవాదాయశాఖ అధికారులు తెలిపారు.

## అమరావతి ప్రాంత కూలీ కుటుంబాలకు రూ. 21.97 కోట్లు విడుదల

**విజయవాడ,మార్చి2,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి ప్రాంతంలోని వ్యవసాయ కూలీలకు ఎపి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇప్పటికే వారికి నెలనెల ఇచ్చే పెన్షన్ మొత్తాన్ని 2500 లనుంచి రూ.5వేలకు పెంచింది.ఈ నెల నుంచి పెంచిన ఫించన్లు అమలులోకి తీసుకుని రానున్నది.వీటితో పాటు ఉచిత విద్య, వైద్య వసతుల కల్పనకు రూ.21.19 కోట్లు విడుదల చేసింది. ఇందుకు సంబంధించిన జీవోను ప్రభుత్వ విడుదల చేసింది. సిఎం జగన్ ఆదేశాల మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. నిధుల విడుదలను తక్షణ ప్రాతిపదికన అమలులోకి తీసుకుని వస్తూ రాష్ట్ర ప్రభుత్వ పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి ఉత్తర్వులు జారీ చేసారు. ప్రభుత్వ ఈ తాజా ఉత్తర్వుల వలన అమరావతి ప్రాంత వ్యవసాయ కూలీలకు మంచి ప్రయోజనం లభిస్తోంది.

## 'సాగర్' కుడికాలువకు గోదావరి నీళ్లు తెస్తా

- వరికపూడిశెల ప్రాజెక్టు పూర్తిచేసే బాధ్యత నాది
- పల్నాడుజిల్లాలో 'రా కదలిరా'సభలో చంద్రబాబునాయుడు
- టిడిపిలో చేరిన నరసరావుపేట వైఎస్సార్సీ ఎంపి లావు కృష్ణదేవరాయలు

**అమరావతి, మార్చి 2, ప్రభాతవార్త ప్రతినిధి:** వచ్చే ఎన్నికల్లో టిడిపి-జనసేన గెలుపును ఎవరూ ఆపలేరని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం రాత్రిపల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం దాచేపల్లిలో నిర్వహించిన రా ..కదలిరా సభలో ఆయన మాట్లాడారు.. నేడు వైఎస్సార్సీ ఎంపిలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, లావు కృష్ణదేవరాయులు, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌లు టిడిపిలో చేరారని తెలిపారు.. స్వలాభం కోసం కాకుండా ప్రజా సేవ కోసం వీరు పార్టీలో చేరారని అన్నారు. మీ అందరి ఆమోదంతో ఐవీఆర్ ఎస్ సర్వే నిర్వహించి వీరిని పార్టీలో చేర్చుకున్నామని అన్నారు. రేపు మరోఎంపి మాగుంట శ్రీనివాసరెడ్డి కూడ పార్టీలోచేరుతున్నారని అన్నారు. వైఎస్సార్సీలో సీటు కావాలంటే డబ్బులుకట్టాలని చంద్రబాబు, పవన్‌ను తిట్టాలన్నారు.. అవన్నీ మేం చేయలేమని వీరు టిడిపిలోచేరారని తెలిపారు. వరికెశెలపూడి ప్రాజెక్టుకు లావు కృష్ణదేవరాయులు అన్ని అనుమతులు తెచ్చారని, దాన్ని పూర్తిచేసే బాధ్యత టిడిపి-జనసేనదే అని అన్నారు.. అభివృద్ధికి మారుపేరు టిడిపి అని పేర్కొన్నారు.. విధ్వంసానికి ప్రతిరూపం వైఎస్సార్సీ అనిఅన్నారు.. పల్నాడులో నాకు ప్రాణసమానమైన నాయకులు, కార్యకర్తల్ని పోగొట్టుకున్నానని, పల్నాడుపులి కోడెల శివప్రసాద్‌ను మానసికంగా వేధించి ఆత్మహత్యకు పాల్పడేలా చేశారన్నారు.

ఎంతోమంది కార్యకర్తలు టిడిపి జెండా కోసం ఇక్కడ బలయ్యారని అన్నారు.. తోట చంద్రయ్య జై తెలుగుదేశం అంటూ ప్రాణాలొదిలారని అన్నారు.అలాంటి కార్యకర్తల్ని నా జీవితంలో మర్చిపోని చెప్పారు. జంగమహేశ్వరపాడులో జల్లయ్యయాదవ్, దాచేపల్లిలో పురంశెట్టి అంకుల్, అంబాపురంలో దోమతోటి విక్రమ్, నరసరావుపేటలో మైనార్టీ సోదరుడు ఇబ్రహీంలను చంపారన్నారు. నకిరేకల్లులో మంత్రిబాయి అనే ఎస్టీ మహిళను అప్పు తీర్చనందుకు ట్రాక్టర్‌తో తొక్కించి చంపారి, తాజాగా రెంటచింతల మండలం మల్లవరంలో సామినిబాయిని నీళ్ల అడిగినందుకు ట్రాక్టర్‌తో తొక్కించి చంపారన్నారు. ఇవన్నీ నేను మర్చిపోనని, గురజాలలో11 మంది, మాచర్లలో 8మందిని జిల్లా వ్యాప్తంగా >>2



శనివారం హైదరాబాద్‌లో చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన వసంత కృష్ణప్రసాద్

## టిడిపిలోకి 'వసంత'

### వైఎస్సార్సీకి మరో షాక్

### చంద్రబాబు సమక్షంలో చేరిన కృష్ణప్రసాద్

**విజయవాడ,మార్చి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్సీ ఎంఎల్ఏ వసంత కృష్ణ ప్రసాద్(కెపి) టిడిపిలో చేరారు. శనివారం ఉదయం ఆయన హైదారాబాద్‌లోని టిడిపి అధినేత చంద్రబాబు నివాసానికి చేరుకున్నారు.చంద్రబాబు ఆయనకు పసుపు పచ్చ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు.ఆయనతోపాటు మైలవరం నియోజకవర్గానికి చెందిన ఒక ఎంపిపి,ఇద్దరు వైస్ ఎంపీపీలు, 12మంది సర్పంచ్‌లు,ఆరుగురు ఎంపిటిసి సభ్యులు, ఏడుగురు సహకార సంఘాల అధ్యక్షులు,ఇద్దరు వైకాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు టిడిపిలో చేరారు.మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు కుమారుడైన వసంత కృష్ణ ప్రసాద్ మొదటి నుంచి కాంగ్రెస్ అభిమానిగాను,వైఎస్సార్ కుటుంబానికి సన్నిహితంగా ఉన్నారు.నందిగామ నియోజకవర్గంలో 1999లో దేవినేని వెంకటరమణ మరణానంతరం ఆయన టిడిపి అభ్యర్ధిగా పోటీ చేసిన దేవినేని ఉమా మహేశ్వరరావుకు ప్రత్యర్ధిగా, కాంగ్రెస్ అభ్యర్ధిగా రంగంలోకి >>2

## సముద్రంలో ముగ్గురు విద్యార్థులు గల్లంతు

### మహాబలిపురం వద్ద దుర్ఘటన

### విహారయాత్ర మిగిల్చిన విషాదం

### ముగ్గురూ పలమనేరు కాలేజి స్టూడెంట్లు



విజయ్ (ఫైల్)    మోనిష్ (ఫైల్)    ప్రభు (ఫైల్)

**చిత్తూరు, మార్చి 2 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా పలమనేరు డిగ్రీ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులను విషాదం వెంటాడింది. కాలేజీ సెలవు కావడంతో స్నేహితులతోకలిసి తమిళనాడు రాష్ట్రం మహాబలిపురం వెళ్లిన విద్యార్థుల్లో ముగ్గురు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు. మహాబలిపురం సముద్రం ముగ్గురు విద్యార్థులను కబళించింది. సముద్రంలో కొట్టుకుపోయి మృతిచెందిన విద్యార్థుల్లో బంగారుపాళ్యం మండలం నలగాంపల్లి పంచాయతీ కెసి.పల్లి గ్రామంకు చెందిన విజయ్(19), మోనిష్(19), పులిచెర్ల మండలానికి చెందిన ప్రభు(19)లు వున్నారు. ఇందులో విజయ్ మృతదేహం గజ ఈతగాళ్లకు లభ్యం కాగా మిగిలిన మోనిష్, ప్రభుల మృతదేహాల కోసం సముద్రంలో గాలిస్తున్నారు. వివరాలిలా వున్నాయి. పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాబ్‌మేళా నిర్వహించడంతో >>2

## సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం

### పొత్తులుంటే సరి.. లేకున్నా సైసై

### పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శివప్రకాశ్‌తో రాష్ట్ర నేతల చర్చలు



**విజయవాడ,మార్చి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో సార్వత్రిక ఎన్నికల కోసం బిజెపి రాష్ట్ర విభాగం సర్వసన్నద్ధమవుతుంది. అభ్యర్థుల ఎంపిక,పొత్తులపై పార్టీ కేంద్ర నేతలు చర్చలు ప్రారంభించారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఆదేశాలు మేరకు పార్టీ జాతీయ సహసంఘటనా కార్యదర్శి శివప్రకాష్ ఢిల్లీ నుంచి బిజెపి రాష్ట్ర కార్యాలయానికి చేరుకున్నారు. శనివారం, ఆదివారం ఆయన పార్టీ అభ్యర్థులు ఎంపిక, ఏ నియోజకవర్గంలో పోటీకి దిగవచ్చు,ఎన్ని పార్లమెంటు స్థానాల్లో పోటీ చేయవచ్చునసే అంశాలపై ఆయన రాష్ట్ర నాయకులతో చర్చిస్తున్నారు. బిజెపి రాష్ట్రంలో టిడిపి, జనసేనతో పొత్తుకు సంబంధించి నాయకులనుంచి పెద్దగా స్పందన రాలేదంటున్నారు.

బిజెపి చీఫ్ పురందేశ్వరి ఈ అంశంలో అధిష్టానం నిర్ణయాన్ని గౌరవిస్తామని క్లుప్తంగా వ్యాఖ్యానించినట్లు తెలిపారు. పొత్తులు లేకుండా పోటీ చేయగలమా? లేదా? అనే అంశంపై శివప్రకాష్ ఆరా తీసారు.బిజెపితో జనసేన పొత్తు అంశంపై పవన్ చేసిన వ్యాఖ్యలు బాధ కలిగించినట్లు చెప్పారంటున్నారు.అంతే కాకుండా మన నిర్ణయంతో నిమిత్తం లేకుండా జనసేన-బిజెపి కలిసి 118 అసెంబ్లీ స్థానాల్లో పొత్తులో ఉన్నట్లు ప్రకటించాయని, వాటిలో 24 జనసేనకు కేటాయించగా,ఆ పార్టీకి మూడు పార్లమెంటు సీట్లు ఇచ్చారని తెలిపారు. మిగిలిన సీట్లు మనతో పొత్తు విషయం తెలిస్తే ప్రకటిస్తారని విష్ణుకుమార్‌రాజు చెప్పినట్లు సమాచారం. ఆదినారాయణరెడ్డి పొత్తున్నా లేకపోయిన పార్టీకి రాష్ట్రంలో మంచి ఆదరణ ఉందని స్పష్టం చేసినట్లు సమాచారం.తాను జమ్మలమడుగు నుంచి రంగంలో ఉంటానని చెప్పినట్లు తెలుస్తోంది..ఈ సమావేశంలో ఈ రోజు ఎక్కువ మంది నాయకులు టిడిపితో పొత్తుకు ఆసక్తి చూపలేదంటున్నారు. పొత్తు ఉన్నా >>2


శనివారం బీహార్‌లోని ఔరంగాబాద్‌లో ఒకేవేదికపై ప్రధాని మోదీ, నితీశ్ కుమార్

# బిజెపి తొలిజాబితాలో 195 మంది

>> మిత్రపక్షాలతో పొత్తులున్న రాష్ట్రాల్లో మాత్రం సీట్లుకూరును కొన్నింట పక్కనపెట్టింది. ఆదిశగా చూస్తే ఆంధ్రప్రదేశ్‌లో ఒక్కస్థానానికి కూడా అభ్యర్థిని ప్రకటించలేదు. తెలుగుదేశం పార్టీ, జనసేనలతో కలిసి పోటీచేస్తుందా లేక ఒంటరిగానే ఆంధ్రప్రదేశ్‌లో పోటీకి వస్తుందా అన్నది తేలాల్సి ఉంది. విశ్వసనీయ వర్గాలసమాచారంప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని స్థానాలు తమకు కేటాయించాలని ముందుగానే బిజెపి హుకుం జారీచేసిందని తెలుస్తోంది. అందువల్లనే టిడిపి, జనసేనపార్టీలు పొత్తుస్థానాలుప్రకటించలేదు. బిజెపి కోరిన స్థానాలపై స్పష్టతవస్తే తమ పూర్తి అభ్యర్థుల జాబితాను ప్రకటించాలని చూస్తున్నాయి. అయితే ప్రస్తుత పరిస్థితులను బట్టిచూస్తుంటే ఆంధ్రప్రదేశ్‌లో అభ్యర్థుల జాబితాను రెండోదశజాబితాలో విడుదల చేయవచ్చని లేనిపక్షంలో చిట్టచివరి జాబితాకే ఏపి పరిమితం అవుతుందనేదేనని చెబుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వారణాసినుంచే పోటీచేస్తుంటే కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ లక్నో, కేంద్రమంత్రి స్మృతి ఇరాని మళ్లీ అమేథి నుంచే పోటీచేస్తున్నారు. అదేవిధంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మరోసారి గాంధీనగర్ స్థానం నుంచే పోటీలో ఉన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌నుంచి కేంద్ర మంత్రి కిరణ్‌రిజిజు, ఉత్తర ఢిల్లీ నుంచి మనోజ్ తివారి, కేరళలోని త్రిశూర్‌నుంచి సురేష్‌గోపి, మధ్యప్రదేశ్‌లోని విదిశ నియోజక వర్గం నుంచి మాజీ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్‌లు పోటీలో ఉన్నారు. కాగా అస్సాం మాజీ సిఎం శరభానందసోనోవాల్ అక్కడ దిబ్రూగఢ్‌నుంచి పోటీచేస్తున్నారు. అలాగే ప్రస్తుత కేబినెట్‌లోని పరసోత్తం రూపాలా రాజ్‌కోట్‌నుంచి పోటీలో ఉంటే పోర్‌బందర్‌స్థానంనుంచి కేంద్ర ఆరోగ్య మంత్రి మన్సుక్‌భాయ్ మాండవీయ పోటీలో ఉన్నారు. అలాగే జమ్ముకాశ్మీర్‌లోని ఉధమ్‌పూర్ నుంచి ప్రస్తుత మంత్రి డా.జితేంద్రసింగ్ పోటీ చేస్తారు. ఇక జమ్మునుంచి ఆరాష్ట్ర బిజెపి చీఫ్ జుగల్‌కిశోర్‌శర్మకు టికెట్ ఇచ్చింది. జార్ఖండ్‌లోని ధుంకా ఎస్టీస్థానంనుంచి సునీల్‌సోరెన్‌పోటీచేస్తే గొడ్డా స్థానంనుంచి నిశికాంత్‌దూబే కుంటి ఎస్టీ స్థానంనుంచి అర్జున్‌ముండా, హజారీబాగ్‌నుంచి మనీశ్ జైస్వాల్‌లు పోటీలో ఉంటారు. హజారీ బాగ్‌నుంచి జయంత్‌సిన్హా ఇప్పటివరకూ ప్రాతినిధ్యం వహిస్తే ఈసారి ఆస్థానం జైస్వాల్‌కు కేటాయించారు. ఇక కేరళలోని త్రిశూర్‌నుంచి సురేష్ గోపి పోటీచేస్తుండగా పతనంతిట్టనుంచి కేంద్ర రక్షణశాఖ మాజీ మంత్రి ఏకే ఆంటోని కుమారుడు అనిల్‌కె ఆంటోని పోటీలో ఉన్నారు. ఇప్పటికే కేంద్ర సహాయ మంత్రిగా ఉన్న వి.మురళీధరన్ అట్టింగల్‌నుంచి ఐటి, ఎలక్ట్రానిక్స్‌శాఖల మంత్రి రాజీవ్‌చంద్రశేఖర్ తిరువనంతపురం నుంచి పోటీ చేయనున్నారు. ఇక మధ్యప్రదేశ్‌లో అయితే గుణ స్థానంనుంచి కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, విదిశ స్థానంనుంచి మాజీ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్‌లు పోటీలో ఉన్నారు. ఇక రాజస్థాన్‌లోని బికనీర్ ఎస్సీ స్థానంనుంచి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్, అల్వార్‌నుంచి భూపేంద్ర యాదవ్‌లు పోటీలో ఉన్నారు. కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ జోధ్‌పూర్ నుంచిపోటీలో ఉంటే ప్రఖ్యాత కోట స్థానంనుంచే మళ్లీ స్పీకర్ ఓంబిర్లా పోటీలో ఉంటారు. అలాగే త్రిపుర మాజీ ముఖ్యమంత్రి బిప్లబ్‌కుమార్‌దేబ్ త్రిపుర వెస్ట్‌నుంచి పోటీలో ఉంటారు. ఇక యూపిలోని తన సొంత నియోజకవర్గం మధురనుంచే హేమమాలిని పోటీలో ఉన్నారు. హుగ్లీ స్థానంనుంచే సిట్టింగ్ ఎంపి లాకెట్‌ఛటర్జీ పోటీలో ఉంటారు. వీరుకాకుండా సిట్టింగ్ ఎంపిల్లో అధికశాతం టికెట్లు కూడా దక్కించుకున్నట్లు ప్రస్తుత 195 స్థానాల జాబితాను బట్టి తెలుస్తోంది.

# కొత్త పథకాలతో మేనిఫెస్టో

>> రంగానికి సంబంధించి క్యాబినెట్ స్థాయి పదవిలో ఉన్నారు. వైకాపాలో టిక్కెట్టు దక్కక పోవడంతో చిరంజీవి కంటతడి పెట్టుకున్నారు. టిడిపిలో చేరతారంటున్నారు. కర్నూలు ఎంఎల్‌ఏ సీటును అధికారికంగా రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఇంతియాజ్‌కే కేటాయిస్తున్నట్లు సిఎం జగన్ అధికారికంగానే వెల్లడి చేసారు. మేనిఫెస్టో రూపకల్పన పూర్తి కావొస్తున్న క్రమంలో సిఎం జగన్ ఆయా నియోజకవర్గాల్లో పార్టీ టిక్కెట్లు లభించకపోయినా, పార్టీని వీడని ప్రజాప్రతినిధుల తోను, అసంతృప్తి వాదులతోను నేరుగా సంప్రదింపులు జరుపుతారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఈ పర్యాయం ఆయా నియోజకవర్గాల్లో సీట్లు కేటాయించడమన్నారు. సామాజిక న్యాయం చేయాలని ఆలోచన, ఆయా నియోజకవర్గాల్లో స్థానికంగా ఆయా వర్గాల సంఖ్యాబలాన్ని దృష్టిలో ఉంచుకుని మనం ఈ నిర్ణయం తీసుకున్నామన్న విషయం గ్రహించాలని సిఎం జగన్ పార్టీ నేతలతో వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం, కృష్ణా జిల్లా పెనమలూరుల్లో మనం బిసి అభ్యర్థులను నిలబడితే విపక్షాలు వ్యాఖ్యానాలు విచిత్రంగా ఉన్నాయన్నారు. ఈ రెండు నియోజక వర్గాల్లో మన అభ్యర్థులు ఘనవిజయాలను సాధిస్తారని సిఎం జగన్ వ్యాఖ్యానించారంటున్నారు. మనం వద్దనుకున్న వారిని చంద్రబాబు చేరదీస్తున్నారు. కనీసం అక్కడ ఆయన పార్టీకి అభ్యర్థులు కూడా లేని పరిస్థితి అన్నారంటున్నారు. మొత్తమ్మీద వైనాట్ 175 అనే నినాదానికి అనుకూలంగానే వచ్చే ఎన్నికల్లో అద్భుత ఫలితాలు సాధిస్తామనే నమ్మకంతో సిఎం జగన్ ఉన్నారు. దాదాపు మన అభ్యర్థుల ఖరారు పూర్తయింది. మార్పులు, చేర్పులు చేసిన అభ్యర్థుల వివరాలే ప్రకటించాం, మిగతా వారిలో పాతవారే అభ్యర్థులుగా ఉంటారని సిఎం జగన్ వెల్లడించేసినట్లు సమాచారం.

# టికెట్ ధరలు తగ్గించిన భారతీయ రైల్వే!

**న్యూఢిల్లీ, మార్చి 2:** కరోనా సమయంలో భారతీయ రైల్వే ప్యాసింజర్ రైళ్లనన్నింటినీ ఎక్స్‌ప్రెస్ రైళ్లుగా మారుస్తూ వాటి ఛార్జీలను కూడా భారీగా పెంచింది. చిన్న చిన్న స్టేషన్లలో రైళ్లను నిలుపుదల చేయడం కూడా నిలిపివేసింది. పెద్ద పెద్ద స్టేషన్లలోనే ఆపేలా చర్యలు తీసుకుంది. దగ్గరలోని నగరాలు, పట్టణాల మధ్య తిరిగే మెము, డెముతోపాటు ప్యాసింజర్ రైళ్ల టికెట్ ధరలను కూడా పెంచింది. దీనిపై దేశవ్యాప్తంగా విమర్శలు వచ్చాయి. కనిష్ఠంగా రూ.10 ఉండే టికెట్ ధరలను కూడా రూ.35 నుంచి రూ.55కు పెంచారు. చిరువ్యాపారులకు, సామాన్యులకు ఇవి మోయలేని భారంగా మారాయి. కరోనా అదుపులోకి రావడంతోపాటు రైళ్లన్నీ ప్రయాణికులతో కిటకిటలాడు తుండటంతో ప్యాసింజర్ రైళ్ల ఛార్జీలు తగ్గించాలని అధికారులు నిర్ణయంతీసుకున్నారు. ధరల తగ్గింపు కూడా తక్షణమే అమల్లోకి వచ్చింది. ప్రస్తుతం ఉన్న మెము, డెము, సున్నా నెంబర్‌తో తిరిగే రైళ్లు, ఎక్స్‌ప్రెస్ పేరుతో తిరుగుతున్న ప్యాసింజర్ రైళ్ల ఛార్జీలను 50 శాతానికి తగ్గించారు. దీనికి సంబంధించిన వివరాలను రైల్వేబోర్డు జోనల్ మేనేజర్లకు పంపించింది. ఇప్పటికే టికెట్ ధరలను సవరించగా, యుటిఎస్‌లో కూడా మార్పులు చేశారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజు 10,748 రైళ్లు నడుస్తుండగా భవిష్యత్తులో వీటి సంఖ్యను 13వేలకు పెంచబోతున్నారు. రాబోయే నాలుగు సంవత్సరాల్లో కొత్తగా మూడువేల రైల్లు పట్టాలెక్కుతాయి. సంవత్సరానికి 5 వేల కిలోమీటర్ల ట్రాక్ అందుబాటులో వస్తుంది. వీటికి అనుగుణంగా కొత్త రైళ్లు కూడా ప్రయాణికులకు అందుబాటులో ఉండనున్నాయి. సంవత్సరానికి 800 కోట్ల మంది ప్రయాణికులు రైళ్లలో ప్రయాణిస్తున్నారు. భవిష్యత్తులో ఈ సంఖ్యను వెయ్యి కోట్లకు పెంచేలా రైల్వే వర్గాలు తీసుకుంటోంది. ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు పుష్ అండ్ పుల్ సాంకేతికతతో రైళ్లను రూపొందిస్తోంది.



# ఎన్నికలకు సిద్ధం

>> లేకున్నా పోటీకి సిద్ధమవుతామని ఒంటరిగా పోటీచేసినా కొన్ని నియోజకవర్గాలు గెలవమని తెలిపారంటున్నారు. విజయవాడ సెంట్రల్, తాడేపల్లిగూడెంతో సహా అసెంబ్లీ స్థానాలు పొత్తులేకుండానైనా సరిగ్గా దృష్టిపెడితే గెలుస్తామని వివరించారంటున్నారు. రేపుకుడా అభిప్రాయసేకర సమావేశం జరుగుతుంది. ఆ తరువాత పొత్తు అంశంపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఎంపీ సిఎం రమేష్, ఆదినారాయణ రెడ్డి, విష్ణుకుమార్, పురందేశ్వరి, కిరణ్‌కుమార్ రెడ్డి, సత్యకుమార్ వంటి అగ్రనేతలతో శివప్రకాశ్‌తో విడివిడిగా సమావేశమయ్యారు.


శనివారం చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన నరసరావుపేట ఎంపి లావు కృష్ణదేవరాయలు

# గోదావరి నీళ్లు తెస్తా

>> 30 మంది టిడిపి కార్యకర్తలను వైఎస్సార్సీ కార్యకర్తలు పొట్టనపెట్టుకున్నారని అన్నారు. గ్రామాల్లో ఉండనీయకుండా టిడిపి కార్యకర్తల్ని వేధించారన్నారు.. దీనికి మూల్యం చెల్లించక తప్పదన్నారు. నేను కన్నెర్ర జేస్తే వైకాపానేతలు బయట తిరగలేరన్నారు. పల్నాడులో నరహంత కుల్ని ఎవరినీ వదిలిపెట్టను అని అన్నారు.

**పల్నాడు జిల్లాకు హామీలు :**

నాగార్జునసాగర్ కుడి కాల్వలకు గోదావరి నీళ్లు తీసుకొస్తామని, వరికపుడిశెల ప్రాజెక్టును పూర్తి చేస్తామని చంద్రబాబు తెలిపారు. వాటర్‌గ్రిడ్ పూర్తి చేసి ఇంటింటికీ మంచినీరు అందిస్తామని తెలిపారు. బుగ్గవాగు నుంచి గ్రావిటీ ద్వారా దాచేపల్లి, పిడుగురాళ్లకునీళ్లిస్తామని తెలిపారు. తంగెడ, కొత్తపాలెం, పిల్లుట్ల గ్రామాలకు లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి నీరిస్తామని తెలిపారు. గురజాలలో టిడిపి హయాంలో నిర్మించిన ఇళ్లన్నీ పూర్తిచేసిస్తామని, నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు. రోడ్లకు మహర్దశ తీసుకొస్తామని, సమసమాజ స్థాపనకు చాపకూడు పల్నాటి బ్రహ్మనాయుడు అని ఆయన స్ఫూర్తితో కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ప్రజలు ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. పల్నాడులో పారాల్సింది రక్తపాతం కాదని, నీళ్లు అని అన్నారు.

# పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## కరవు మండలాల్లో 100రోజుల పనిదినాలు కల్పించాలి: సిఎస్ జవహర్ రెడ్డి

**విజయవాడ, మార్చి 2, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా నేడు(ఆదివారం) జరుగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని రాష్ట్రంలో విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శి సంబంధితశాఖల అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో పల్స్ పోలియోతోపాటు పలు అంశాలపై ఆయన వీడియో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జవహర్‌రెడ్డి మాట్లాడుతూ నేడు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5సంవత్సరాలలోపు వయస్సు గల 53,35,519మంది చిన్నారులకు పోలియో నివారణా చుక్కల మందు వేసేందుకు 37,465 పోలియో బూత్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందుకోసం 1693 మొబైల్‌టీంలు, 1087 ట్రాన్సిట్ టీంలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఆదివారం బూత్‌లలో చుక్కల మందు వేస్తారని, మిగిలిన చిన్నారులకు గ్రామీణ ప్రాంతాల్లో 4,5తేదీల్లోనూ, పట్టణ ప్రాంతాల్లో 4,5,6 తేదీల్లో ఆరోగ్యసిబ్బంది ఇంటింటికీ వెళ్లి చిన్నారులకు చుక్కలమందు వేస్తారని చెప్పారు. మురికివాడలు, సంచార జాతులు, ఇటుక బట్టీలు, నిర్మాణ పనులు జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిపెట్టి ఐదుసంవత్సరాల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో నివారణా చుక్కలమందు వేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వైద్యఆరోగ్యశాఖతో పాటు, విద్యా, స్త్రీశిశు సంక్షేమశాఖ, మున్సిపల్, పిఆర్‌అండ్‌ఆర్డీ, ఆర్‌టిసి తదితర శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి పల్స్ పోలియోను జయప్రదం చేయాలని కోరారు. కరువు మండలాల్లో ఉపాధిహామీ పనులు, తాగునీరుపై మాట్లాడుతూ కరువు మండలాల్లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 100 రోజుల పనిదినాలు తప్పనిసరిగాకల్పించాలని కలెక్టర్లను ఆదేశించారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీటికి ఇబ్బంది ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్లద్వారా నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. పప్పు దినుసులు, నూనెగింజల సేకరణపై సిఎస్ మాట్లాడుతూ మినుములు, పెసలు, వేరుశనగ తదితర పంట ఉత్పత్తులను మద్దతుధరకు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు ఎరువుల కొరత రాకుండా చూడాలని, ఎరువుల ధరలను నిరంతరం పరిశీలించాలని ఆదేశించారు.

# విద్యార్థులు గల్లంతు

>> అధికారులు కళాశాలకు సెలవు ప్రకటించారు. పలమనేరు డిగ్రీ కళాశాలలో బిఎస్సీ(డిఎహెచ్) ఒకేషనల్ కోర్సు చదువుతున్న విద్యార్థులు సైతం ఈ జాబ్ మేళాకు హాజరయ్యారు. జాబ్ మేళా ముగియడం, శుక్రవారం కళాశాలకు సెలవు ప్రకటించడంతో విద్యార్థులు తమ స్నేహితులతో కలిసి విహారయాత్ర ట్రిప్‌కు సిద్ధమయ్యారు. ఈ మేరకు మొత్తం 18 మంది విద్యార్థులు పలమనేరు నుండి వాహనం మాట్లాడుకుని శుక్రవారం మధ్యాహ్నం మహాబలిపురానికి బయలుదేరారు. విహారయాత్రకు బయలుదేరిన పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 16 మంది విద్యార్థుల్లో 11 మంది అబ్బాయిలు, 7 మంది అమ్మాయిలు వుండగా ఇతర కళాశాలకు చెందిన ఇద్దరు అబ్బాయిలు వున్నారు. వీరందరు మహాబలిపురంకు శుక్రవారం రాత్రి చేరుకొని అక్కడే బస చేశారు. ఆపై శనివారం తెల్లవారుజామున సముద్ర స్నానం చేయడానికి స్నేహితులందరు కలిసి సముద్రానికి వెళ్లారు. సముద్రంలో కొద్దిసేపు ఉత్సాహంగా గడిపిన విద్యార్థులకు సముద్ర అలల రూపంలో మృత్యువు వెంటాడింది. సముద్రంలో విద్యార్థులు ఆడుకొంటూ కొంత ముందుకు వెళ్లడం, అదే సమయంలో పెద్ద అలలు రావడం, ఆ అలల తాకిడిలో ముగ్గురు విద్యార్థులు సముద్రంలో గల్లంతయ్యారు. అలలు వెళ్లిన కొద్ది సేపటికి సముద్రం ప్రశాంతం కావడంతో సముద్రంలో ఆటల పాటలతో ఉత్సాహంగా గడుపుతున్న విద్యార్థులకు తమ స్నేహితులు ముగ్గురు కన్పించకపోవడంతో ఆందోళన చెందారు. సముద్రంలో వెతికినప్పటికీ తమ స్నేహితులు ముగ్గురు కన్పించకపోవడంతో స్నేహితుల్లో ఆందోళన పెరిగింది. కొద్దిసేపటికే అలల తాకిడికి తమతో పాటు ఆటల పాటలతో మునిగి తేలుతున్న ముగ్గురు స్నేహితులు సముద్రంలో గల్లంతయ్యారని తెలియడంతో విద్యార్థుల్లో విషాద ఛాయలు అలముకొన్నాయి. కొద్దిసేపటికి గల్లంతు అయిన తమ స్నేహితులు ఎవరో గుర్తించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులకు సమాచారం అందజేశారు. అప్పటికే మహాబలిపురం పోలీసులు సంఘటనా స్థలంకు చేరుకొని మహా గజ ఈతగాళ్లతో గల్లంతు అయిన విద్యార్థుల ఆచూకీ కోసం గాలింపులు చేపట్టారు. ఈ క్రమంలో గజ ఈతగాళ్లకు మృతి చెందిన విజయ్ మృతదేహం లభించింది. మిగిలిన ఇద్దరి మృతదేహాల కోసం సముద్రంలో గాలింపులు చేస్తున్నారు. తమ పిల్లలు సముద్రంలో గల్లంతు అయిన సమాచారం తెలిసిన వెంటనే బంగారుపాళ్యం మండలం నలగాంపల్లి పంచాయతీ కెసిపల్లి గ్రామంలో విషాధచాయలు అలముకొన్నాయి. అలాగే పులిచెర్ల మండలంకు చెందిన ఒక విద్యార్థి సముద్రంలో గల్లంతు కావడంతో ఆ గ్రామంలో విషాదం నెలకొంది. తమ పిల్లలు సముద్రంలో గల్లంతైన విషయం తెలిసిన వెంటనే విద్యార్థుల తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలిపించుకొంటూ మహాబలిపురంకు బయలుదేరి వెళ్లారు. అలాగే మహాబలిపురంలో మృతి చెందిన ముగ్గురు విద్యార్థులు మినహా మిగిలిన విద్యార్థులు విషాదంతో అక్కడి నుండి స్వస్థలం చేరుకోవడానికి వారి వాహనంలో బయలుదేరారు. ఈ మేరకు తమిళనాడు మహాబలిపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# టిడిపిలోకి 'వసంత'

>> దిగారు. ఓటమి పాలైన కాంగ్రెస్ పక్షాన గట్టిగా నిలబడ్డారు. 2004 ఆయన తిరిగి దేవినేని ఉమాపై పోటీకి సిద్ధమైన తరుణంలో తండ్రి అభ్యర్ధన మేరకు ఆయన అవకాశం ఇచ్చి పోటీ నుంచి తప్పుకున్నారు. రాష్ట్రమంతటా కాంగ్రెస్ గెలిచినా నందిగామలో టిడిపి అతిస్వల్పతేడా గెలిచింది. స్థిరాస్థి, జిన్నింగ్ మిల్లు రంగాల్లో అనంతర కాలంలో బిజీగా ఉన్న నియోజకవర్గ రాజకీయాల్లో చురుగ్గానే పాల్గొన్నారు. టిడిపికి కంచుకోట అన్న స్థితిలో ఉన్న నందిగామను కాంగ్రెస్‌కు పటిష్టంగా నిలిపారు. 2009 నందిగామ ఎస్సీ నియోజకవర్గం కావడంతో దేవినేని ఉమా మైలవరం నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. 2014 ఎన్నికల ముందు ఆయన టిడిపిలో చేరారు. అయితే దేవినేని ఉమా తనను పార్టీలో అవమానాలు పాలు చేస్తున్నారనే అభియోగించి టిడిపి నుంచి బయటకు వచ్చేసారు. 2019 ఎన్నికల్లో మైలవరం నియోజకవర్గం నుంచి అనుహ్యంగా అప్పటికి మంత్రిగా ఉన్న దేవినేని ఉమాపై భారీ మేజార్టీతో గెలుపొందారు. వైఎస్ జగన్ తొలి, మలి మంత్రివర్గ ఏర్పాటుల్లో ఆయనకు స్థానం దక్కుతుందనే ప్రచారం జరిగినా అది జరుగలేదు. ఈ అవకాశం పెడన ఎంఎల్ఏ జోగి రమేష్‌కు దక్కింది. అప్పటి నుంచి రమేష్‌కు ఆయన మధ్య తీవ్ర విబేధాలు పొడచూపాయి. మంత్రి స్వతహా మైలవరానికి చెందిన వారు. ఆయన అనుచరులు నియోజకవర్గంలో తనకు ఇబ్బంది కలిగిస్తున్నరని కెపి సిఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్లారు. సిఎం జోక్యంతో కెపి మెత్తబడినా ప్రభుత్వ వైఖరిపై అనేక సందర్భాల్లో ప్రత్యక్ష ఆరోపణలు చేసారు. ఇటీవల ఆయన అభివృద్ధి పనులు ప్రభుత్వం చేయడం లేదని నేరుగా ఆరోపించారు. కొన్ని రోజుల తరువాత ఆయన తాను టిడిపిలో చేరుతున్నట్టు ప్రకటించారు. నేడు ఆ పనిచేసారు. టిడిపిలో చేరిన అనంతరం వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఎపి అభివృద్ధి పారిశ్రామికపరంగా జరగాలన్నారు. అభివృద్ధి లేకుండా సంక్షేమ పథకాల వలన ఉపయోగం లేదన్నారు. అందుకే తాను టిడిపిలో చేరుతున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి నెట్టెం రఘురామ్, విజయవాడ పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ కేశినేని చిన్ని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది: 03-03-2024, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళ పక్షం
సప్తమి ఉ 8:46 , అనూరాధ మ 3:54
వ,రా 09:36 -11:14,
దు:సా 04:44 - 05:31,
శుభసమయం ఉ.6:00-7:00,
రాహుకాలం - సా . 04:30-6:00 వరకు

## వార్తాఫలం

**మేషం:** గృహ సమస్యల నుండి బయటపడతారు. స్నేహ ఒప్పందాలు బలపడతాయి

**వృషభ:** అకారణముగా ఒక మిత్రుడితో విరోధం రాకుండా జాగ్రత్త వహించండి

**మిథునం:** ఆర్థిక సంబంధ వ్యవహారాలలో లోటుపాట్లు తప్పక పోవచ్చు.శుభవార్త వింటారు.

**కర్కాటకం:** విపరీతమైన పని ఒత్తిడి మీ ఆరోగ్యాన్ని చెడగొట్టవచ్చు.దైవానుగ్రహం

**సింహం:** ధైర్యంతో తీసుకున్న ఒక నిర్ణయం సరికొత్త మలుపుకు దారి తీస్తుంది. వస్త్ర లాభం

**కన్య:** మీ పరిజ్ఞానానికి ప్రశంసలు లభిస్తాయి.కుటుంబ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**తుల :** వాహన, ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం తగదు. నూతన పెట్టుబడులు లాభిస్తాయి .

**వృశ్చికం:** నూతన వ్యాపారాలు కలిసి వస్తాయి.సంబంధాలు కుదురుతాయి.

**ధనుస్సు:** శుభకార్యాలు ఘనంగా నిర్వహిస్తారు. వాహనాలు కొనుగోలు.

**మకరం ::** నూతన వస్తువులు,ఆభరణాలు,వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**కుంభం:** శుభకార్యాలు ఘనంగా చేస్తారు. పాత వ్యాపారాలు బాగుంటాయి.

**మీనం :** ముఖ్య వ్యవహారాలలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:02/03/24

DAY - SINGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 353299
2nd Prize Rs.7000/- 43664
3rd Prize Rs.3500/-
05524 14973 30342 40426 55520
62190 62902 66945 94146 95472
4th Prize Rs.200/-
0391 1749 2260 5782 7456 8898 9091
9802 9914 9998
5th Prize Rs.100/-
1018 2012 2134 2771 3400 3856 4882
5908 6482 9157
6th Prize Rs.50/-
0023 1554 3452 4802 6608 7571 9148
0030 1641 3457 4866 6738 7584 9296
0139 1835 3484 4990 6739 7828 9391
0248 2159 3495 5056 6811 7959 9408
0259 2250 3627 5132 6862 8096 9441
0275 2278 3694 5211 6872 8125 9667
0288 2491 3812 5244 6957 8273 9809
0465 2698 3907 5275 6964 8317 9900
0495 2931 4013 5452 7177 8467 9922
0659 2934 4030 5825 7304 8588 9946
0762 3177 4192 5921 7485 8664
0840 3347 4419 5995 7507 8680
0973 3357 4425 6153 7527 8989
1178 3359 4591 6358 7533 9048
1441 3403 4711 6571 7534 9139

DAY - KUIL SERIES Dr No:228
1st Prize Rs.100000/- 652837
2nd Prize Rs.7000/- 93088
3rd Prize Rs.3500/-
04890 21491 45267 67003 69766
72404 81280 88364 95341 96116
4th Prize Rs.200/-
1105 1727 2262 4095 4463 4597 5503
5897 6456 7718
5th Prize Rs.100/-
0673 1187 4088 4699 4903 4982 5563
5650 7412 9537
6th Prize Rs.50/-
0152 1815 3240 4926 5925 7941 9038
0194 1825 3309 4930 6009 8027 9045
0205 1838 3626 4963 6057 8032 9052
0235 1845 4037 5201 6098 8052 9320
0625 1862 4070 5232 6170 8161 9583
0727 1881 4208 5264 6201 8287 9685
1100 2079 4312 5310 6238 8353 9743
1131 2283 4414 5331 6254 8463 9811
1190 2473 4426 5347 6445 8468 9825
1347 2920 4542 5464 6989 8480 9975
1352 2949 4544 5572 7272 8519
1386 3002 4549 5700 7296 8588
1597 3177 4661 5746 7441 8638
1690 3216 4736 5890 7470 8706
1767 3234 4916 5916 7597 9004

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:02/03/24

DAY - ROSA SERIES Dr No:228
1st Prize Rs.100000/- 167150
2nd Prize Rs.7000/- 02620
3rd Prize Rs.3500/-
09507 13837 23115 31435 44461
63197 70780 79342 83749 95530
4th Prize Rs.200/-
0020 1252 1657 4771 4994 6687 7326
8884 9515 9909
5th Prize Rs.100/-
1185 1387 2146 3457 3800 7004 7022
8328 8441 9107
6th Prize Rs.50/-
0024 1426 2869 4819 6064 7548 8792
0099 1745 2877 4911 6198 7752 8793
0114 1958 2962 4949 6323 7825 8878
0282 2059 3094 5045 6417 7922 9127
0292 2087 3204 5413 6654 8034 9475
0319 2119 3285 5465 6688 8146 9549
0420 2121 3299 5548 6696 8158 9607
0516 2182 3482 5626 6749 8208 9621
0574 2358 3703 5713 6752 8335 9750
0614 2480 3736 5754 6846 8492 9894
0703 2571 3937 5908 6854 8501
0778 2604 3967 5972 6953 8503
0967 2633 3969 5981 7125 8642
1244 2792 4240 5986 7254 8722
1359 2841 4286 6046 7544 8773

DAY - DEAR SERIES Dr No:228
1st Prize Rs.100000/- 768404
2nd Prize Rs.7000/- 61715
3rd Prize Rs.3500/-
07904 34078 48343 58019 59535
63339 70663 71103 81441 87704
4th Prize Rs.200/-
0394 1352 4272 4332 5275 5355 5599
6048 6556 6676
5th Prize Rs.100/-
1487 2132 2142 2324 2405 6425 8255
8433 9019 9124
6th Prize Rs.50/-
0037 1489 3268 5645 6717 8021 9339
0089 1498 3353 5653 6753 8064 9352
0090 1760 3594 5695 6791 8243 9542
0125 1783 3949 5882 6905 8296 9555
0428 1787 3993 5953 6971 8534 9569
0445 1855 4071 6002 7161 8622 9587
0528 2184 4461 6273 7355 8639 9723
0676 2412 4641 6283 7529 8711 9729
0706 2520 4922 6313 7567 8747 9875
0940 2790 5027 6327 7641 8867 9986
1202 2810 5257 6345 7839 9044
1239 2842 5329 6364 7863 9056
1367 2871 5395 6381 7913 9106
1369 2991 5503 6553 8011 9175
1488 3071 5530 6715 8014 9234

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:02/03/24

DAY - THANGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 224182
2nd Prize Rs.7000/- 33562
3rd Prize Rs.3500/-
06058 09696 15526 20153 40365
56064 58226 72152 89471 94060
4th Prize Rs.200/-
2779 3045 3365 3903 4801 5528 6102
7943 8636 9420
5th Prize Rs.100/-
1396 2279 3213 3270 3764 5880 6336
8055 8299 8475
6th Prize Rs.50/-
0008 1010 2296 4284 5954 7379 9167
0058 1188 2561 4357 5993 7392 9207
0318 1280 2716 4533 6057 7544 9242
0335 1286 2933 4540 6348 7569 9435
0428 1484 2953 4618 6367 7667 9663
0625 1710 3025 4820 6524 7720 9782
0719 1750 3258 5021 6531 7797 9878
0774 1836 3385 5088 6536 7852 9884
0814 1849 3793 5191 6707 8111 9903
0849 1953 3812 5239 7019 8117 9939
0862 1995 3881 5487 7196 8326
0931 2024 4011 5576 7204 8604
0983 2186 4090 5583 7233 8759
0990 2237 4137 5730 7314 8784
1002 2284 4238 5788 7315 9127

DAY - VAIRAM SERIES Dr No:87
1st Prize Rs.50000/- 469176
2nd Prize Rs.7000/- 52340
3rd Prize Rs.3500/-
09791 12342 33868 43368 45478
54832 61469 75259 80846 94008
4th Prize Rs.200/-
0661 1186 2512 2975 5515 6286 6562
6744 7790 9126
5th Prize Rs.100/-
0096 2090 2403 2887 5048 5152 6048
6233 8074 9971
6th Prize Rs.50/-
0145 1965 3295 5524 6834 7777 9591
0220 2011 3328 5558 6844 7947 9594
0390 2028 3641 5635 6871 8052 9653
0637 2221 3663 5695 6877 8254 9657
0891 2259 3902 5733 6989 8318 9685
0969 2315 4341 5849 7036 8362 9742
1041 2328 4419 5851 7096 8416 9745
1109 2378 4438 5856 7243 8522 9767
1323 2426 4936 6133 7304 8782 9867
1400 2931 5097 6191 7316 8801 9995
1620 3139 5172 6357 7451 8982
1704 3175 5286 6360 7584 9008
1711 3208 5345 6552 7598 9233
1747 3231 5418 6601 7640 9531
1768 3234 5437 6672 7674 9590

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:02/03/24

DAY - NALLANERAM SERIES Dr No:228
1st Prize Rs.50000/- 512268
2nd Prize Rs.7000/- 03480
3rd Prize Rs.3500/-
32324 35558 39264 41142 52434
65028 76442 82956 91528 99172
4th Prize Rs.200/-
1407 1511 1896 6214 6266 6437 6650
8360 8671 9611
5th Prize Rs.100/-
0322 1679 2597 3175 4105 4306 4692
6913 7372 7691
6th Prize Rs.50/-
0047 1642 3658 4824 6949 8398 9423
0119 1961 4017 4879 6973 8448 9491
0139 2205 4100 4977 7235 8540 9545
0155 2253 4108 5301 7236 8543 9701
0188 2300 4149 5304 7347 8573 9707
0340 2420 4161 5398 7427 8574 9827
0462 2464 4218 5643 7475 8620 9863
0471 2701 4362 5784 7608 8727 9897
0595 2781 4480 6095 7636 8735 9910
0872 2831 4533 6104 7768 8938 9982
0920 2984 4560 6141 7916 9129
1080 3270 4569 6143 8048 9139
1210 3346 4583 6286 8053 9184
1496 3493 4715 6469 8201 9244
1592 3571 4785 6910 8363 9304

DAY - MANI SERIES Dr No:87
1st Prize Rs.50000/- 971631
2nd Prize Rs.7000/- 12344
3rd Prize Rs.3500/-
02468 05553 07568 18061 24660
36695 38536 40055 77688 87439
4th Prize Rs.200/-
1825 1991 2076 2165 2453 3623 4043
5286 6083 7802
5th Prize Rs.100/-
0261 0663 1170 1397 1475 1959 3469
5086 5999 9105
6th Prize Rs.50/-
0022 1652 3305 4668 6752 8082 8748
0333 1661 3458 4691 6873 8141 9054
0341 1752 3520 4701 6889 8290 9252
0360 1952 3545 4717 6924 8425 9494
0786 2026 3670 4996 7040 8431 9514
0812 2186 3695 5117 7202 8440 9585
0822 2386 3754 5223 7371 8477 9586
0992 2543 3790 5257 7436 8501 9616
1041 2782 3797 5315 7467 8510 9626
1185 2850 4215 5342 7537 8550 9956
1223 2970 4312 5480 7648 8609
1410 3022 4386 5586 7730 8612
1463 3091 4393 5972 7826 8696
1508 3133 4519 6374 8012 8714
1649 3202 4561 6667 8036 8715

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:02/03/24

DAY - KUMARAN SERIES Dr No:228
1st Prize Rs.50000/- 725703
2nd Prize Rs.7000/- 42869
3rd Prize Rs.3500/-
06892 07001 27878 35223 45712
46874 62070 63739 84956 91640
4th Prize Rs.200/-
1059 2417 3356 4998 5609 5782 6133
6975 8920 9287
5th Prize Rs.100/-
2773 3251 3298 5676 5726 6717 6979
7625 7925 9346
6th Prize Rs.50/-
0180 2056 3869 4776 6219 7138 8888
0259 2066 4011 4841 6236 7713 9106
0592 2166 4140 4861 6244 7729 9168
0614 2214 4151 4972 6253 7781 9228
0805 2285 4153 4982 6276 7809 9229
0976 2471 4220 5119 6458 8028 9372
1031 2563 4223 5247 6484 8039 9723
1067 2714 4300 5402 6636 8245 9761
1693 2740 4319 5505 6639 8316 9937
1706 3093 4334 5508 6772 8336 9978
1717 3191 4378 5638 6778 8518
1726 3199 4482 5645 6848 8552
1841 3419 4635 5704 6868 8657
2005 3656 4659 6027 7035 8727
2019 3803 4747 6202 7104 8769

DAY - VISHNU SERIES Dr No:228
1st Prize Rs.50000/- 137578
2nd Prize Rs.7000/- 62330
3rd Prize Rs.3500/-
07051 12943 31711 32747 60973
63162 73810 74482 84028 99542
4th Prize Rs.200/-
0369 1149 3658 4274 5503 6551 7737
7873 8856 9802
5th Prize Rs.100/-
0087 0557 1820 3186 4974 5745 6919
7318 7765 9274
6th Prize Rs.50/-
0149 1179 1907 3441 6195 7598 8806
0155 1197 2040 3484 6221 7656 8948
0227 1214 2170 3651 6226 7687 9028
0310 1265 2289 3994 6254 8027 9042
0311 1399 2502 4056 6484 8199 9183
0351 1460 2641 4182 6567 8263 9244
0355 1507 2665 4314 6690 8300 9432
0499 1554 2770 4371 6716 8339 9457
0619 1677 2794 4481 6806 8391 9499
0684 1705 2810 4663 6907 8446 9966
0733 1726 2828 4999 7021 8499
0800 1731 2968 5048 7171 8515
0902 1737 3116 5240 7356 8554
0987 1770 3130 5346 7379 8583
1133 1892 3322 5514 7477 8797

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:02/03/24

SWARNALAXMI SERIES Dr No:228
1st Prize Rs.50000/- 237716
2nd Prize Rs.7000/- 59836
3rd Prize Rs.3500/-
15780 26299 37212 48286 48997
61341 72331 72859 83636 94394
4th Prize Rs.200/-
1154 2058 6323 6326 6344 7576 8071
8839 8902 9782
5th Prize Rs.100/-
0616 3134 3310 4217 4381 4385 4728
7712 8198 9648
6th Prize Rs.50/-
0030 1208 2403 4357 5766 7046 9126
0045 1367 2414 4410 6101 7283 9166
0072 1457 2421 4497 6194 7394 9349
0082 1518 2590 4683 6195 7425 9408
0165 1535 2613 4689 6283 7603 9478
0333 1597 2734 4705 6327 8063 9657
0531 1610 2930 4762 6411 8095 9772
0539 1633 3110 4856 6532 8111 9825
0663 1792 3364 4904 6574 8122 9860
0715 1945 3491 4921 6649 8520 9901
0746 1950 3535 5045 6696 8644
0796 2184 3734 5046 6768 8783
0814 2290 3939 5053 6946 8896
0898 2296 4185 5205 7020 8909
0918 2355 4308 5476 7028 9123

DAY - LION SERIES Dr No:87
1st Prize Rs.50000/- 647144
2nd Prize Rs.7000/- 71417
3rd Prize Rs.3500/-
14470 25196 36483 47567 58729
69733 71631 82283 82991 93417
4th Prize Rs.200/-
1315 1840 2180 2515 3365 3411 5306
8300 8613 8964
5th Prize Rs.100/-
1310 1392 2003 2322 2627 4049 4795
5978 7109 8693
6th Prize Rs.50/-
0389 1752 3406 4549 5560 7574 9128
0462 2024 3412 4581 5862 7764 9251
0512 2191 3443 4583 5898 7790 9273
0520 2345 3593 4877 5909 7908 9338
0681 2475 3646 5086 6036 7916 9371
0752 2492 3757 5211 6046 8066 9597
0861 2601 3835 5228 6062 8178 9614
0894 2728 3964 5258 6106 8261 9617
0920 2758 4003 5272 6399 8483 9925
1144 2992 4155 5289 6667 8484 9990
1282 3037 4157 5310 6761 8546
1286 3053 4223 5373 6875 8597
1446 3093 4264 5381 6974 8679
1551 3141 4275 5459 7093 8730
1716 3224 4475 5518 7351 8900



సి.రామచంద్రయ్య, వంశీకృష్ణ

## పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్సీలపై విచారణ

### చివరి అవకాశం ఇచ్చిన స్పీకర్

**విజయవాడ,మార్చి2,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీ ఫిరాయించిన వైకాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు ఎంఎల్సీలకు శాసనమండలి చైర్మన్ మోషేన ్రాజు చివరి అవకాశం ఇచ్చారు.వైకాంగ్రెస్ ఎంఎల్సీలు సి.రామచంద్రయ్య, వంశీకృష్ణలు ఇటీవల పార్టీపై తిరుగుబాటు చేసి విపక్షాల్లో చేరారు.వారిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ వైకాంగ్రెస్పార్టీ ఎమ్మెల్సీలు మెరుగు మురళి, లేళ్ళ అప్పిరెడ్డి ఫిర్యాదు చేసారు. దాంతో శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు వారికి విచారణకు రావాలని పలు పర్యాయాలు నోటీసులు జారీ చేసారు. వారు హాజరు కాకపోవడంతో ఈ నెల 5వ తేదిన విచారణ ఆఖరి అవకాశం ఇస్తూ నోటీసులు జారీ చేసారు.లేని పక్షంలో తుది నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసారు.ఇప్పటికే శాసనసభలో నలుగురు వైకాంగ్రెస్,నలుగురు టీడీపీ ఎంఎల్ఏలపై స్పీకరు తమ్మినేని సీతారామ్ అనర్హత వేటు వేసారు. సి.రామచంద్రయ్య టీడీపీలోను, వంశీకృష్ణ జనసేనలోను కొద్దినెలల కితం అనుహ్య పరిణామాల్లో చేరారు.వారికి శాసనమండలి చైర్మన్ అనర్హత పిటిషన్‌పై నోటీసులు ఇచ్చిన స్పందించలేదు.సి.రామచంద్రయ్య అయితే విచారణకు వచ్చేది లేదని ఖండితంగా చెప్పారు.

# టిడిపిలోకి విపిఆర్ దంపతులు

### - తరలివచ్చిన జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

**నెల్లూరు రూరల్, మార్చి 2, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా కనపర్తిపాడు ఓ అపూర్వ ఘట్టానికి వేదిక అయ్యింది. . అశేష జనవాహిని మధ్య తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు తెలుగుదేశం పార్టీలో చేరారు. నారా చంద్రబాబునాయుడు వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. వారితో పాటు డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, చేజర్ల సుబ్బారెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు.



**చంద్రబాబుకి ఘన స్వాగతం:** కనపర్తిపాడులో వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పలువురు టీడీపీ ముఖ్య నాయకులతో ఏర్పాట్లపై సంభాషించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హెలికాప్టర్‌లో కనపర్తిపాడులోని హైస్కూల్ గ్రౌండ్‌లో దిగారు. అక్కడి నుంచి నాయకుల మధ్యవీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబునాయుడుకి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు. చంద్రబాబునాయుడి రాకతో పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం రెట్టింపయ్యింది.

**ప్రజాసేవకు మారు పేరు వేమిరెడ్డి:** ప్రజా సేవకు మారు పేరు వేమిరెడ్డి అని నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఆయన అజాత శత్రువు, ఆయన ప్రజా సేవకు మారుపేరు. ఆయన టీడీపీలో చేరుతున్నారు అనగానే జిల్లాలో ఎక్కడా లేని ఊపు వచ్చింది. ఇప్పటికే జిల్లా నుంచి నలుగురు ఎమ్మెల్యేలు టీడీపీలో చేరారు. ఆఖరి అస్త్రంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పార్టీలో చేరారు. వేమిరెడ్డి రాకతో పార్టీలో కొత్త ఉత్సాహం వచ్చింది. పార్లమెంట్‌ను సునాయాసంగా గెలుస్తామని చెప్పడానికి ఇదే ఉదాహరణ. ప్రజలకు ఏదైనా మంచి చేయాలి, రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడాలి అనేది వేమిరెడ్డి ధ్యేయం. ఆయనకు కష్ట పడి సంపాదించినదాంతో ప్రజాసేవ చేస్తారు. అలాంటి వ్యక్తిని మన స్ఫూర్తిగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నాం. వారి సతీమణి శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిని కూడా పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నాం అన్నారు. అనేక ఉద్యమాలకు ఈ నెల్లూరు వేదికలాంటిది అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో సింహపురి రాజకీయాలు ప్రత్యేకమన్నారు. ఆత్మగౌరవంతో ఉంటారని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై నారా చంద్రబాబునాయుడు విమర్శలు గుప్పించారు. భారీగా తరలివచ్చిన వేలాది మంది నాయకులు, కార్యకర్తలు, ప్రజల కోసం వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో భారీ ఏర్పాట్లు చేశారు. హాల్‌లో, హాల్ బయట మైదాన ప్రాంతంలో వసతులు కల్పించారు. బయట ఉన్న ప్రజల కోసం భారీ ఎల్‌ఈడీ తెరలను ఏర్పాటు చేశారు. భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు, జెండాలతో కనుపర్తి రహదారులు, కన్వెన్షన్ సెంటర్ నిండిపోయింది. బయట ఏర్పాటు చేసిన కటౌట్లు విశేషంగా ఆకట్టుకున్నాయి. సభ అనంతరం నారా చంద్రబాబునాయుడుతో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా ముఖ్య నాయకులు, నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు ప్రత్యేకంగా భేటీ అయి వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి నారా చంద్రబాబునాయుడు హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, రూరల్ ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి,

తాటికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు మనుక్రాంత్‌రెడ్డి, మహిళా నాయకురాలు తాళ్లపాక అనురాధ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్సీలు రాంభూపాల్‌రెడ్డి, శ్రీకాంత్, ఉమ్మడి నెల్లూరు జిల్లా వివిధ నియోజకవర్గాల ఇన్‌ఛార్జీలు, ఎమ్మెల్యే అభ్యర్థులు, ఇతర జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## సూర్యప్రభవాహనంపై దర్శనమిచ్చిన కపిలేశ్వరుడు



**తిరుమల,మార్చి 2 ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని ప్రసిద్ధ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం స్వామి,అమ్మవార్లు సూర్యప్రభవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. సూర్యప్రభా మధ్యస్తుడై దివ్యకిరణకాంతుల్లో ప్రకాశిస్తూ కపిలేశ్వరుడు భక్తులను ఆరోగ్యవంతుల్నిచేస్తూ దర్శనమిచ్చాడు. ఉదయం సప్తఅశ్వవాహనంతో రూపొందించిన సూర్యప్రభను వాహనంగా చేసుకుని స్వామివారు వాహనమండపం వద్ద నుండి ఆలయమాఢవీధుల్లో ప్రదక్షణ చేశారు. భక్తులు శివనామస్మరణలతో కపిలతీర్థం పరిసరాలు పులకించాయి. ఈ వాహనసేవలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఎఇఒ సుబ్బరాజు, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో అత్యంత పవిత్రమైన మహాశివరాత్రి వేడుక 8వతేదీ ఉదయం రథోత్సవం(భోగితేరు),రాత్రి నందివాహనం నిర్వహిస్తారు.

## వెంకన్న ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

### - హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణ

**తిరుమల,మార్చి 2ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ గోపాలకృష్ణ తెలిపారు. కుటుంబంతో కలసి శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.



## వేసవి సెలవులకు విస్తృత ఏర్పాట్లు

### - ఏప్రిల్ 1నుండి ఆన్‌లైన్‌లో దర్శనం,సేవా టిక్కెట్లు భక్తులకు వసతి



**- టిటిడి ఇఒ ధర్మారెడ్డి**

**తిరుమల,మార్చి 2ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ రానున్న వేసవిసెలవుల్లో అధికసంఖ్యలో భక్తులు వస్తారని, వారికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఏప్రిల్,మే.జూన్ నెలలు వేసవిసెలవులు కావున సామాన్యభక్తులకు సంతృప్తికర దర్శనం కల్పించేందుకు ప్రణాళికలురూపొందించామన్నారు. అందుకు తగ్గట్లు ఆన్‌లైన్‌లో 300 రూపాయలు దర్శనాలు, విఐపి బ్రేక్ ,శ్రీవాణి బ్రేక్ దర్శనాలు టిక్కెట్లు తగ్గిస్తామన్నారు. వారాంతంలో పూర్తిగా ప్రోటోకాల్ విఐపిలకు మాత్రమే బ్రేక్ దర్శనం కల్పిస్తామన్నారు. వేసవిలో భక్తులుక ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృతంగా అన్ని ఏర్పాట్లుచేపడతామన్నారు. శనివారం ఉదయం "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం ముందు భక్తుల నుద్దేశించి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి టిటిడి సదుపాయాలు, భక్తులకు కల్పించే మెరుగైన సౌకర్యాల వివరాలు వెల్లడించారు. ఏప్రిల్ నుండి జులై వరకు తిరుమలలో అధికంగా భక్తుల రద్దీ ఉంటుందని, అందువల్ల సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ విఐపి బ్రేక్, శ్రీవాణి, టూరిజం కోటా, వర్చువల్ సేవలు, 300 రూపాయలు దర్శనం టిక్కెట్ల కోటా తగ్గించామన్నారు. తిరుమలలో దాదాపు 7,500గదులు ఉన్నాయని, 85 శాతం గదులు సామాన్య భక్తులకే కేటాయిన్తున్నట్లు చెప్పారు. తిరు పతి లోని పద్మావతి చిన్నపిల్లల హృద యాలయంలో రెండేళ్ళలో 12 గుండె మార్పిడి శస్త్రచికిత్సలు, 2,485 గుండె ఆపరేషన్లు చేయడం జరిగిందన్నారు. స్విమ్స్‌కు అనుబంధంగా పద్మావతి మహిళ వైద్యకళాశాల. ఆస్పత్రిలో గైనకాలజీ, పీడియాట్రిక్స్, ఆప్తమాలజీ, ఇఎన్‌టి,

జనరల్ మెడిసిన్ ,జనరల్ సర్జరీ విభాగాల్లో నగదు రహిత వైద్యసేవలను అందుబాటులోకి తీసుకువచ్చా మన్నారు. మార్చి 20వతేదీ నుండి 24వరకు స్వామివారి సాలకట్ల వార్షిక తెప్పోత్సవాలు జరగనున్నాయని, ఐదురోజులు రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు పుష్కరిణిలో స్వామివారి తెప్పోత్సవాలు జరుగుతాయన్నారు. ఈనెల 8వతేదీ తిరుమలలో క్షేత్రపాలకుడికి మహాశివరాత్రి పర్వదినం వేడుకలు జరుగు తాయన్నారు. ప్రపంచ నలుమూలల ఉన్న హిందూ భక్తులు ఫిబ్రవరి నెలలో తిరుమలకు వచ్చితమ ఇష్టదైవాన్ని 19.06లక్షలమంది దర్శనం చేసుకున్నారు.

కానుకల ద్వారా హుండీ ఆదాయం 111.71కోట్లు రూపాయలు లభించింది. 95.43లక్షల లడ్డూలు విక్రయించారు. 6.56లక్షలమంది భక్తులు తలనీలాలు సమర్పించారు.

# శ్రీవారి సేవకు యువకులు ముందుకు రావాలి

### - లడ్డూధర తగ్గించండి -విశ్రాంతి గృహాల్లో వసతులు పెంచండి -'డయల్ యువర్ ఇఒ' కు భక్తులు

**తిరుమల,మార్చి 2ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు... కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న లక్షలాది మంది భక్తులకు అవసరమైన సేవలందించేందుకు యువకులు శ్రీవారి సేవకులుగా ముందుకు రావాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. తిరుమలలో స్వామివారి ఆలయం లోపల క్యూలైన్ల నిర్వహణ, భక్తులకు సేవలందించేందుకు స్వతహాగా రావాలని కోరారు. తిరుమలలో సామాన్యభక్తులు బసచేసే వసతి విశ్రాంతి గృహాలు సుమారు యాభై సంవత్సరాల క్రిందట నిర్మించడంతో వాటన్నిటినీ ఆధునీకరించనున్నట్లు చెప్పారు. శనివారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరిగింది. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖ కుమార్, డిప్యూటీ ఇఒ భాస్కర్, డిప్యూటీ సిఎఫ్ శ్రీనివాస్, ఐటి జిఎం సందీప్‌రెడ్డి, డిఇఒ డాక్టర్ భాస్కర్‌రెడ్డి,పిఆర్ఒ నీలిమతో కలసి ఇఒ ధర్మారెడ్డి ఈ కార్యక్రమానికి దేశం నలుప్రాంతాల నుండి భక్తులు చేసిన ఫోన్‌కాల్స్‌కు సమాధానం ఇచ్చారు. హైదరాబాద్‌నుండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ శ్రీవారి సేవచేయడానికి వస్తున్న వారి వయస్సు 60సంవత్సరాల నుండి 65సంవత్సరాలు చేయాలని కోరారు. ఈ ప్రశ్నకు టిటిడి ఇఒ ధర్మారెడ్డి సమాధానమిస్తూ ప్రతిరోజూ తిరుమలకు లక్షమంది వరకు భక్తులు వస్తుంటారని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలందించడానికి 60ఏళ్ళలోపు వాళ్ళు మంచి సేవలందించగలరని తెలిపారు. నంద్యాలనుండి రామలక్ష్మి మాట్లాడుతూ దేవుని దర్శనానికి వచ్చిన భక్తులకు ఒక్కొక్కరికి 2లడ్డూలు మాత్రమే ఇస్తున్నారని, పదిలడ్డూలు ఇప్పిస్తే బావుంటుందని సూచించారు. ఇందుకు స్పందించిన ఇఒ ప్రత్యేక పర్వదినాలు,రద్దీ పెరిగిన సమయాల్లో తప్ప



మిగిలిన రోజుల్లో భక్తులు అడిగినన్ని లడ్డూలు విక్రయిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌నుండి వెంకటేశ్ మాట్లాడుతూ లడ్డూ పరిమాణం తగ్గిందని, రేటు తగ్గించండని కోరారు. ఇందుకు ఇఒ సమాధానంగా లడ్డూ బరువు తగ్గలేదని, ధర కూడా తగ్గించే అవకాశం లేదన్నారు. హైదరాబాద్ నుండి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల తనస్నేహితులు అమెరికా నుండి వెంకన్న దర్శనానికి తిరుమలకు వచ్చారని, దర్శనానంతరం టిటిడి పుస్తక విక్రయశాలలో 111 రూపాయలు విలువైన గోవిందనామాల పుస్తకాన్ని అక్కడ సిబ్బంది ఒక్కో పుస్తకాన్ని 150 రూపాయలు లెక్కన విక్రయించారన్నారు. ఈ ప్రశ్నకు స్పందించిన ఇఒ దీనిపై పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. చెన్నై నుండి ధనంజయ మాట్లాడుతూ తిరుపతి పుట్టినరోజును అద్భుతంగా నిర్వహించారని, టిటిడిలోని అన్ని కార్యాలయాల్లో భగవత్ రామానుజాచార్యుల ఫోటోలు పెట్టాలని కోరారు. ఇఒ స్పందిస్తూ అగమసలహామండలిని సంప్రదించి మీ సలహా అమలుకు చూస్తామన్నారు. హైదరాబాద్ నుండి రవీంద్ర, గుంతకల్లునుండి సుధాకర్ మాట్లాడుతూ తిరుమల ఆలయంలో స్వామివారి దివ్యమంగళరూపాన్ని దగ్గరగా వీక్షించేలా అవకాశం కల్పించాలని కోరారు. దీనిపై ఇఒ సమాధానంగా విఐపి సిఫార్సులేఖలపై బ్రేక్ దర్శనాలు, శ్రీవాణి టిక్కెట్ కొనుగోలు చేసి బ్రేక్ దర్శనం పొందాలన్నారు. గుంటూరునుండి నాగేంద్ర మాట్లాడుతూ సేవా, దర్శనం టిక్కెట్లతో బాటు వసతి బుక్‌చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. దీనిపై స్పందించిన ధర్మారెడ్డి ఏప్రిల్ 1వతేదీ నుండి ఆన్‌లైన్‌లో అడ్వాన్స్ బుకింగ్ ద్వారా దర్శనం, సేవా టిక్కెట్లు పొందిన భక్తులకు వసతి అందుబాటులోకి వస్తుందన్నారు. హైదరాబాద్‌నుండి కృష్ణకుమారి, కోయంబత్తూరు నుండి తరుణ్‌కుమార్, నెల్లూరు నుండి మునిలక్ష్మి మాట్లాడుతూ తిరుమలలో సప్తగిరి విశ్రాంతి గృహాలు, ఎస్ఎన్‌సి, జిఎన్‌సి వసతి గదులలో గీజర్లు పనిచేయడం లేదని, పాంచజన్యంలో బొద్దింకలు ఎక్కువగా ఉన్నాయని,వసతులు సరిగా లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రశ్నలకు ఇఒ ధర్మారెడ్డి స్పందిస్తూ గత 50సంవత్సరాల క్రిందట తిరుమలలో నిర్మించిన సప్తగిరి విశ్రాంతి గృహాలను ఆధునీకరిస్తామని, కొత్త గీజర్లు పెట్టిన అన్ని వసతి గదులలో వెంటనే కనెక్షన్ ఇవ్వాలని అధికారులను ఆదేశించాం.పాంచజన్యం విశ్రాంతి గృహంలో బొద్దింకల నివారణకు వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. మస్కట్‌నుండి మనోహర్ మాట్లాడుతూ ఆన్ లైన్‌లో గదిని బుక్ చేసుకున్నామని, ఇంకా ఎలాంటి సమాచారం అందలేదన్నారు.



## ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ

### రోడ్డు ప్రమాదంలో 40 మందికి గాయాలు

**నాయుడుపేట (పెళ్లకూరు), మార్చి 2 ప్రభాతవార్త** తిరుపతి–నాయుడుపేట రహదారి పలు రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. రోడ్డు విస్తరణ పనులు పూర్తి కాకపోవడం, ఎలాంటి భద్రత సూచికబోర్డులను కాంట్రాక్టర్లు ఏర్పాటు చేయకపోవడంతో పలువురు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు. శనివారం పెళ్లకూరు మండలం టెంకాయతోపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ బస్సులోని 40 మంది ప్రయాణికులకు తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలయ్యారు. సేకరించిన వివరాల మేరకు, రాపూరు డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు నెల్లూరు నుంచి తిరుపతికి 55 మంది ప్రయాణికులతో బయలుదేరింది. ఇదే క్రమంలో తిరుపతి నుంచి నాయుడుపేట వైపు వేగంగా వస్తున్న లారీ టెంకాయతోపు వద్ద బస్సును ముందు వైపు ఢీకొనడంతో బస్సు బోల్తాపడి 40 మందికి తీవ్ర గాయాలయ్యాయి. డ్రైవర్ సైతం గాయాలపాలయ్యారు.

విషయం తెలుసుకున్న పెళ్లకూరు ఎస్ఐ శ్రీకాంత్ సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులకు మెరుగైన వైద్యం కోసం శ్రీకాళహస్తి ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనలో లారీ సైతం బస్సును ఢీకొని పంట పొలాల్లోకి వెళ్లినప్పటికీ ఎవరికీ ప్రాణాపాయ స్థితి లేకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

## తిరుమలలోస్వామిని దర్శించుకున్న ప్రముఖులు



**తిరుమల,మార్చి 2ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని ప్రముఖులు ఆకాంక్షించారు. కేంద్రమంత్రి మురుగన్, వైసిపి ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, సినీనటుడు పృద్వీరాజ్ శనివారం ఉదయం వేర్వేరుగా ఆలయం చేరుకుని విఐపి బ్రేక్ దర్శనంలో వెంకన్నను దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# భోళాశంకరుని సన్నిధిలో మహాశివరాత్రి సంబరాలు

### నేడు కన్నప్ప ధ్వజారోహణంతో శివరాత్రికి శ్రీకారం



ఆలయంలో వెలసిన భక్త కన్నప్ప విగ్రహ దృశ్యం


**శ్రీకాళహస్తి,మార్చి 2 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయంలో నేటి నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు అధికారులు చక్కటి ఏర్పాట్లు చేశారు.ఉత్సవాల్లో అగ్రతాంబూలం భోళాశంకరుడు తనకు కన్నులు అర్పించిన తిన్నడికి ఇచ్చారు.ఇది ఈ దివ్యక్షేత్రంలో ప్రసిద్ధి. ఆలయానికి తూర్పున కొండపై భక్తకన్నప్ప ఆలయ నిర్మాణం గమనిస్తే మూగజీవాలకే కాకుండా తన భక్తులకు కూడా ఎంతటి ప్రాధాన్యత ఇచ్చారో మనకు అర్థమౌతుంది .ఆదివారం సాయంత్రం భక్త కన్నప్ప ధ్వజారోహణతో ఉత్సవాలు ప్రారంభమౌతాయి. ఇందుకు అధికారులు ముస్తాబులు చేశారు. కన్నప్ప కొండను అందంగా తీర్చి దిద్దారు. నెల రోజుల నుంచి అధికారులు, సిబ్బంది రేయింబవళ్ళు తేడా లేకుండా కృషి చేసి ఏర్పాట్లు పూర్తి చేశారు.

**స్వర్ణశోభిత ఆలయంలో బ్రహ్మోత్సవ సంబరం:** దక్షిణకైలాసంగా బాలసిల్లుతున్న శ్రీకాళహస్తీశ్వరాలయం స్వర్ణశోభితంతో విరాజిల్లుతోంది. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న దివ్యక్షేత్రంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు కైలాసనాధుని ఆలయం స్వర్ణశోభితంగా మారి భక్తజనాలకు కనువిందు చేస్తుంది. సాధారణంగా పరమేశ్వరుడు స్మశానాధీశుడుగా విష్ణుమూర్తిని లక్ష్మినిలయుడుగా వర్ణిస్తుంటారు. శివుని ఆలయాలు సాధారణ అలంకారాలతో కనిపిస్తుంటే, వైష్ణవాలయాలు స్వర్ణకాంతులతో కనువిందు చేస్తూంటాయి. గతంలో పాలకమండలి ప్రత్యేక శ్రద్ధ చూపడంతో దాతల సహకారంతో కైలాసనాధున్ని నిలయాన్ని స్వర్ణమయంగా మార్చారు. శ్రీకాళహస్తికే తలమానికంగా ఉండిన శ్రీకృష్ణదేవరాయలచే నిర్మించబడిన గాలిగోపురం 2010లో కుప్పకూలడంతో ప్రధానలోటుగా మారింది. అయితే నవయుగ నిర్మాణ సంస్థ ప్రతిష్టాత్మక ంగా తీసుకుని రాజగోపురాన్ని పునఃనిర్మించి కుంభాభిషేకం ఘనంగా నిర్వహించారు. దాంతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకాళహస్తికి తలమానికమైన గాలిగోపురం కూడా బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక కళ సంతరించుకుంది. . ఇక ఆలయం లోపల స్వామివారి ధ్వజస్తంభానికి బంగారు తాపడం భక్తులు ఆనందపరవశులయ్యేలా చేస్తోంది. గతంలో ప్రతిపాదనలకే పరిమితమైన బంగారు ధ్వజస్తంభం స్వర్ణకాంతులతో భక్తులకు కనువిందు చేస్తుంది. కావడం స్వామి గర్భాలయంలో స్వామివారికి పవిత్రమైన పానమట్టంకు స్వర్ణతాపడం చేయడంతో భక్తజనాన్ని విశేషంగా ఆకర్షిస్తోంది.స్వామి వారి గర్భాలయమే అత్యంత విశేషమహిమాన్వితమైనది స్వామివారి ఉచా ్వసనిశ్వాసలకు నిలయమైన వాయుదీపం చూసి భక్తులు భక్తితన్మయత్వంతో మురిసిపోతుంటారు. అలాంటి మహాభాగ్యంత ోపాటు శివరాత్రికి స్వామివారి పానమట్టం స్వర్ణతాపడం భక్తజనాన్ని మనోఆనందాన్ని రెట్టింపుచేస్తుంది.

**.జ్ఞానాంబిక-స్వర్ణాంబిక:** శ్రీకాళహస్తి ఆలయంలో కొలువుదీరిన దేవేరి జ్ఞానప్రసూనాంబికాదేవి స్వర్ణతేజోమయంతో వెలిగిపోతోంది. దేవేరి జ్ఞానాన్ని అనుగ్రహించే మాతగా సకల కోరికలను తీర్చే కల్పవల్లిగా భాసిల్లుతోంది. అలాంటి అమ్మవారి నిలయం మహాశివరాత్రికి స్వర్ణశోభితంతో భక్తజనాలకు కనువిందు చేస్తోంది. పాలకుల విశేషకృషితో అమ్మవారి నిలయాన్ని బంగారు తేజోమయంగా తీర్చిదిద్దారు. అమ్మవారి ముఖమండపాన్ని బంగారు తాపడం చేయించారు.దీంతో దేవేరి నిలయం స్వర్ణశోభితంగా మారింది. అంతేకాక అమ ్మవారి మకరతోరణం కూడా దాత ముందుకు వచ్చి స్వర్ణతాపడం చేయించడంతో గర్భాలయంలో దేవేరి అటు నిత్యాలంకరణలో బంగారు చీర, వజ్రకిరీటం, బంగారు మకరతోరణంతో జ్ఞానాంబిక స్వర్ణాంభికగా భక్తులకు దర్శనమిస్తోంది. ఇలా ఆలయంలో ప్రధానమైన కలశాలు, ధ్వజస్తంభం, అమ్మవారి గర్భాలయం స్వర్ణశోభితంగా మారి శ్మశానాధీశుని నిలయం స్వర్ణతేజో నిలయంగా మారి ఈశివరాత్రికి భక్తులకు ఆధ్యాత్మిక ఆనందడోలికల్లో తేలియాడేలా చేస్తోంది. నేటి నుంచి ప్రారంభమౌతున్న మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల సంబరాల్లో భక్తజనాలను స్వర్ణాలయం విశేషంగా ఆకర్షించనున్నది.

# విజయనగరంలో దొంగ నోట్ల కలకలం!

**విజయనగరం అర్బన్, మార్చి 2 ప్రభాతవార్త :** విజయనగరంలో నకిలీ నోట్లు కలకలం రేపుతున్నాయి. ఒడిశా నుంచి దొంగ నోట్లు తీసుకొచ్చి విజయనగరంలో చలామణీ చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను విజయనగరం డీఎస్పీ గోవిందరావు శనివారం ఇక్కడి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వివరించారు. పాత నేరస్తులు, పలు నేరాల్లో అరెస్టయి జైలు శిక్ష అనుభవించిన ఇద్దరు వ్యక్తులు జైల్లో ఏర్పడిన పరిచయంతో నకిలీ కరెన్సీ దందాకు తెరలేపారు. ఒడిశాలో తయారైన నకిలీ నోట్లను చలామణీ చేసేందుకు విజయనగరాన్ని కేంద్రంగా ఎంచుకున్నారు. ఈ దందా కొనసాగుతున్నట్టు టూ టౌన్ పోలీసులకు సమాచారం అందడంతో వారిపై నిఘా ఏర్పాటు చేశారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని వైఎస్సార్ నగర్ ప్రాంతానికి చెందిన బంగారు చక్రధర్,దత్తిరాజేరు మండలం గడసాం గ్రామానికి చెందిన రాజాన విష్ణు అనే ఇద్దరు వ్యక్తులు నకిలీ కరెన్సీతో పోలీసులకు పట్టుబడ్డారు. బంగారు చక్రధర్ గతంలో అనేక నేరాలకు పాల్పడ్డాడని. అందుకు జైలు శిక్ష అనుభవించాడని డీఎస్పీ గోవిందరావు తెలిపారు. చక్రధర్ జైల్లో ఉన్న సమయంలో అతడికి ఒడిశా రాష్ట్రం జాజ్‌పూర్ జిల్లాకు చెందిన చంద్రమణిపాల్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడిందన్నారు. జైలు నుంచి బయటకు వచ్చిన తరువాత చంద్రమణి పాల్ ఫేక్ కరెన్సీని విజయనగరంలో ఉన్న చక్రధర్, విష్ణులకు చేరవేసేవాడు. వీరిద్దరు విజయనగరంలో ఈ దొంగనోట్ల చలామణి చేస్తూ దాదాపు రెండు లక్షలకు పైగా నకిలీ నోట్లను మార్చేశారు.



పోలీసులకు పట్టుబడిన తర్వాత వైఎస్సార్‌నగర్‌లో నివాసం ఉంటున్న చక్రధర్ ఇంట్లో మరో 14 లక్షల విలువ చేసే నకిలీ కరెన్సీని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మూడో నిందితుడు మణిపాల్‌ను పట్టుకునేందుకు ఇప్పటికే పోలీసు బృందాన్ని పంపినట్లు డీఎస్పీ తెలిపారు. ప్రజలు నకిలీ కరెన్సీపై దృష్టి సారించాలని, అపరిచిత వ్యక్తులతో నగదు లావాదేవీలు చెయ్యద్దని డీఎస్పీ గోవిందరావు ఈ సందర్భంగా సూచించారు. టూటౌన్ సిఐ రామారావు, ఎస్.ఐ దుర్గాప్రసాద్‌తో పాటు పోలీసు సిబ్బంది కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

ఏడాది కాలం పాటు సుదీర్ఘ ఉద్యమం చేసి, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే ప్రయత్నం చేసిన వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకునేలా చేయడంలో సఫలీకృతులైన రైతులు తమ డిమాండ్ల సాధనకోసం మరోసారి నిరసన బాటపట్టారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘాలు యునైటెడ్ కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా ఆందోళనలు చేపట్టింది. అయితే ఈ ఆందోళనల ఫలితం ఎంతవరకూ ఉంటుందనేది ప్రశ్నార్థకమే అవుతోంది. రెండేళ్లక్రితం ఢిల్లీ వివారులో రైతు ఉద్యమం ఉధృతంగా సాగడంతో కేంద్ర ప్రభుత్వం ఫార్మర్స్ ప్రొడ్యూస్ ట్రేడ్ అండ్ కామర్స్ యాక్ట్-2020(వ్యవసాయ ఉత్పత్తుల వాణిజ్య చట్టం), ఫార్మర్స్ అగ్రిమెంట్ ఆన్ ప్రైస్ ఎస్యూరెన్స్ అండ్ అగ్రికల్చరల్ సర్వీసెస్ యాక్ట్-2020 (ధరల హామీ, వ్యవసాయ సేవలపై రైతు ఒప్పందచట్టం)లను ఆమోదించాల్సి వచ్చింది. అలాగే ఎసెన్షియల్ కమొడిటీస్ ఎమెండ్‌మెంట్ యాక్ట్-2020(నిత్యావసర వస్తువుల సవరణ చట్టం)కు సంబంధించి 2021లో రైతులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేశారు. ఈ చట్టాలతో కొన్ని పంటలకు కనీస మద్దతు ధర నిబంధనను రద్దుచేసి, వ్యవసాయంలో కార్పొరేటీకరణను ప్రోత్సహించే అవకాశం ఉందని, అవి అమల్లోకివస్తే బడా కార్పొరేట్ కంపెనీలపై ఆధారపడాల్సి వస్తుందని రైతులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆందోళన చెందారు. అదే సమయంలో ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరిలో నిరసన తెలియచేస్తున్న సిక్కు రైతులపైకి కేంద్ర సహాయ మంత్రి అజయ్ మిశ్రాతేనికి చెందినకారు దూసుకెళ్లడంతో నలుగురు రైతులు చనిపోయారు. వ్యవసాయ చట్టాలను కేంద్రం ఉపసంహరించుకోవడంతో రైతులు కూడా తమ ఉద్యమాన్ని విరమించుకున్నారు. కనీస మద్దతు ధర కల్పిస్తామని అప్పట్లో ప్రభుత్వం హామీ కూడా ఇచ్చింది. దానితో పాటు, మరికొన్ని డిమాండ్లను నెరవేరుస్తామని స్పష్టం చేసింది. రైతులకు కాలుష్య చట్టాలనుండి విముక్తి కల్పించడమే కాకుండా ఉత్పత్తులకు కనీస మద్దతు ధరలు అందచేయడం వంటివి ఉన్నాయి.

# రైతుల ఉద్యమం ఫలించేనా?

మరో రెండు, మూడు నెలల్లో దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరుగనున్నాయి. వ్యవసాయ చట్టాలకు వ్యతి రేకంగా 2021లో జరిగిన ఉద్యమ సందర్భంగా కేంద్రం ఇచ్చిన హామీల అమలుకు వత్తిడి తెచ్చేందుకు ఇదే సరైన సమయమని భావించిన రైతులు మరోసారి నిరసన బాట పట్టారు. కనీస మద్దతు ధర కల్పించడంతో పాటు, అప్పట్లో ఉద్యమ సమయంలో రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయడం, లఖింపూర్ ఖేరి ఘటనలో చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు, గాయపడిన వారికి 10లక్షల రూపాయల చొప్పున పరిహారం వంటి డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ రైతులు ఫిబ్రవరి13న చలో ఢిల్లీ నినాదంకూడా చేపట్టారు. హరియాణా, పంజాబతో సహా అనేక రాష్ట్రాల్లో రైతులు భారీ ఎత్తున ఆందోళనలకు సన్నద్ధమవుతున్నారు. ఇంటింటికీ తిరిగి ఆహారానికి అవసరమైన వస్తువులను సేకరిస్తున్నారు. ట్రాక్టర్ ట్రాలీలను సిద్ధం చేసుకుంటున్నారు. మరోవైపు రైతుల నిరసనలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్రం సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా పంజాబ్, హరియాణాల మధ్య ఉన్న శంభు సరిహద్దును సిమెంట్ బ్యారికేడ్లు, ముళ్ల కంచెలతో ఇప్పటికే మూసివేశారు. హరియాణా నుండి ఢిల్లీ వైపు ట్రాక్టర్లు రాకుండా ఘగ్గర్ నదిపై వంతెనను అధికారులు మూసివేశారు. గత రైతు ఉద్యమ సమయంలో బ్రిడ్జిపై అడ్డంకులు సృష్టించడంతో ఈ దారులగుండానే రైతులు ట్రాక్టర్లతో ఢిల్లీ సరిహద్దులకు చేరుకున్నారు. దీంతో గత సంఘటనలు పునరావృతం కాకుండా అటువంటి దారులన్నింటినీ దిగ్బంధనం చేస్తున్నారు. ఇదే సమయంలో చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా బయలుదేరిన రైతులను పంజాబ్-హరియాణా సరిహద్దుల్లో ఖనౌరీ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. వాటికి రైతులు ఎదురొడ్డడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో రైతులపై పోలీసులు టియర్ గ్యాస్ షెల్స్, రబ్బరు బుల్లెట్లు ప్రయోగించారు. ఈ ఘర్షణలో కొంతమంది యువకులకు గాయాలయ్యాయి. రబ్బర్ బుల్లెట్లు తగిలిన ఓ రైతు మరణించినట్లు రైతు సంఘాలు ఆరోపించాయి. అయితే కిసాన్ ఆందోళనలో రైతులు ఎవరూ మరణించ లేదని హరియాణా పోలీసులు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పోలీసులు తీసుకున్న చర్యలపై

**సిహెచ్ వి వి రఘుబాబు**

కాంగ్రెస్‌పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. కాగా 18 నెలల పాటు సాగిన 2020-21 రైతు ఉద్యమాన్ని దృష్టిలో ఉంచుకుని చాలా మంది దీన్ని కిసాన్ ఆందోళన 2.0గా పిలుస్తున్నారు. అయితే పోయిన సారి ఉద్యమంతో పోలిస్తే ఈ ఉద్యమం చాలా భిన్నమైంది. ప్రస్తుత రైతు ఆందోళనకు నాయకత్వం వహిస్తున్న నాయకులు, ఉద్యమంపై ప్రభుత్వ వైఖరి, రైతుల డిమాండ్లలో కూడా పాత ఉద్యమంతో పోలిస్తే చాలా వ్యత్యాసాలు ఉన్నాయి.



కానీ ఈ ఉద్యమాన్ని 2020-21 రైతు ఉద్యమానికి కొనసాగింపు లేదా తదుపరి దశగా పిలుస్తున్నారు. గతంలో జరిగిన ఉద్యమం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. కానీ ఈసారి ఎన్నికలు కూడా దగ్గరడ్డాయి. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత ఉద్యమం అంతగా ఆకట్టుకోలేకపోతోంది. అప్పుడు ఫార్మర్స్ ప్రొడ్యైస్ ట్రేడ్ అండ్ కామర్స్ యాక్ట్, ఫార్మర్స అగ్రిమెంట్ ఆన్ ప్రైస్ ఎస్యూరెన్స్ అండ్ అగ్రికల్చరల్ సర్వీసెస్ యాక్ట్, ఎసెన్షియల్ కమోడిటీస్ ఎమెండ్‌మెంట్ యాక్ట్ ఉపసంహరణ, పంట ఉత్పత్తులకు కనీస మద్దతు ధర, విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరణ, కాలుష్య చట్టాల నుండి రైతులకు మినహాయింపులపై రైతులు ఉద్యమం చేశారు. అయితే 2020-21 ఉద్యమం సందర్భంగా ఇచ్చిన అనేక హామీలను నెరవేర్చలేదనే అసంతృప్తితో పాటు, మరికొన్ని సమస్యలు ప్రస్తుత ఉద్యమానికి కారణమైంది. ఇందులో భాగంగా స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు పంటలకు చట్టపరమైన కనీస మద్దతు ధర కల్పించాలని, 2013 భూసేకరణ చట్టం జాతీయ స్థాయి అమలు, భూసేకరణలో రైతు లిఖితపూర్వక సమ్మతితో పాటు, కలెక్టర్ నిర్ణయించిన ధరకు నాలుగు రెట్లు చెల్లించడం, విద్యుత్ సవరణ బిల్లు 2020ను ఉపసంహరించడం, ఉపాధి హామీ చట్టాన్ని వ్యవసాయంతో అనుసంధానం చేయడం, రోజుకు 700 రూపాయల చొప్పున ఏడాదికి 200 రోజుల ఉపాధి హామీ కల్పించడం, రైతులు, రైతు కూలీలకు పూర్తి రుణ మాఫీ అమలు, లఖింపూర్ ఖేరి ఘటన బాధ్యులకు శిక్ష పడేలా చూడాలని, 2020-21 ఢిల్లీ కిసాన్ ఆందోళనలో ప్రాణాలు కోల్పోయిన రైతు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, రైతులు, కార్మికులకు వృధాప్య పింఛన్ పథకం అమలు చేయాలని, నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల తయారీ కంపెనీలు, వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలుండేలా చూడాలని, పసుపు, మిరప, ఇతర సుగంధ ద్రవ్యాల సాగు ప్రోత్సాహానికి కమిషన్ల ఏర్పాటు చేయాలనే డిమాండ్లతో ఈ సారి రైతులు ఉద్యమిస్తున్నారు. అయితే గత ఉద్యమ తరహాగా ఈసారి నిరసనలకు వివిధ రాష్ట్రాలు పెద్దగా మద్దతు ఇవ్వడం లేదు. ?ఈ నేపథ్యంలోనే ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా తలపెట్టిన గ్రామీణ భారత్ బంద్ విజయవంతం కాలేదు. ఇక 2020-21 ఉద్యమం భారతీయ కిసాన్ యూనియన్, యునైటెడ్ కిసాన్ మోర్చా నేతృత్వంలో జరిగింది. యునైటెడ్ ఫార్మర్స్ ఫ్రంట్ కింద దేశ వ్యాప్తంగా 500 లకు పైగా రైతు సంఘాలు ఇందులో పాల్గొన్నాయి. ఇందులో పంజాబ్‌కు చెందిన భారతీ కిసాన్ యూనియన్ ఉగ్రహాన్ సహా 37 సంఘాలు ఉన్న యునైటెడ్ కిసాన్ మోర్చా లేదు. ప్రస్తుత ఉద్యమానికి యునైటెడ్ కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా నేతృత్వం వహిస్తున్నాయి. యునైటెడ్ కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్) 2022లోయునైటెడ్ కిసాన్ మోర్చా నుండి విడిపోయిన ఒక వర్గం. ప్రస్తుత ఉద్యమంలో 200కు పైగా సంస్థలు పాల్గొంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో రైతు ఉద్యమానికి నాయకత్వం వహించిన ముఖ్యులు ఈసారి కనిపించడం లేదు. ఈసారి రైతు నాయకత్వం రెండుగా విడిపోయింది. గతంలో అలా జరగలేదు. ఉద్యమంలో ఓ వర్గం ముందుంటోంది. గత ఉద్యమ సమయంలో ముందున్న చాలా మంది రైతునేతలు, ప్రముఖులు ఈసారి మౌనంగా ఉండటం విశేషం. గతంలో అన్ని రైతు సంఘాలు పాల్గొన్నాయి. కానీ ఈసారి అందులో ఒక వర్గమే పిలుపునిచ్చింది. రెండు ఉద్యమాల మధ్య ప్రధాన వ్యత్యాసం ఏమిటంటే ఐక్యత, అనైక్యతగా చెప్పవచ్చు. కిందటి సారి ఢిల్లీ సరిహద్దుల వద్ద దీర్ఘకాల నిరసన చేపట్టాక రైతు సంఘ నాయకులతో కేంద్రం 12 సార్లు సమావేశాలు నిర్వహించింది. ఆ తర్వాత మూడు సాగుచట్టాలను ఉపసంహరించుకున్నట్లు ప్రకటించింది. రైతులతో వరుసగాసమావేశాలు నిర్వహించేందుకు కూడా ప్రభుత్వం చాలా సమయం తీసుకుంది. అయితే ఈసారి చలో ఢిల్లీ కార్యక్రమం మొదలవ్వడానికి ముందే రైతు నాయకులతో రెండు సార్లు సమావేశమైంది. ఫిబ్రవరి 8న మొదటిసారి సమావేశం జరగ్గా, అదే నెల 12న రెండో సమావేశం జరిపింది. రైతుల డిమాండ్లపై చర్చించేందుకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖమంత్రి అర్జున్ ముండా, వాణిజ్య మంత్రిపీయూష్ గోయల్, హోంశాఖ సహాయమంత్రి నిత్యానంద్ రాయ్‌లతో కూడిన కమిటీని ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఇప్పటికే ఈకమిటీ నాలుగు సార్లు చర్చలు జరిపింది. ఈ చర్చల్లో రైతు సంఘాల నేతలతోపాటు, పంజాబ్ ఆమ్‌ఆద్మీపార్టీ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్‌సింగ్ సైతం పాల్గొన్నారు. రైతు నేతలతో మళ్లీ 15,19 తేదీల్లో చర్చలు జరిపింది. ఇలా కేంద్రం, రైతుసంఘాల మధ్యపలుమార్లు జరిగిన ఈ చర్చలు ఒక కొలిక్కిరావడం లేదు. రైతులతో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత 5ఏళ్ల పాటు పప్పు ధాన్యాలు, మొక్కజొన్న, పత్తి పంటలను ప్రభుత్వ ఏజెన్సీలు కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తాయని కేంద్రం ప్రతిపాదించింది. కందులు, మినుములు, మైసూర్‌పప్పు, మొక్కజొన్న పండించే రైతులతో ఎన్‌సీసీఎఫ్, ఎన్‌ఏఎఫ్‌ఈడీ వంటి సహకార సంఘాలు ఒప్పందం కుదుర్చుకుంటాయని, కొనుగోలు పరిమాణంపై ఎటువంటి పరిమితి ఉండదని మంత్రులు హామీ ఇస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక పోర్టల్ కూడా అభివృద్ధి చేస్తామని చెబుతోంది. అయితే రుణమాఫీ వంటి డిమాండ్లు ఇంకా అపరిష్కృతంగానే ఉన్నాయని రైతు నేతలు అంటున్నారు. కాగా రైతు ఉద్యమంపై ఈ సారి ప్రభుత్వ వైఖరి గతంలో కన్నా కఠినంగా ఉందనేది అర్థమవుతోంది. ●

---

హిమాచల్‌ప్రదేశ్

గతవారం గోతిలో పడినట్లేపడి, త్వరగానే గట్టెక్కింది హిమాచల్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ హఠాత్పరిణామానికి దారి తీసినవి రాజ్యసభ ఎన్నికలు. ఈ రాష్ట్రం నుంచి ఒక్క రాజ్యసభ స్థానానికి గత మంగళవారం (27,ఫిబ్రవరి) జరిగిన ఎన్నిక ఒక్కసారిగా కాంగ్రెస్‌లో చిచ్చు రగిల్చింది. ప్రభుత్వం కూలిపోయే దశకు వెళ్లింది. ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఊహించని విధంగా క్రాస్ ఓటింగ్‌కు పాల్పడి బిజెపి అభ్యర్థి గెలుపునకు కారణమవడంతో ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్‌సుఖూ రాజీనామా చేయక తప్పదనే అంతా భావించారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన అభిషేక్ మనుసింఘ్వి పరాజితుడు కావడంతో రాష్ట్రంలో హఠాత్తుగా రాజకీయ సంక్షోభం తొంగిచూసింది. బిజెపి అభ్యర్థి గెలుపునకు కారణమైన ఆ ఆరుగురు ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తే సుఖూ ప్రభుత్వం మైనారిటీలో పడినట్లే. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రాజీనామా చేయాలంటూ బిజెపి నేతలు అప్పటికప్పుడు డిమాండ్ చేయడం కూడా ఆరంభించారు. అయితే మరో హఠాత్పరిణామం సంభవించడంతో ప్రస్తుతానికి సుఖూ సర్కార్ గట్టెక్కినట్లే భావిస్తున్నారు. గత గురువారం ఆ ఆరుగురు ఎమ్మెల్యేలపై స్పీకర్ కుల్దీప్‌సింగ్ పథానియా అనర్హతవేటు వేయడంతో సుఖూ సర్కార్ గండం నుంచి బయటపడింది కానీ, సంక్షోభం చాపకింద నీరులా ప్రవహిస్తూనే ఉంది. ఆరుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటుతో అసెంబ్లీలో ఎమ్మెల్యేల సంఖ్యాబలం 68 నుంచి 62కు తగ్గింది. కాంగ్రెస్ బలం 34. ముగ్గురు స్వతంత్రులతో కలిసి బిజెపి బలం 28. స్పీకర్ కూడా అనూహ్యంగానే ఈ చర్య తీసుకొన్నారు. క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారనే అభియోగంతో వారిపై అనర్హత వేటు వేసే అధికారం లేకపోవడంతో, ఆ ఆరుగులు పార్టీ జారీ చేసిన విప్‌ను ధిక్కరించారనే అభియోగంపై స్పీకర్ వారిని అనర్హుల్ని చేసినట్లుగా ప్రకటించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీకి తప్పక హాజరు కావాలనీ, చర్చలో పాల్గొనాలనీ కాంగ్రెస్ పార్టీ విప్ జారీ చేసింది. అయినా ఆ ఎమ్మెల్యేలు సభకు గైర్హాజరవడంతో, ఓటింగ్‌లో పాల్గొనక పోవడంతో అటువంటి వారు సభకు అవసరం లేదంటూ స్పీకర్ అనర్హతవేటు వేశారు.

# ముప్పు తప్పినట్లేనా!

**ఎ.వి.వి ప్రసాద్**

ఫిరాయింపుల చట్టం కింద వారిపై ఆయన తీసుకొన్న చర్యను బహిరంగంగా ఎవరూ విమర్శించకపోయినా, తగిన గుణపాఠం చెప్పారని స్పీకర్‌ను అంతా ప్రశంసించారు. ఇక్కడితో కథ ముగియాలి కానీ, కొత్త మలుపు తిరగడమే గమనించవలసిన విషయం. రాజ్యసభలో క్రాస్ ఓటింగ్ ఘటనకు, తాజా పరిణామానికి ఎలాంటి సంబంధం లేదని స్పీకర్ ప్రకటించినా, కేంద్ర ప్రభుత్వంలోని బిజెపి అసలు వైఖరి అందరికి అర్థమైందని పరిశీలకులు భావిస్తున్నారు. అనర్హులైన వారిలో రాజేందర్ రాణా, సుధీర్‌శర్మ, ఇంద్రదత్, దేవీందర్‌కుమార్, రవి ఠాకుర్, చైతన్యశర్మ ఉన్నారు. వారికి స్పీకర్ షోకాజ్ నోటీసు జారీ చేసి విచారణకు బుధవారం రమ్మని కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్నతర్వాత తీర్పును తొలుత రిజర్వ్ చేసి తర్వాత గురువారం వెల్లడించారు. పార్టీ ఫిరాయింపుల చట్టం ద్వారా రాష్ట్రంలో అంత మంచి ఎమ్మెల్యేలు అనర్హతకు గురికావడం కూడా ఇదే మొదటిసారి. ఇప్పుడు దీనిపై సుప్రీంకోర్టుకు వెళ్తానంటున్నారు సభ్యుడు రాజేందర్ రాజా. ఇదే అదనుగా కాంగ్రెస్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాను బిజెపి కలియడంతో వివాదం కొత్త మలుపు తిరిగింది. ఆరుస్థానాలు ఖాళీగా ఉన్నాయి గనుక కాంగ్రెస్ బలం తగ్గిపోయిందనీ, తమకు ఒక్క అవకాశం ఇవ్వాలనీ బిజెపి నేతలు హడావుడి చేయడం ఆరంభించడంతో పోలీసులు కూడా తలలు పట్టుకొంటున్నారు. రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీపై అవిశ్వాసం ప్రవేశపెట్టాలని ఉవ్విళ్లూరుతున్న బిజెపి నేతలు గవర్నర్‌ను కలుసుకొన్న తర్వాత సభలో నినాదాలు చేశారన్న కారణంగా 15 మంది బిజెపి ఎమ్మెల్యేలను స్పీకర్ సస్పెండ్ చేశారు. తర్వాత మూజువాణి ఓటుతో ఆర్థిక బిల్లును ఆమోదించి సభను నిరవధికంగా వాయిదా వేశారు. అనర్హత వేటు కారణంగా ఎమ్మెల్యేల సంఖ్యాబలం 62కు తగ్గడంతో ప్రభుత్వ మనుగడకు కావాల్సిన మెజారిటీ సంఖ్య కూడా 35 నుంచి 32కు మారింది. తాజా పరిణామాల అనంతరం 34 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌తో ఉన్నందున సర్కార్‌కు తక్షణమేఎలాంటి ముప్పు రాదని అంటున్నారు. ఏప్రిల్‌లో ఖాళీ అవుతున్న 56 రాజ్యసభ స్థానాలకు గాను, 41చోట్ల ఎన్నిక ఏకగ్రీవమైనా, మిగిలిన కొద్ది చోట్ల వివాదాస్పదమైంది. యుపిలో 10,కర్ణాటకలో 4, హిమాచల్‌లో ఒకటి చొప్పున 15స్థానాలకు జరిగిన మిగిలిన ఎన్నికలలో ఏదోఒక వివాదం తలెత్తినా, హిమాచల్‌లో మాత్రం ప్రభుత్వం పతనం అంచులదాకా వెళ్లిచివరలో ఆగింది. అసెంబ్లీలోసంఖ్యాబలం మేరకు యుపిలో బిజెపి ఏడు సీట్లకు పోటీ చేయవలసి ఉండగా, ఎనిమిదో సీటుకు కూడా అభ్యర్థిని నిలిపింది. హిమాచల్‌లోని ఒక్కసీటు కాంగ్రెస్‌కు రావలసి ఉండగా బిజెపి చేజిక్కించుకొంది. బిజెపి అభ్యర్థి హర్ష్ మహాజన్‌కు గెలిచే అవకాశం లేకపోయినా, క్రాస్ ఓటింగ్‌తో గట్టెక్కడంతో మళ్లీ ఎలాంటి మార్పులు జరుగుతాయోననే ఆందోళన కాంగ్రెస్ నేతలలో కనిపిస్తోంది. 15 మందికి పక్ష సభ్యులను స్పీకర్ సస్పెండ్ చేయడంతో బడ్జెట్ తేలికగానే ఆమోదం పొందగలిగింది కానీ సంక్షోభం పూర్తిగా సమసిందని చెప్పడానికి వీలు లేకుండా ఉంది. ఏదిఏమైనా పతనం అంచున దొరికిన ఆధారంతో సుఖూ సర్కార్ ప్రస్తుతానికి నిలబడి ఉందని చెప్పాలి. వీరభద్ర సింగ్ కుమారుడైన మంత్రి విక్రమాదిత్య రాజీనామాకు సిద్ధపడి మళ్లీ యు-టర్న్ తీసుకోవడం కూడా పెద్ద వివాదాన్నే సృష్టించింది. విక్రమాదిత్యకు మరికొందరు మంత్రుల మద్దతుఉన్నట్లు కూడా తెలుస్తోంది. బిజెపి ప్రభావం ఎప్పుడైనా పనిచేయవచ్చు. జారుడు మెట్లపైఉన్నసుఖూ ఎంతకాలం నిలబడగలరో చూడాలి. హిమాచల్ పరిణామాలపై కాంగ్రెస్ ఆలోచించుకోవాలి. ●



సుఖ్వీందర్ సుఖూ

---

మెక్సికో

అమెరికాకు సుదీర్ఘ నిడివి కలిగిన సరిహద్దు ఉన్న మెక్సికో దేశం ఇప్పుడు అధ్యక్ష ఎన్నికలకు సిద్ధం అవుతోంది. అందులోనూ మొట్ట మొదటిసారి మెక్సికో చరిత్రలో ప్రథమ మహిళా అధ్యక్షురాలిని ఎన్నుకునేందుకు ఆ దేశ ఓటర్లు సిద్ధం అవుతున్నారు. బరిలో నలుగురైదుగురు అభ్యర్థులున్నా ప్రధాన పోటీ అధికార విపక్షానిదే. ప్రత్యేకించి ప్రస్తుత అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుఎల్ లోపెజ్ ఒబ్రెడార్(ఆమ్లో) విధేయురాలు, కేబినెట్ సహచరి అయిన క్లాడియా షీన్‌బామ్‌కు ఎక్కువ అవకాశాలు కనిపిస్తున్నాయి. వీటితోపాటు వామపక్ష భావాలతో దూసుకువస్తున్న విపక్ష అభ్యర్థి గ్జోచిల్ గాల్వెజ్ కూడాఆమెకు గట్టిపోటీ ఇస్తున్నారు. ఇద్దరిలో క్లాడియా మెక్సికోసిటీ మేయర్‌గా కూడా పనిచేసారు. వచ్చే జూన్ 2న ఎన్నికలు జరుగుతాయి. మరో మూడునెలలు ఉండగానే షీన్‌బామ్ 63శాతం మద్దతును కూడగట్టుకోగలిగారు. మరోపక్క విపక్ష అభ్యర్థి గాల్వెజ్ సైతం 31శాతం మద్దతు సాధించినట్లు ఎన్నికల సర్వేలు చెపుతున్నాయి. ఇక జార్జ్అల్వారెజ్ మూడో స్థానంలో నిలిచారు. ఆమెకు కేవలం ఐదుశాతం మంది ఓటర్ల నుంచి మాత్రమే మద్దతు ఉంది. లాటిన్ అమెరికాలోని అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న మెక్సి కో దేశంలో నిత్యం డ్రగ్స్ మాఫియా ముప్పు పొంచి ఉంటుంది. 2006 నుంచి ఇప్పటివరకూ సుమారు 4.60 లక్షల మంది హత్యలకు గురయ్యారు. 12.6 కోట్ల మంది జనాభా ఉన్న దేశం ఎక్కువగా పర్యాటకంపైనే ఆధారపడుతుంది. అంతేకాకుండా దేశానికి నిత్యం డ్రగ్‌మాఫియా, అరాచకాలతో పాటు అక్రమ వలసలు కూడాకొంత చేటుతెచ్చిపెడుతున్నాయి. అటు గాల్వెజ్ ఇటు అధికారంలో ఉన్న ఒబ్రెడార్ మద్దతుదారు క్లాడియా షీన్‌బామ్ ఇరువురు కూడా ఎవరికి వారు ప్రత్యేక వ్యూహాలతో ముందుకుపోతున్నారు. తన ప్రచారాన్ని కూడా ఇటీవల హింసకు మృతిచెందిన బాధితులు, ఆచూకీ గల్లంతయిన లక్షమంది క్షేమం కోరుతూ ప్రార్థనలు నిర్వహించి ఆ తర్వాత ప్రచారాన్ని షురూ చేసింది. ఇప్పుడు మెక్సికోను పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్య డ్రగ్ మాఫియా. ఈ ముప్పు నుంచి దేశాన్ని రక్షించేందుకు ప్రస్తుత అధ్యక్షుడు ప్రత్యేక పాలసీని

# అధ్యక్షరేసులో తొలిసారి మహిళ!

**గన్ని మోహన్**

కూడా అమలు చేసాడు. ఈప్రమాదకర నేర వ్యవస్థను రూపు మాపాలంటే పేదరిక నిర్మూలన ఒక్కటే మార్గమని, అసమానతలను నిర్మూలించేందుకు మిలిటరీ ఫోర్స్‌ను కూడా వినియోగించి కొంతమేర కట్టడిచేయగలిగారు. అందువల్లనే అధికారపక్ష అభ్యర్థిగా క్లాడియ డ్రగ్స్ కట్టడివ్యూహం తప్పదని ధైర్యంగా చెప్పుకుంటూ వస్తున్నారు. మెక్సికలో ఈ డ్రగ్స్ అరాచకంలో 4.50 లక్షలమందికిపైగా హత్యలకు గురయ్యారు. ఇందుకోసమే మెక్సికో మిలిటరీ యాంటిడ్రగ్ మాఫియా నినాదాన్ని అమలులోకి తెచ్చింది. అమలవుతున్న తరుణంలోనే మిలిటరీగ్రూప్‌పై పేలుడు సామాగ్రి వినియోగించి మట్టుబెట్టిన ఉదంతం తాజాగా వెలుగులోకివచ్చింది. అత్యంత ప్రమాదకరంగా ఉన్న మిచోకన్ రాష్ట్రంలోనే ఈ దారుణం జరిగింది. ఈ మాఫియా అరికట్టే ఏకైక అజెండాతో వస్తున్న షీన్‌బామ్‌కు జనంలో కూడా పలుకుబడి పెరిగింది. అంతేకాకుండా అధ్యక్ష పదవిలోకి ఆమె రావడం మంచిదేనన్న అభిప్రాయం 70శాతం ప్రజానీకంలో వ్యక్తం అవుతోంది. బల్గేరియా, లిథువేనియాకు చెందిన జెవిష్ కుటుంబానికి చెందిన షీన్‌బామ్ ఒబ్రెడార్ విధానాలను తూచా తప్ప కుండా అమలుచేస్తేనే దేశానికి భవిష్యత్తు ఉందని చెపుతోంది. ఇప్పటి వరకూ ఉన్న పరిస్థితులను చూస్తే గాల్వెజ్‌తో పోలిస్తే షీన్‌బామ్‌కే ఎక్కువ అవకాశాలున్నాయని చెపుతున్నారు. రాజకీయాల్లో కాదేది అనర్హం. సాధ్యం కానిది అంటూ ఏదీ లేదని చెప్పే సూక్తులు ఇక్కడ కూడా వర్తిస్తాయి. అందుకే ఇప్పుడు విపక్ష అభ్యర్థి గాల్వెజ్‌కు రానురాను ప్రజల్లో ఆదరణ పెరుగుతూ వస్తోంది. అయితే మరోపక్క ఆమ్లోగా పరిచయమైన ప్రస్తుత అధ్యక్షుడు ఒబ్రెడార్ విధానాలుకూడా అంతేశక్తివంతంగా ఉన్నాయి. అందువల్లనే షీన్‌బామ్ విజయం తథ్యం అన్నభావన 80శాతం మంది ప్రజల్లో వ్యక్తం అవుతోంది. సంస్థా గత విప్లవ పార్టీ సాయంతో ఒక సంకీర్ణ విపక్ష కూటమిగా ఏర్పడిన గ్రూప్‌నకు గాల్వెజ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ గ్రూప్ ఆధ్వర్యంలోనే 70 ఏళ్ల పాటు అంటే నాలుగేళ్లక్రితం వరకూ మెక్సికోలో పాలన జరిగింది. పరిస్థితులు ఇలా ఉంటే వచ్చే ప్రభుత్వం అమెరికాతో సత్సంబంధాలు కొనసాగించాలి. 3169 కిలో మీటర్ల సరిహద్దు ఉన్న మెక్సికో అమెరికాదేశాల్లో సరిహద్దు వివాదాలు, అక్రమ వలసలను సాధ్యమైనంతగా తగ్గించేందుకు కృషిచేయాలి. అమెరికాతోపాటే గ్వాటెమాలా, బెలిజ్, క్యూబా, హోండురాస్‌లతో సరిహద్దులున్న మెక్సికోకు ఈ దేశాల ప్రజలు కూడా వలసవాదులుగా వచ్చి స్థిరపడ్డారు. మెక్సికో ఓటర్లతో పాటు వసల ఓటర్ల తీర్పు కూడా కొత్త మెక్సికో అధ్యక్షుడికి కీలకం అవుతుంది. 19.73లక్షల చదరపు కిలోమీటర్ల వైశాల్యం ఉన్న ఈ లాటిన్ అమెరికా దేశంలో జరుగుతున్న ఎన్నికలు ఇతర యూరోపియన్, ఉత్తర అమెరికా దేశాలను సైతం ప్రభావితం చేస్తాయి. అందువల్లనే ఈదేశ అధ్యక్ష ఎన్నికల్లో అమెరికా ప్రభావం తప్పక ఉంటుందన్న అంచనాలు కూడా లేకపోలేదు. 12.99 కోట్లమంది జనాభా ఉన్న ఈదేశ జీడీపి కొనుగోలుశక్తి ఆధారంగా చూస్తే 3.277 లక్షలకోట్ల డార్లుగా ఉంది. తలసరి ఆదాయం కూడా 24,975 డాలర్లు అని చెప్పాలి. అభివృద్ధిపథంలోనే దూసుకువెళ్లాల్సి ఉన్న మెక్సికోను పట్టిపీడిస్తున్న డ్రగ్స్ భూతంతోపాటు అక్రమ వలసలను అరికట్టడం కొత్త పాలకుల ముందున్న ప్రధాన కర్తవ్యం. అంతేకాకుండా అధ్యక్షబరిలో నిలుచున్న ఇద్దరుఅభ్యర్థులకుకూడా ఇదే పెద్దసవాలు అని చెప్పకతప్పదు. ఇపుడు జూన్‌లో ఎన్నిక కానున్న ప్రథమ మహిళ దేశాన్ని పట్టిపీడిస్తున్న ఈరెండు సమస్యలను ఎలా కట్టడి చేస్తారన్నది ప్రపంచ దేశాలకు ఆసక్తికరంగా మారింది. ●



క్లాడియా షీన్‌బామ్


---

# అడ్డంకులను అడ్డుకునేందుకు విషప్రయోగం!

రష్యాలో పుతిన్ ఆరాచకాలకు అడ్డే లేకుండాపోతోంది. నియంతలా పాలిస్తూ తనకు అడ్డువచ్చిన వారిని ఉక్కుపాదంతో అణచివేస్తున్నాడు. తాజాగా ప్రతి పక్షనాయకుడు అలెక్సీ నావల్నీ కూడా అనుమానస్పద స్థితిలో విగత జీవిగా కనిపించడంతో యావత్ ప్రపంచం ఆశ్చర్యపోయింది. తనకు అడ్డు అనుకుంటే అతనికి భూమ్మీద నూకలు చెల్లినట్లే. రష్యాలో ప్రముఖ ప్రతిపక్ష నాయకుడు గత దశాబ్ద కాలం నుంచి పుతిన్‌ను తీవ్రంగా విమర్శిస్తున్న అలెక్సీ నావల్నీ అక్కడి ఆర్కిటిక్ సర్కిల్ జైల్లో కన్నుమూశారని జైల్ సర్వీస్ ఒక ప్రకటనలో వెల్లడించింది. పుతిన్‌ను తీవ్రంగా విమర్శించినందుకు ఆయనపై వివిధ రకాల అభియోగాలు మోపి గత 19సంవత్సరాల నుంచి దేశంలోని ప్రతి జైలును తిప్పుకుంటూ పోయారు. ఆయనపై మోపిన అభియోగాలు రాజకీయ ప్రేరేపితమైనవని రష్యా ప్రజలు కూడా భావిస్తుంటారు. ఇదిలా ఉండగా నావల్నీని గత ఏడాది దేశంలో అత్యంత కఠినమైన జైలుకు తరలించారు. అయితే నావల్నికి అత్యంత సన్నిహిత సహచరులు మాత్రం జైల్లోనే ఆయనను చంపేశారని చెబుతుండగా జైలు అధికారులు మాత్రం ఆయన వాకింగ్‌కు వెళ్లివచ్చిన తర్వాత నుంచి అనారోగ్యానికి గురయ్యారని చెబుతున్నారు. కాగా ఆయన భార్య యులియా మాత్రం అంతర్జాతీయ సమాజం జోక్యం చేసుకొని పుతిన్ ప్రభుత్వాన్ని శిక్షించాలని వేడుకుంటున్నారు. ఇక జైలు అధికారులు మాత్రం ఆయన అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయిన వెంటనే ఎమర్జెన్సీ మెడికల్ టీంను పిలిపించామని వారు వచ్చి ఆయనకు చికిత్స ప్రారంభించారు. ఎంత ప్రయత్నించినా ఆయన స్పృహలోకి రాలేదని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. డాక్టర్లు కూడా నావల్నీని బతికించడానికి చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయని తెలిపారు. కాగా ఆయన మృతికి నిరసనగా తెలపడానికి కూడా రష్యా ప్రజలను అనుమతించలేదు. సెంట్రల్ మాస్కోతోపాటు సెయింట్ పీటర్స్‌బర్గ్‌తో పాటు దేశంలోని పలు నగరాల్లో నిరసనగా కారులను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. కాగా 47 ఏళ్ల నావల్నీ చనిపోవడానికి ఒక రోజు ముందు కూడా ఆరోగ్యంగా హుషారుగా కనిపించారు. కోర్టు విచారణకు వీడియో కాన్ఫరెన్స్‌లో కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. కాగా రెండు రోజుల క్రితం నావల్నీ తన భార్యకు ఇన్‌స్టాగ్రాం ద్వారా పోస్ట్ చేశారు. వేలాది కిలోమీటర్ల దూరంలో ఉన్నా తాను మాత్రం ప్రతి సెకన్ నువ్వు నా దగ్గరే ఉన్నట్లు భావిస్తుంటాను అని రాసుకొచ్చారు. ఆయనకు ఇద్దరు పిల్లలు ఒకరు దాషా ప్రస్తుతం అమెరికాలో చదువుకుంటున్నారు. జాకర్ ప్రస్తుతం స్కూల్లో చదువుకుంటున్నారు. జైలు అధికారులే చంపేశారని రష్యాలోని మెజారిటీ ప్రజలు నమ్ముతున్నారు. ఇక రష్యాలో పుతిన్‌కు అడ్డు వచ్చిన వారికి ఆయన తేలికగానే అడ్డు తొలగించుకుంటారు. ఉదాహరణకు రష్యా కిరాయి సైనికుడు ఉక్రెయిన్‌పై యుద్ధంలో కీలకపాత్ర పోషించిన ప్రిగోజిన్‌ను కూడా చంపించాడు పుతిన్. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమై రెండు సంవత్సరాలు దాటి మూడో సంవత్సరంలోకి అడుగు పెట్టబోతోంది. అయినా రష్యా ఉక్రెయిన్‌ను యుద్ధంలో ఓడించలేకపోతోంది. రష్యా మిలటరీ ఉన్నతాధికారుల్లో పేరుకు పోయిన అవినీతిని ఎండగట్టి, మాస్కోపై తిరుగుబాటు చేయడానికి తన కిరాయి సైనికులతో క్రెమ్లిన్ వైపు దూసుకురాగా పుతిన్‌తో సహా అతని మిలిటరీ ఉన్నతాధికారులు హుటాహుటిన హెలికాప్టర్లలో పారిపోయారు. అటు తర్వాత బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో మధ్యవర్తిత్వం నెరిపి తన దేశంలో ప్రిగోజిన్‌కు ఆశ్రయం ఇస్తానని హామీ ఇచ్చి క్రెమ్లిన్ వైపు నుంచి తన దళాలను

**లక్కాకుల కృష్ణమోహన్**

వెనక్కి రప్పించేలా చేశాడు. అటు తర్వాత కొన్ని నెలలకు ప్రిగోజిన్ ప్రయాణిస్తున్న విమానం కూలిపోవడంతో దుర్మరణం పాలయ్యాడు. ఇంతకు ప్రిగోజిన్ చేసిన నేరం ఏమిటంటే సైనికుల బాగోగులను చూడాలని కోరడం దీనికి పుతిన్ తననే ఎదిరించే స్థాయికి ఎదిగాడని ప్రిగోజిన్‌ను



చంపించాడు. ఇక పుతిన్ తన ప్రత్యర్థులను ఎలా చంపించింది రష్యాలో కథలు కథలుగా చెబుతుంటారు. కేవలం రష్యా రాజకీయ నాయకులనే కాదు ఉక్రెయిన్ రాజకీయ నాయకులను కూడా పుతిన్ ఒక పథకం ప్రకారం చంపుకుంటూ పోయాడు. ఉదాహరణకు ఉక్రెయిన్‌కు చెందిన రాజకీయ నాయకుడు విక్టర్ యుష్‌చెకినోవ్‌ను ఒక పద్ధతి ప్రకారం ఆహారంలో విషం కలిపి చంపారని ఆయనను పరీక్షించిన డాక్టర్లు చెప్పారు. ఉక్రెయిన్ అధికారులతో రష్యా అధికారులకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఇదిలా ఉండగా 2004లో రష్యాలో ఎన్నికలు జరుగుతున్నాయి. ఆ సమయంలో విక్టర్ యుష్ చెకినోవ్ మాస్కోకు అనుకూలంగా ఉండే నాయకులకు వ్యతిరేకంగా ప్రచారం చేయడం మొదలు పెట్టారు. దీంతో ఆయనకు ఆహారంలో ఒక పద్ధతి ప్రకారం విషం కలిపారు. ఈ విషం ప్రభావం ఆయన ప్రేగులపై పడింది. ముఖం పూర్తిగా మారిపోయింది. ఇలా విక్టర్ ఒక్కరినే కాదు చాలా మంది రష్యాఎజెంట్లను తమకు వ్యతిరేకంగా ఉండేవారికి విషం ఇచ్చిచంపడం మామూలు అయిపోయింది. అలాగే రష్యాకు చెందిన ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్టు. పుతిన్ తీవ్రంగా విమర్శించే అన్నాపోలిటికోస్కారాను కూడా 2004లో ఇలానే చంపేశారు. ఆమె మాస్కో నుంచి బెస్లాన్‌కు విమానంలో ప్రయాణం అయ్యారు. అక్కడ జరుగుతున్న అల్లర్లను కవర్ చేయడానికి వెళ్లారు. అటు తర్వాత ఆమె అనారోగ్యానికి గురయ్యారు. తీరా తెలిసింది. ఏమిటంటే ఆమెకు విమానంలో ఇచ్చిన టీ తాగిన తర్వాత తీవ్ర అనారోగ్యానికి గురయ్యారని. అటు తర్వాత ఆమెపై 2008లో కాల్పులు జరిపారు. ఆమె కేసు విచారించడానికి ముందుకు వచ్చిన లాయర్‌ను బెదిరించడం జరిగింది. ఆమె లాయర్ కరీన్నా మోసోలెన్కోను వేధింపులకు గురిచేశారు. ఆమె హత్యకేసును విచారించరాదని తీవ్రమైన ఒత్తిడి తీసుకువచ్చారు. కోర్టులో కేసు విచారణకు వచ్చినప్పుడు ఆమె లాయర్ కరిన్నా కారు సీటులోపల పెద్ద ఎత్తున్న మెర్క్యురీ పెల్లెట్స్ పెట్టారు. దీంతో ఆమెకు తలనొప్పి వాంతులు, తల తిరగడం లాంటివి జరిగాయి. 2004లో రష్యాకు చెందిన ప్రముఖ వ్యాపార వేత్త రోమాన్ సెపోవ్ ఒకప్పుడు రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు అత్యంత సన్నిహితుడు. ఒకసారి అతను, అతని సహచరులు కలిసి స్థానిక ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ ఆఫీస్‌కు వెళ్లారు. అక్కడ ఒక కప్ టీ తాగారు. టీతాగిన వెంటనే అనారోగ్యానికి గురయ్యాడు. ఓ పక్షం రోజుల తర్వాత ఆయన మృతి చెందాడు. చనిపోయిన జర్నలిస్టు అన్నాకు రష్యాలోని సెక్యూరిటీ ఏజెంట్ నుంచి బెదిరింపులు వచ్చేవి. అలానే క్రెమ్లిన్‌ను తీవ్రంగా విమర్శించే అలెగ్జాండర్ లిటివినెకో 2006లో లండన్‌లో చనిపోయాడు. ఇక స్కాట్‌లాండ్ యార్డు డిటెక్టివ్‌లకు లిటివెన్కో తనకు ఇచ్చిన టీలో విషం కలిపారని చెప్పాడు. అలెగ్జాండర్ లిటివెన్కోను చంపడానికి కిరాయి ముఠాకు చెందిన ఆండ్రీ లుగోవో, దిమిత్ర కోవ్‌టన్ మొట్ట మొదటిసారి లిటివెన్కోనుర్ లండన్ లోని వెనోర్ ఫ్రంట్‌బోర్డు రూంలో మీటింగ్‌కు పిలిచారు. అతనికి ఆఫర్‌చేసిన టీలో అత్యంత ప్రమాదకరమైన పోలోనియామ్ కలిపారు. అయితే అతను దాన్ని తాకలేదు. ఆ తర్వాత జరిగిన ఓ బార్‌లో మీటింగ్ జరిగింది. అయితే లిటివెన్కో ఆల్కహాల్ తాగడు. అయితే అతనికోసం ఒక పాట్‌లో గ్రీన్ టీ తెప్పించి ఉంచారు. కప్ క్లీన్ చేసి గ్రీన్ టీఇవ్వడం ఆయన తాగడంవెంటనే స్పృహకోల్పోయి మృతి చెందాడు. చకచకా జరిగిపోయాయి. అలాగే 2015లో రష్యాలో ప్రముఖ రాజకీయ నాయకుడు వ్లాదిమిర్ కరముర్జా జూనియర్ రెస్టారెంట్‌లో లంచ్ చేసిన తర్వాత అకస్మాత్తుగా అనారోగ్యానికి గురయ్యాడు. ఇలాంటి సంఘటనే 2017లో జరిగింది. అలాగే 2018లో ఓ ప్రముఖ రాజకీయ నాయకుడు పుస్సీ రాయిట్ ట్రూపునకు చెందిన పైటోర్ వెరిజోలోవ్ కోర్టులో విచారణ తర్వాత అనారోగ్యానికి గురయ్యాడు. 30 ఏళ్ల వయసు కలిగిన వెరిజోలోవ్‌కు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవు. అతనిపై కూడా విషప్రయోగం జరిగిందని తర్వాత తేలింది. అదే ఏడాది అంటే 2018లో రష్యాకు చెందిన గూఢచారి సెర్గీ ప్రర్కిపాల్.. బ్రిటన్‌లో ఆయన డబుల్ ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. అతని కుమార్తె యూలియాను లక్ష్యంగా చేసుకున్నారు. ఆమె పర్ఫ్యూమ్.. బాటిల్‌లో విషం కలిపారు. అయితే ఆమె రెస్టారెంట్‌లో భోజనం చేసినతర్వాత ఆమెప్లేట్‌లో విషం ఉన్న ఆనవాళ్లు కనిపించాయని తేలింది. పుతిన్‌ను వ్యతిరేకించేవారికిమాస్కో టీలో విషం కలిపి చంపడం ఆనవాయితీ అయింది. ●

# పోటీనుంచి మమ్మల్ని తప్పించండి..

## బిజెపి హైకమాండ్‌కు ఇద్దరు సిట్టింగ్‌ల విజ్ఞప్తి



**న్యూఢిల్లీ, మార్చి 2:** ఎన్నికల విధులనుంచి తనను విడుదలచేయాలంటూ భారతీయ జనతాపార్టీకి చెందిన మరో ఎంపి కేంద్రానికి పార్టీ హైకమాండ్‌కు విజ్ఞప్తిచేసారు. ఇప్పటికే ఢిల్లీ ఎంపి గౌతమ్‌గంభీర్ పార్టీ హైకమాండ్‌ను కోరిన సంగతి తెలిసిందే. అదే దారిలో ఇపుడు జార్ఖండ్ నేత మాజీ కేంద్ర మంత్రి యశ్వంత్‌సిన్హా కుమారుడు జయంత్‌సిన్హా బిజెపి అధిష్టానాన్ని తనను ఎన్నికల్లో పోటీచేసేవిధులనుంచి తప్పించాలని అభ్యర్థించారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డాకు లేఖరాసిన వీరిద్దరూ తమను ఈ విదులనుంచి తప్పిస్తే తమకున్న ఇతర ముఖ్య కార్యకలాపాలపై దృష్టిసారిస్తామని తెలిపారు. జార్ఖండ్‌లోని హజారిబాగ్‌కు చెందిన ఎంపి జయంత్ తన ఎక్స్ మీడియా పోస్టులో ప్రత్యక్ష ఎన్నికలనుంచి తనను తప్పించాలని కోరారు. ప్రపంచ వాతావరణ మార్పులపై తాను మరింత కృషిచేసేందుకు వీలవుతుందని, భారత్ తోపాటు ఇతరప్రపంచ దేశాల్లోను ఈకృషిని మరింతపెంచుకోగలుగు తానని చెప్పారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఈ ఇద్దరు నాయకులకు టికెట్లు రాకపోవచ్చన్న సమాచారంతో ముందుగానే వీరు ఇలా ఎన్నికల్లో పోటీనుంచి తమను తప్పించాలని కోరినట్లు పార్టీ నేతలు చెపుతున్నారు. బిజెపి ఈ సారి ఎన్నికల్లో కొందరు కొత్త నాయకులకు టికెట్లు ఇస్తోంది. దీనితో పార్టీలో ఇప్పటివరకూ సిట్టింగ్‌లుగా ఉన్నవారు తమను ఎన్నికల విధులనుంచి తప్పిస్తే తాము ఇతర సంస్థాగత పనులపై దృష్టిపెడతామని చెప్పారు. టికెట్లకేటాయిం పునకు సంబంధించి బిజెపి హైకమాండ్ విస్తృత సర్వేను నిర్వహించింది. ఓటర్లలో ఎవరికి ఎక్కువప్రాధాన్యత ఉందనే అంశాన్నే ప్రత్యేకించి తీసుకుని ఫోకస్ పెంచింది. గౌతమ్ గంభీర్, జయంత్ సిన్హాలకు ఈసర్వేల్లో సంతృప్తికర ఫలితాలు రాలేదు. అందువల్లనే వారికి టికెట్లు రాకపోవచ్చన్న ముందస్తు సమాచారం ఉంది. దీనితో వారు ముందుగానే తమను ఎన్నికల విధులనుంచి తప్పించాలని కోరుతూ ట్వీట్లు పెట్టారు. మరోపక్క బిజెపి తొలతిజాబితాలో వందమందిపేర్లను విడుదలచేసేందుకు సిద్ధం అవుతోంది. వారిలో ప్రధాని నరేంద్రమోడీ, రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోంమంత్రి అమిత్‌షాలపేర్లు ఉంటాయనే అంచనా. అభ్యర్థుల ఎంపికకోసం పార్టీ సుదీర్ఘ సమావేశాలు నిర్వహిస్తోంది. తెల్లవారుఝామువరకూ జరిగిన ఈ సమావేశాల్లో 100 సీట్ల అభ్యర్థుల జాబితా ఓ కొలిక్కివచ్చినట్లు తెలుస్తోంది.

# రెబెల్ ఎమ్మెల్యేలు తొమ్మిదిమంది టచ్‌లోనే ఉన్నారు

## సీఎం వ్యాఖ్యలపై తిరుగుబాటునేత రాజేందర్‌రాణా



**సిమ్లా, మార్చి 2:** రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన ఆరుగురు ఎమ్మెల్యేలపై వేటువేసిన హిమాచల్ సీఎం ప్రత్యేకగ్రూప్‌గా ఏర్పడిన ఎమ్మెల్యేలనుంచి మరికొందరు తమతో వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. క్రాస్‌ఓటింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే ఇందుకు సంబంధించి రెబెల్ ఎమ్మెల్యే రాజీందర్‌రాణా ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై స్పందిస్తూ అదంతా అవాస్తవమని తనతో మరో తొమ్మిది మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని చెప్పుకుంటూ వచ్చారు. ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సుఖు ప్రజలను తనప్రకటనలతో తప్పుదారిపట్టిస్తున్నారని తెలిపారు. తిరుగుబాటు ప్రకటించిన వారిలో ఎవ్వరూ తిరిగి వచ్చేందుకు సిద్ధంగా లేరని, కనీసం తొమ్మిది మంది ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని రాణా చెప్పారు. మరోపక్క కాంగ్రెస్ పార్టీ ఇందుకు సంబంధించి 80శాతం పార్టీ సమిష్టిగా ఐకమత్యంతో ఉందని సమన్వయ కమిటీ ఏర్పాటయిన తర్వాతపరిస్థితులు మరింతగా మారతాయని, తాను అనర్హత వేటుపడిన ఆరుగురు ఎమ్మెల్యేలతోను చర్చలు జరిపినట్లు సుఖు చెప్పారు. హిమాచల్‌ప్రదేశ్‌ప్రతిష్ట ప్రజల మనోభావాలను పరిగణనలోనికి తీసుకునే అనర్హత వేటువేసినట్లు తెలిపారు. ఒకవేళ అభిషేక్‌మనుసింఘ్వికాకుండా సోనియా గాంధీ పోటీచేసి ఉంటే మీరు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడతారా అన్న ప్రశ్నపై రాణా స్పందిస్తూ అప్పటిపరిస్థితి వేరుగా ఉండేదన్నారు. క్రాస్‌ఓటింగ్ జరగడంతో బిజెపి హిమాచల్‌లోని ఏకైక రాజ్యసభ స్థానాన్ని గెలిచింది. హర్షమహాజన్ ఈస్థానం నుంచి సింఘ్వీని ఓడించారు. అంతేకాకుండా దీనితో రాష్ట్ర అసెంబ్లీలో అవిశ్వాసం ప్రతిపాదనను కూడా తెరపైకి బిజెపి తెచ్చింది. రెబెల్ ఎమ్మెల్యే ఇందర్‌దత్ లఖన్‌పాల్‌మాట్లాడుతూ రెబెల్స్‌ను పార్టీ ద్రోహులుగా చెపుతున్నారని, మా ఆంతరాత్మకు అనుగుణంగా మేం వెళుతున్నామని అది మావ్యక్తిగత నిర్ణయమని చెపుతున్నారు. ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సిగ్ సుఖు మాట్లాడుతూ రెబెల్స్ సమస్య తాత్కాలికమేనని, పరిస్థితులు మారేందుకు సమన్వయకమిటీ ఏర్పాటవుతోందని, లోక్‌సభ ఎన్నికల్లో మరింత శక్తివంతంగా మారతామని ధీమా వ్యక్తం చేసారు.

# అరెస్టు ఎప్పుడు జరగాలో నిందితులే నిర్ణయిస్తున్నారు

## బెంగాల్ సర్కారుపై ప్రధాని మోడీ విమర్శలు

**కోల్‌కతా, మార్చి 2:** త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న వేళ ప్రధాని నరేంద్రమోడీ ప్రచారాన్ని ముమ్మరం చేస్తూ ఆయా రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. పశ్చిమబెంగాల్‌లోని నదియా జిల్లా కృష్ణానగర్‌లో జరిగిన ర్యాలీలో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మమతాబెనర్జీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 'బిజోయ్ సంకల్ప సభ'కు భారీ సంఖ్యలో వచ్చిన ప్రజలను చూసి మోడీ హర్షం వ్యక్తం చేశారు. ఈ అభిమానాన్ని చూసి లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌డిఎ 400లకుపైగా సీట్లు గెలుచుకుంటుందనే ఆత్మవిశ్వాసం మరింత బలపడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పనితీరు బెంగాల్ ప్రజలు నిరాశకు గురవుతున్నారన్నారు. దౌర్జన్యాలు, రాజవంశ రాజకీయాలు, ద్రోహాలకు టిఎంసి పర్యాయపదమని ఆరోపించారు.

సందేశ్‌ఖాలీ అంశాన్ని ప్రధాని మోడీ లేవనెత్తారు. వేధింపులకు గురైన తల్లులు, సోదరీమణులు న్యాయం కోసం పోరాడుతుండగా.. వారికి అండగా ఉండాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నిందితుల పక్షాన నిలబడుతోందని ఆరోపించారు. బాధితుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు అరెస్టు జరగాలో నేరగాళ్లే నిర్ణయించుకునేంతగా పరిస్థితి మారిందని విమర్శించారు.

**టిఎంసి అంటేనే అవినీతి..** పశ్చిమబెంగాల్‌లో మొత్తం 42 సీట్లతో బిజెపి విజయం సాధించాలనే లక్ష్యంతో టిఎంసిని ప్రధాని మోడీ టార్గెట్ చేశారు. ఆయన శనివారం కృష్ణానగర్‌లో ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు.



'టిఎంసి అంటేనే అవినీతి. ఇక్కడికి వచ్చిన ప్రజలు ఇచ్చిన విశ్వాసంతో చెబుతున్నా.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్డీయే సర్కార్ 400 స్థానాల్లో విజయం సాధిస్తుంది. టిఎంసి అంటే దౌర్జన్యాలు, కుటుంబ రాజకీయం, ద్రోహానికి ప్రతిరూపం. బెంగాల్ ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన పట్ల విసుగుచెందారు. టిఎంసి నేతలు సందేశ్‌ఖాలీ మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడ్డారని అన్నారు. సందేశ్‌ఖాలీ మహిళల విషయాన్ని ప్రస్తావిస్తూ టిఎంసి నేతలు సందేశ్‌ఖాలీ మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడ్డారని అన్నారు. బాధలో ఉన్న తల్లులు, సోదరీమణులకు మద్దతు ఇవ్వాల్సింది పోయి టిఎంసి ప్రభుత్వం నిందితుల పక్షాన నిలబడుతోందని మోడీ విమర్శించారు. న్యాయం కోసం సందేశ్‌ఖాలలీ మహిళలు ఎంత వేడుకుంటున్నా, నిరసనలు తెలిపినా టిఎంసి ప్రభుత్వం మాత్రం వినిపించుకోలేదని మోడీ మండిపడ్డారు.


# అబుదాబిలోని హిందూ మందిర్‌లో నిబంధనలు కఠినం

## డ్రెస్‌కోడ్ తప్పనిసరి..

**అబుదాబి, మార్చి 2:** భారత్ ప్రధానమంత్రి నరేంద్రమోడీ గత నెలలో ప్రారంభించిన బోచసన్వాసి అక్షర్ పురుషోత్తం స్వామినారాయణ్ మందిరంలో డ్రెస్‌కోడ్ వార్తల్లో నిలిచింది. ఈ నెల ఒకటో తేదీ నుంచి ఇక్కడ ప్రజలు దర్శనాలకు అనుమతిచ్చిన నేపథ్యంలో నియమనిబంధనలు, భక్తుల డ్రెస్‌కోడ్‌కు సంబంధించిన నియమాలు, మార్గదర్శకాలను జారీ చేసింది. ముఖ్యంగా క్యాప్స్, టీషర్ట్స్, అభ్యంతరకరమైన దుస్తులకు అనుమతి ఉండదు.

**డ్రెస్‌కోడ్, ఇతర నిబంధనలు:**

అబుదాబి మందిర్ ట్విట్టర్(ఎక్స్)లో షేర్ చేసిన వివరాల ప్రకారం ప్రతి మంగళవారం - శనివారం ఉదయం 9 నుంచి రాత్రి 8 గంటల వరకు భక్తుల సందర్శనార్థం ఈ మందిర్ తెరిచి ఉంటుంది. సోమవారం మాత్రం ఆలయాన్ని మూసివేస్తారు. ముస్లిం దేశంలో అబుదాబిలో తొలి హిందూ దేవాలయం బాప్స్‌లో డ్రెస్‌కోడ్, మార్గదర్శకాల విషయంలో కఠినంగా వ్యవహరించనున్నారు. ఆలయ నిబంధనల ప్రకారం.. మెడ, మోచే తులు, మడమల వరకూ కప్పి ఉంచేలా దుస్తులు ధరించాలి. టైట్‌గా ఉన్న



దుస్తులు, స్లీవ్‌లెస్, షార్ట్స్‌కు అనుమతించరు. శబ్దాలు చేసే ఉపకరణాలనూ ఆలయంలోకి అనుమతించరు. బయటి ఆహారాన్ని ఆలయంలోకి తీసుకురా కూడదు. పెంపుడు జంతువులకు కూడా ఆలయం లోకి ప్రవేశం నిషిద్ధం. అంతేకాదు.. దేవాలయం పరిసరాల్లో డ్రోన్స్ వినియోగంపై కూడా నిషేధం విధించారు.

**ఫొటోలకు అనుమతి ఉందా?:**

వ్యక్తిగత అవసరాల కోసమే ఫొటోలు తీసుకోవచ్చు. ఎవరైనా వాణిజ్య అవసరాల నిమిత్తం విడియోను రికార్డ్ చేయాలనుకుంటే, వారు తప్పనిసరిగా అధికారుల అనుమతి తీసుకోవాలి. ఆలయంలో ఆధ్యాత్మిక, ప్రశాంత వాతావరణానికి ఎటువంటి ఇబ్బందిరాకుండా భక్తులు నియమాలను పాటించి సహకరించాలని ఆలయ అధికారులు కోరారు. కాగా రూ.700 కోట్ల వ్యయంతో 27 ఎకరాల్లో బాప్స్ సంస్థ ఆధ్వర్యంలో అబూ మారేఖ్ ప్రాంతంలో ఆలయ నిర్మాణంజరిగింది. శిల్పకళ ఉట్టిపడేలా నిర్మించిన ఈ ఆలయంలో ఒకేసారి 5 వేల మంది ప్రార్థనలు చేసేలా ఏర్పాట్లు చేసిన సంగతి తెలిసిందే.

# నాలుగు కేసుల్లో పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌కు తాత్కాలిక బెయిల్

**లాహోర్, మార్చి 2:** వివిధ కేసుల్లో ప్రస్తుతం జైలుశిక్ష అనుభవిస్తున్న మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు నాలుగు కేసుల్లో తాత్కాలిక బెయిల్‌ను స్థానిక కోర్టు మంజూరుచేసింది. గత ఏడాది మేనెల 9వ తేదీ నాటి హింసాత్మక సంఘటనలకు సంబంధించి నమోదయిన ఈకేసుల్లో పాక్‌ప్రధానికి ఊరట లభిస్తోంది. 71 ఏళ్ల పాకిస్థాన్ పిటిఐ అధినేత ప్రస్తుతం రావల్పిండిలోని అత్యంతభద్రతమధ్య ఆది యాలా జైలులో



ఉన్నారు. ఆయనపై సుమారు 171 కేసుల వరకూ నమోదయిన సంగతి తెలిసిందే. గత ఏడాది పిటిఐ కార్యకర్తలు, ఇమ్రాన్ మద్దతుదారులు జిన్నాహౌస్‌తోపాటు మియాన్‌వాలి ఎయిర్‌బేస్, ఫైసలాబాద్‌లోని ఐఎస్ఐ భవనం వంటివి ఉన్నాయి. ఈకేసులకు సంబంధించి పాకిస్థాన్‌లోని యాంటి టెర్రరిజమ్ కోర్టు న్యాయమూర్తి అర్షద్ జావేద్ ఇమ్రాన్‌కు తాత్కాలిక బెయిల్ ఇస్తున్న అంశాన్ని ధృవీకరించారు. జమన్‌పార్క్ బయట పోలీసులపై దాడులు, పటిఐ కార్యకర్త జిల్లేషా హత్య, పాకిస్థాన్ పిఎంఎల్ఎన్ ఆఫీస్ దగ్ధం కల్మా చౌక్‌లోని ఒక కంటైనర్ దగ్ధం కేసుల్లో ఆయనకు బెయిల్‌మంజూరుచేసింద.ఇ అంతేకాకుండా ఈకేసుల్లో పూచీకత్తుకింద ఐదుల క్షల పాకిస్తానీ రూపాయలు జమచేయాల్సి ఉంటుంది. మరో ఎటిసి కోర్టు న్యాయమూర్తి నవీద్ ఇక్బాల్ మాజీ ప్రధానికి ఇప్పటికే మూడుకేసుల్లో మంజూరు చేసిన తాత్కాలిక బెయిల్‌ను ఈనెల 7వ తేదీ వరకూ పొడిగించారు.

# మేనిఫెస్టో రూపకల్పనపై కాంగ్రెస్ కసరత్తు

## ఎంఎస్పీ, ఖాళీల భర్తీ, కులగణనలే కీలకం

**న్యూఢిల్లీ, మార్చి 2:** సార్వత్రిక ఎన్నికలకోసం కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి మేనిఫెస్టో సిద్ధం చేస్తోంది. వీటిలో రైతాంగానికి అత్యవసరమైన కనీసమద్దతుధరకు చట్టబద్ధత కల్పించడం, దేశవ్యాప్తంగా కులగణన కొనసాగించడంతోపాటు ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను యుద్ధప్రాతిపదికన భర్తీచేస్తామని ప్రకటించింది. మానిఫెస్టె కమిటీ ఛైర్మన్ మాజీ ఆర్థిక మంత్రి పి.చిదంబరం ఇందుకు సంబంధించి నాల్గవ తేదీ ముసాయిదాపై చర్చలు జరపనున్నారు.



సత్వరమే ఖరారుచేసి ప్రకటించేందుకు నిరణయించారు. మేనిఫెస్టోముఖ్యంగా పాంచ్‌న్యాయ్ లేదా ఐదు న్యాయానికి ఐదు పిల్లర్లు అన్న సూత్రంపైనే ఫోకస్‌పెడుతోంది. గడచిన రెండు నెలలుగా దేశంలో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న న్యాయ్‌జోడోయాత్రపరంగా వస్తున్న సమస్యలను కూడా పరిగణనలోనికి తీసుకుని ఆవిధంగా జనాకర్షక మేనిఫెస్టోనురూపొందిస్తోంది. తాము పండించిన పంటకు కనీసమద్దతుధరను ప్రకటించి చట్టరూపంలో తమకు హామీ ఇవ్వాలని రైతాంగం గడచిన కొంతకాలంగా నిరవధిక ఆందోళనచేపట్టిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీకూడా ఇందుకోసం తగిన ప్రాధాన్యత నిస్తోంది. రైతు రుణమాఫీ వంటి అంశాలతో పాటు మంచినీరు, విద్యుత్, ఆరోగ్యం రంగాలకు సంబంధించిన అంశాలపైనే ఎక్కువ ఫోకస్ పెట్టింది. నిరుద్యోగనిర్మూలనదిశగా అజెండాలో ప్రస్తుతం ప్రభుత్వ ఖాళీల భర్తీని ప్రకటించనున్నది. ఇక పేదకు కార్పొరేట్ వైద్యం అందించేదిశగా ప్రస్తుత మోడీ సర్కారు అందిస్తున్న ఆయుష్మాన్‌భారత్ కంటేమరింత ఎక్కువ మొత్తంతో కూడిన ఆరోగ్యశ్రీని అమలుచేసే లక్ష్యంతో ఉన్నట్లు తెలుస్తోంది.

# పక్షంరోజుల్లోనే లోక్‌సభకు ఎన్నికల నోటిఫికేషన్

**న్యూఢిల్లీ, మార్చి 2:** లోక్‌సభకు సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ రానున్న పదిహేను 20 రోజుల్లోనే రానున్నాయి. సీనియర్ అధికారులుప్రస్తుతం అన్ని రాష్ట్రాలపర్యటనల్లో ఉన్నారు. చీఫ్ ఎలక్టోరల్ అధికారులతో సంప్రదింపులు, కసరత్తులు, సన్నద్ధత ప్రణాళికలను అధ్యయనం చేస్తున్నారు. జమ్ముకాశ్మీర్ సిఇఒ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికలకు 15 లేదా 20 రోజుల్లోనే నోటిఫికేషన్ వెలువరిస్తుందని, అనంతనాగ్, కుల్గామ్, షోపియన్ జిల్లాల్లో జిల్లా అధికారులతో చర్చలుజరిపినట్లు తెలిపారు. పారదర్శకంగాను, స్వేచ్ఛగా, నిష్పాక్షిక వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కాశ్మీర్‌లోభద్రతా పరిస్థితుల దృష్ట్యా అదనపు బలగాలను మోహరింపచేయాలని ఎన్నికల సంఘానికి నివేదికలు ఇచ్చినట్లు జమ్ముకాశ్మీర్ సిఇఒ వెల్లడించారు.




మొత్తం 97 కోట్లమంది ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, గత ఫిబ్రవరిలోనే భారీ ఎత్తున ప్రత్యేక ఓటర్ రివిజన్ కార్యక్రమం పూర్తిచేసినటు సిఇఒ వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికలతోపాటు కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్‌లలో ఏకకాలంలో లోక్‌సభతో పాటు అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్నాయి.



# ముంబై పేలుళ్ల కీలక సూత్రధారి మృతి

**ఇస్లామాబాద్, మార్చి 2:** 26/11 ముంబై బాంబు పేలుళ్ల కీలక సూత్రధారి, లష్కరే తోయిబా (ఎల్ఇటి) సీనియర్ కమాండర్ జామ్ ఛీమా గుండెపోటుతో మృతి చెందినట్లు సమాచారం. పాకిస్థాన్‌లోని ఫైసలాబాద్ నగరంలో ప్రాణాలు కోల్పోయినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. మల్కాన్‌వాలాలో అజామ్‌కు అంత్యక్రియలు నిర్వహించినట్లు తెలిసింది. కేవలం 26/11 పేలుళ్ల ఘటన మాత్రమే కాకుండా ఇతర బాంబు పేలుళ్లకు అజామ్ సూత్రధారి. 2006లో ముంబై రైళ్లలో జరిగిన బాంబు పేలుడు వెనుక అతని హస్తం ఉంది. నాటి ఘటనలో 188 మంది ప్రాణాలు కోల్పోయారు. 800ల మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే లష్కరే తోయిబా ముఠాకు చెందిన 10 మంది ఉగ్రవాదులు నవంబరు 26, 2008న ముంబైలో మారణహోమానికి పాల్పడ్డారు. కొలాబా సముద్ర తీరం నుంచి ముంబైలోకి ప్రవేశించారు. బృందాలుగా విడిపోయి అనేక చోట్ల విచక్షణారహితంగా కాల్పులు జరిపారు.

దాదాపు 60 గంటల పాటు సాగిన ఆ మారణహోమంలో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఆరుగురు అమెరికన్లు కూడా ఉన్నారు. అజామ్ ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చాడని అమెరికా నిఘా వర్గాలు వెల్లడించాయి. దాంతో అతని పేరును మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ జాబితాలో చేర్చింది.

# బిజెడికి షాక్.. రాజీనామా చేసిన సీనియర్ ఎమ్మెల్యే

**భువనేశ్వర్, మార్చి 2:** పార్లమెంట్ ఎన్నికలు, ఒడిశాలో అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరగనున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బిజూ జనతా దళ్ (బిజెడి) నేతలు ఆ పార్టీకి షాక్ ఇస్తున్నారు. తాజాగా ఐదుసార్లు ఎమ్మెల్యే అయిన అరబింద ధాలి శనివారం అధికార బిజెడి పార్టీకి రాజీనామా చేశారు. ఆయన బిజెపి చేరనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అరబింద ధాలి కోరాధా జిల్లాలోని జయదేవ్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్నారు. ధాలి తన రాజీనామా పత్రాన్ని బిజెడి అధ్యక్షుడు, సిఎం నవీన్ పట్నాయక్‌కు ఇ-మెయిల్ ద్వారా పంపారు. అయితే ఆయన రాజీనామా చేయడానికి గల కారణాలను వెల్లడించలేదు. ధాలి మొదటిసారి 1992లో బిజెపి టిక్కెట్‌పై మల్కాన్‌గిరి ఉప ఎన్నికలో ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం రెండు పర్యాయాలు ఆ స్థానంలోనే ధాలి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. తర్వాత ధాలి బిజెడిలో చేరాయి. 2009లో ఆయన జయదేవ్



నియోజకవర్గంలో విజయం సాధించారు. గత 2019లో కూడా ఇదే నియోజకవర్గంలో బిజెడి టిక్కెట్‌పై ఎమ్మెల్యేగా గెలుపొందారు. నవీన్ పట్నాయక్ కేబినెట్‌లో ధాలి ట్రాన్స్‌పోర్టు మంత్రిగా పనిచేశారు. గత నెల బిజెడి నుంచి బహిష్కరణకు గురైన ఇద్దరు ఎమ్మెల్యేలు పాణిగ్రాహి, ప్రశాంత్ జగదేవ్ ప్రతిపక్ష బిజెపిలో చేరారు. మాజీ రాష్ట్ర మంత్రి దేబాసిస్ నాయక్ సైతం ఇటీవల బిజెడి నుంచి పార్టీ మారారు. ఒడిశాలో పార్లమెంట్ ఎన్నికలతో పాటు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నేతల రాజీనామాలు బిజెడికి తలనొప్పిగా మారింది.

# జార్ఖండ్‌లో స్పెయిన్ యువతిపై గ్యాంగ్‌రేప్

**రాంచీ, మార్చి 2:** భర్తతో కలిసి జార్ఖండ్ పర్యటనకు వచ్చిన స్పెయిన్ దేశానికి చెందిన యువతిపై దారుణం జరిగింది. దుమ్కాలో 10 మంది దుండగులు కలిసి అర్ధరాత్రి యువతిపై గ్యాంగ్‌రేప్‌కు పాల్పడ్డారు. ఈ ఘటనలో ఇప్పటికే ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు కోసం ప్రత్యేక దర్యాప్తు బృందంను ఏర్పాటు చేశారు. అదుపులోకి తీసుకున్న నిందితులను ప్రశ్నిస్తున్నట్లు దుమ్కా ఎస్పీ తెలిపారు. టూరిస్టు వీసా మీద భారత్ వచ్చిన స్పానిష్ జంట మోటార్ బైక్‌పై దుమ్కాలో పర్యటిస్తూ పలు ప్రదేశాలు సందర్శిస్తున్నారు. ఇక్కడి కుంజి గ్రామంలో టెంట్లు వేసుకుని విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు దుండగులు బాధితురాలిపై గ్యాంగ్‌రేప్‌కు పాల్పడ్డారు. రేప్‌కు గురైన తర్వాత యువతిని ఆసుపత్రిలో చేర్పించగా ప్రస్తుతం చికిత్స పొందుతోంది. మొత్తం ఆసియా ఖండంలో టూర్‌కు ప్లాన్ చేసిన స్పానిష్ జంట తొలుత పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లలో టూర్ పూర్తి చేసుకున్నారు.

# కాంగ్రెస్‌కు గడ్కరీ లీగల్ నోటీసు

**న్యూఢిల్లీ,మార్చి 2:** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,సీనియర్ నేత జైరామ్ రమేష్‌కు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి లీగల్ నోటీసుల పంపారు. తన ఇంటర్వ్యూను వక్రీకరిస్తూ 19 సెకన్ల వీడియోను 'ఎక్స్'లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పోస్టు చేసినందుకు ఈ లీగల్ నోటీసులు ఇచ్చారు. మూడు రోజుల్లోగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గందరగోళం, సంచలనం సృష్టించడంతోపాటు బీజేపీ నేతగా తన ప్రతిష్టను దిగజార్చే ఉద్దేశంతోనే ఈ క్లిప్‌ను షేర్ చేశారని గడ్కరి ఆరోపించాడు. ఇంటర్వ్యూలో తాను చెప్పిన అంశాలకున్న ప్రాధాన్యతను వక్రీకరించి, పార్టీలో విభేదాల సృష్టికి ప్రాధాన్యతను వక్రీకరించి తప్పు పట్టారు. గడ్కరి తరఫున ఆయన న్యాయవాది బాలేందుకు శేఖర్ ఈ నోటీసు పంపారు.

# వెయ్యి 'అమృత్ భారత్' రైళ్ల తయారీ:రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

న్యూఢిల్లీ,మార్చి 2: దాదాపు 1000 'అమృత్ భారత్' రైళ్లు తయారు చేయనున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.రానున్న కొన్నేళ్లలో భారతీయ రైల్వేదాదాపు 1000 అధునాతన 'అమృత్ భారత్ రైళ్లను తయారు చేయనున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ వెల్లడించారు. అలాగే గంటలకు గరిష్ఠంగా 250 కి.మీ. వేగంతో నడిచే రైళ్లను రూపొందించే పనిలో నిమగ్నమై ఉన్నట్లు తెలిపారు. పీటీఐ'వార్తా' సంస్థతో మాట్లాడుతూ ఈ వివరాలు చెప్పారు. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కత్తా -హావ్‌డా నగరాలను కలుపుతూ దేశంలోనే తొలిసారి నదీ గర్భంలో నిర్మించిన మెట్రో మార్గాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 6న ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. భారతీయ రైల్వే ఏటా 700 కోట్ల మందిని వారి గమ్యస్థానాలకు చేర్చుతోంది. ప్రయాణాల విషయంలో ఒకరికి రూ.100 ఖర్చవుతుండగా.. రూ.45 మాత్రమే వసూలు చేస్తున్నాం. అమృత్ భారత్ రైళ్లు.. కేవలం రూ. 454 ఖర్చుతో 1000 కి.మీ. ప్రయాణాన్ని అందిస్తాయి. అని రైల్వే మంత్రి తెలిపారు. వచ్చే ఐదేళ్లలో 'వందే భారత్' రైళ్ల ఎగుమతి ప్రారంభమవుతుందన్నారు. 'యువతలో 'వందేభారత్' బాగా ప్రాచుర్యం పొందింది. ప్రతీవారం ఓ రైలు పట్టాలెక్కుతోంది. రాబోయే కొన్నేళలలో 400 నుంచి 500 వరకు ఈ రైళ్లను తయారు చేస్తాం" అని వెల్లడించారు. కోల్‌కతా 'ఈస్ట్-వెస్ట్ కారిడార్ (మెట్రోలైన్-2)లో భాగంగా హుగ్లీ నదికి తూర్పు తీరంలో మహాకరణ్ పశ్చిమ తీరంలో హావ్ డా



మెట్రోస్టేషన్‌లు నిర్మించారు. ఈ రెండింటిని కలుపుతూ నదీ మట్టానికి 32 మీటర్లలోతుతో, 520 మీటర్ల పొడవునా మెట్రో మార్గాన్ని నిర్మించారు. ఈ మార్గం ప్రారంభంలో కోల్‌కత్తాలోని టెగోరియా స్టేషన్ నుంచి హుగ్లీ నదికి అవతలి హావ్‌డా మైదాన్ వరకు మెట్రో స్టేషన్.. దేశంలోనే అతి లోతైన భూగర్భ మెట్రో స్టేషన్‌గా గుర్తింపు పొందింది.

# నర్సింగ్ విద్యార్థిని హత్య..అమెరికాలో రాజకీయ దుమారం

**వాషింగ్టన్, మార్చి 2:** అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాజకీయం వేడెక్కుతోంది. మెక్సికోతో సరిహద్దు వివాదం అంతకంతకూ రాజుకుంటోంది. దేశంలోకి అక్రమంగా వలస వచ్చిన వ్యక్తి చేతిలో లేకెన్ రిలే (22) అనే నర్సింగ్ విద్యార్థిని ఇటీవల హత్యకు గురైంది. దీనిపై రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో ముందున్న దేశ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇటీవల టెక్సాస్‌లోని సరహద్దుకు వెళ్లిన ఆయన అక్కడ చేసిన ప్రసంగంలో అధ్యక్షుడు బైడెన్‌పై విమర్శలు గుప్పించారు. దేశంలోకి అక్రమ వలసదారుల ప్రవేశం ఎక్కువవడానికి బైడెన్ చేతగానితనమే కారణమని మండిపడ్డారు. రిలే తల్లిదండ్రులతో ట్రంప్ ఫోన్



లో మాట్లాడారు. రిలేను తాను ఎన్నటికి మరచిపోలేనని, ఆమె హత్య అంశాన్ని అధ్యక్షుడు బైడెన్ అసలే పట్టించుకోలేదన్నారు. ఇదే విషయమై రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థిత్వ రేసు నుంచి ఇప్పటికే తప్పుకున్న మరో నేత వివేక్ రామస్వామి కూడా ఘాటుగా స్పందించారు. బైడెన్ జార్జ్‌ఫ్లాయిడ్ పోలీసింగ్ యాక్ట్ బిల్లు పాస్ చేయడానికి బుదలు లేకెన్ రిలే సెక్యూర్ ద బోర్డర్ బిల్లు పాస్ చేయాల్సిందని, దీని ద్వారా అక్రమ వలసదారులను వెనక్కి పంపి పోలీసులకు భారాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు. కానీ లేకెన్ రిలే మార్నింగ్ వాక్‌కు వెళ్లినప్పుడు దుండగుడు ఆమెపై దాడి చేసి కిడ్నాప్ చేసి తీవ్రంగా గాయపరిచి హత్య చేశాడు. ఈ దారుణ ఘటన అమెరికాలో ప్రస్తుతం రాజకీయ దుమారం రేపుతోంది. ఈ యేడాది నవంబర్‌లో జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా పార్టీల అధ్యక్షఅభ్యర్థులను నిర్ణయించే ప్రైమరీ ఎలక్షన్స్ ఇప్పటికే ప్రారంభమయ్యాయి.

# చత్తీస్‌గఢ్‌లో బిజెపి నేత దారుణ హత్య

**రాయ్‌పూర్, మార్చి 2:** చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో బిజెపి నేతను గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో పొడిచి చంపారు. ఈ ఘాతుకానికి పాల్పడింది మావోయిస్టులు అయి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. జన్‌పద్ పంచాయతీ సభ్యుడైన బిజెపి నేత కట్ల తిరుపతి బీజాపూర్ జిల్లాలోని టోయనార్ గ్రామంలో ఓ పెళ్లికి హాజరైనాడు. కార్యక్రమం పూర్తి చేసుకుని తిరిగి వెళుతుండగా కొందరు వ్యక్తులు పదునైన ఆయుధంతో అతడిని పొడిచి చంపారని బీజాపూర్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జితేంద్ర యాదవ్ తెలిపారు. చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకెళ్లగా దారి మధ్యలోనే మృతి చెందాడని తెలిపారు. దుండగుల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రాష్ట్రంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో బిజెపికి చెందిన నేత హత్యకు గురవడం గత సంవత్సర కాలంలో ఇది ఏడోసారి కావడం కలకలం రేపుతోంది. గత యేడాది అసెంబ్లీ ఎన్నికల సమయంలో నారాయన్‌పూర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు రతన్‌దూబెను మాయిస్టులు హత్య చేశారు.

# పేదరికాన్ని జయించిన భారత్ అమెరికా సంస్థ నివేదిక!

**న్యూఢిల్లీ,మార్చి2:** ఏళ్లుగా భారత్ ఎదుర్కొంటున్న కఠిన పేదరికాన్ని అధిగమించిందని అమెరికాకు చెందిన ఓ నివేదిక వెల్లడించింది. ఇందుకుగాను భారత్ కృషిని అభినందిస్తూ ప్రసంశలు కురిపించింది. అమెరికన్ థింక్ ట్యాంక్ బ్రూకింగ్స్ తన తాజా నివేదిక. ఆర్థిక వేత్తలు సుర్జిత్ భల్లా, కరణ్ భాసిన్ దీనిని రూపొందించారు. భారత ప్రభుత్వ బలమైన నిర్ణయాలే ఈ విజయానికి కారణమని అందులో ఉంది. 2011-12లో 12.2% పేదరికం ఉండగా.. 2022-23 నాటికి ఆసంఖ్య 2 శాతానికి పడిపోయింది.

# శ్రీకాళహస్తి ఆలయంలో ఉత్సవాలు - వాహనాల ప్రాధాన్యత


ఉత్సవాల్లో స్వామిఅమ్మవార్ల గ్రామోత్సవానికి ఉపయోగించే బంగారు వాహనాలు

**శ్రీకాళహస్తి, మార్చి 2 ప్రభాతవార్త** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలంటే ఎన్నో వింతలు, ప్రతి రోజు ఓ వాహన సేవను నిర్వహిస్తారు. అయితే ఈ వాహనాలనే ఎందుకు వాడుతున్నారన్నది దేవస్థానం నిర్వాహాకులు వివరిస్తూ వాహన మండపం వద్ద సమాచారం అందిస్తే బాగుంటుంది. ప్రతి రోజూ ఏదో వాహనంపై స్వామి అమ్మవార్లు వస్తారు. దర్శించుకుంటున్నామనే భావనేతప్ప ఈ వాహనంపై స్వామి అమ్మవార్లు ఎందుకు వస్తున్నారనే విషయం పలువురికి తెలియదు. అయితే స్థానిక ఆర్చకుల కథనం మేరకు వాహనాలకు సంబంధించిన సమాచారం ఇలా ఉంది. దేవతల్ని త్రిపురాసురుడనే రాక్షసుడు ఇక్కట్లు పెడుతున్నట్లు చెబుతున్నారు. వారి తపస్సులకు భంగం కల్గిస్తూ ఆధ్మాతిక కార్యక్రమాలను జరగనివ్వకుండా ఇబ్బందులు పెడుతుంటే ఆతన్ని సంహరించే శక్తి ఒక్క శివునికే ఉందని భావించిన ఋషులు దేవ దేవుని వేడుకున్నట్లు స్థలపురాణంలో పేర్కొన్నారు. మహాశివరాత్రి పది రోజులు ఒక్కొక్కరోజుకు ఒక్కొక్క ప్రధాన్యత ఉంది.

**దేవరాత్రి:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో మొదటి రాత్రిని దేవరాత్రి అంటారు. త్రిపురాసురుని సంహరించుటకు సముద్రంలో అమృతమథనం కోసం దేవతలందరూ సమావేశమై తమను త్రిపురాసురుని బాధనుంచి కాపాడేది ఒక్క కైలాసనాథుడే అని చర్చించుకోవటాన్ని దేవరాత్రి అంటారు. హాలాహాలాన్ని ముక్కంటీశుడు భక్షించి దేవతలకు అమృతం పంచిన రాత్రి అని కూడా అంటారు. దేవతలందరూ సమావేశమై నిర్ణయించుకోవటానికి దేవరాత్రి అంటారు. అంటే శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో మొదటి రోజు ధ్వజారోహణం సందర్భంగా స్వామిని దేవతలు వేడుకోవటాన్ని వివరిస్తారు. ఆ రోజు స్వామి వారు వెండిపల్లకిలో దర్శన మిస్తారు.

**భూత రాత్రి:** త్రిపురాసురుడు ఒక్క దేవతల్నే కాకుండా అన్ని వర్గాల వారిని వేధిస్తూ అల్లకల్లోలం సృష్టించటంతో ప్రకృతి ఆతని బారి నుంచి ఎలా బయటపడాలనే యోచన చేస్తున్నట్లు చెబుతారు. రెండవ రాత్రిని భూత రాత్రి అంటారు. భూతాలందరూ సమావేశమై తమ ఆరాధ్యదైవంమైన ముక్కంటీశుని ప్రార్థించటాని ్ని భూత రాత్రి అంటారు. భోళాశంకరుడు భూతనాదుడంటారు. కాబట్టి తమ నాధుని వేడుకునే రాత్రిని భూత రాత్రి అంటారు. శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజు భూత నాధుడు 'భూతకీ వాహనం'పై దర్శన మిస్తాడు

**మూడవ రాత్రి గాంధర్వ రాత్రి:** శివునికోసం ఘోర తపమాచరించి వరాలు పొందిన రావణాసురుడు సామవేదానికి అధిపతి అంటారు. గంధర్వులందరూ సమావేశమై తమను త్రిపురాసురుని బారి నుంచి రక్షించాలని వేడుకునేందుకు తీర్మానించినట్లు చెబుతారు. ఈ సందర్భంగా రావణాసురుని దౌత్యంతో మూగజీవాలకు మోక్షమిచ్చిన ముక్కంటీశుని వేడుకోవటం అని అర్థం. ఈ రాత్రి ని గాంధర్వ రాత్రి అంటారు. అందుకు ఆ రోజు స్వామి 'రావణాసుర వాహనం'పై దర్శన మిస్తాడు.

**నాల్గవ రాత్రి నాగ రాత్రి:** నాల్గవ రాత్రిని నాగరా త్రి అంటారు. నాగలోకంలోని నాగదేవతలందరూ సమావేశమై తమను త్రిపురాసురుడనే రాక్షసుని బారి నుంచి తప్పించాలంటూ తీర్మానం చేయటాన్ని నాగరాత్రి అంటారు. పాములను హారాలుగా ధరించిన పరమేశ్వరుని వేడుకునేందుకు సమావేశం కావటాన్ని నాట్యాలకు ప్రతీతిగా చెబుతారు. ఆ రోజు రాత్రి అర్థనారీశ్వరుడు 'శేషవాహనంపై' దర స్శనమిస్తాడు.

**ఐదవ రాత్రి శివరాత్రి:** అన్ని వర్గాలు, సంస్థల అభ్యర్థన మేరకు సాగరమథనంలో మొదట వచ్చిన హాలా హాలాన్ని తాను మింగి పార్వతి దేవి ఒడిలో రెప్పకాలం పాటు విశ్రయించి నిద్రలేచిన సందర్భంగా శివయ్య మరణాన్ని జయించాడంటూ అన్ని వర్గాలు ఆనందోత్సా హాలతో సంబరాలు జరుపుకుంటారు. ధర్మస్వరూపుడు నంది. కాబట్టి నంది వాహనంపై కైలాసనాథుడు దర్శనమిస్తాడు. 'నంది సేవ' అంటారు. ఐదవ రాత్రి అర్థరాత్రి దాటిన తరువాత నందివాహనంపై శ్మశానాధీశుని దర్శించుకోవటం ఎంతో శ్రేష్టమని స్థల పురాణం చెబుతోంది.

**ఆరవ రాత్రి అనందరాత్రి:** దేవదానవుల సాగరమథనంలో హాలా హలాన్ని భక్షించి మేల్కొన్న సందర్భంగా ఐదవ రాత్రిని దేవదానవులు ఆనందోత్సా హాలతో నంది సేవను జరుపుకోగా మరుసటి రోజు ప్రకృతి అంతా కైలాససాధుని రథంపై ఊరేగించినట్లు చెబుతారు. అదే రథోత్సవం. 'రథస్థం –కోటి జన్మల పాపహరణం' అంటారు. త్రిపురాసురుని సంహరించిన సందర్భంగా రథంపై ఊరేగిన శివుని దర్శించుకుంటే కోటి జన్మల పాపం హరిస్తోందని ప్రతీతి. ఈ ఆనందోత్సా హాలనే రథోత్సవం తెప్పోత్సవంగా జరుపుకుంటారు.

**ఏడవ రాత్రి స్కందరాత్రి:** ఏడవ రోజు రాత్రి స్కంద రాత్రి అంటారు. త్రిపురాసురుని సంహరించిన కైలాసనాథుడు మళ్ళీ జన్మనెత్తినట్లు భావించిన ప్రకృతి అర్థనారీశ్వరుని కళ్యాణోత్సవంను నిర్వహిస్తారు. ఈ వేడుకల్ని స్కందరాత్రి అంటారు. ఆ రోజు అర్థరాత్రి దాటిన తరువాత స్వామి వారు అంబారి వాహనంలో వరుడుగా ముస్తాబై రావటం విశేషం. తనను వరించిన పార్వతీ దేవిని వివాహామాడే రాత్రినే స్కంద రాత్రి అం టారు. ఆ రోజు ' ఏనుగు వాహనంపై' స్వామి వారు దర స్శన మిస్తారు.

**ఎనిమిదవ రాత్రి ఆనందరాత్రి:**
ఎనిమిదవ రాత్రిని ఆనందరాత్రి అంటారు. త్రిపురాసురుని సంహరించిన తరువాత స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం తరువాత అందరు ఆనందంగా ఉండటాన్ని ఆనందరాత్రి అంటారు ఆ రోజు రాత్రి దేవదానవ, ప్రకృతి ఆనందంతో పరవశించి పోతూ నృత్యాలు చేసినట్లుచెబుతారు.

**రుషి రాత్రి:** తొమ్మిదవ రాత్రిని రుషి రాత్రి అంటారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంక్రాంతి సందర్భంగా స్వామి అమ్మవార్లు కైలాసగిరుల్లోని ముక్కోటి దేవతలకు ఆహ్వానిస్తారు. ఈ నేపథ్యంలో దేవతలతో పాటు రుషులు కూడా హాజరౌతారు. త్రిపురాసురుని సంహారం, అనందోత్సా హాల ఉత్సవాల అనంతరం ఎవరి విడిదికి వారిని చేర్చటాన్ని రుషి రాత్రి అ ంటారు. దీనినే గిరి ప్రదక్షిణం అని అంటారు ఆ రోజు రాత్రి స్వామి అశ్వవాహనంపై దర్శనమిస్తారు.

**పల్లకి రాత్రి:** బ్రహ్మోత్సవాలు పూర్తి అయిన తరువాత చివరి రోజు పల్లకి సేవను నిర్వహిస్తారు. దీనిని పల్లకి రాత్రి అంటారు స్వామి అమ్మవార్లు పట్టణ ప్రజలకు పల్లకిల్లో దర్శనమిస్తారు. ఉత్సవాలు ప్రశాంతంగా పూర్తి చేసిన సందర్భంగా చివరగా స్వామి అమ్మవార్లను వధూవరులుగా పల్లకిల్లో దర్శనం చేసుకుంటారు. ఇలా ఒక్కొక్క రోజు ఉత్సవాలకు వాహనాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. అధికారులు పరిశీలించి ప్రాధాన్య క్రమంలో వాహన సేవకు సంబంధించి ప్రజలకు వివరిస్తే బాగుంటుందనే అభిప్రాయం ఉంది.

# స్త్రీ,శిశు సంక్షేమంలో ప్రభుత్వం పూర్తి శ్రద్ధ



## - గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మహిళలదే కీలక భాగస్వామ్యం
## - పిల్లల పౌష్టికాహారం కోసం
## సుమారు రూ.2000కోట్లు వ్యయం: సిఎం జగన్

**విజయవాడ, మార్చి2, పభాతవార్తప్రతినిధి:** స్త్రీ శిశు సంక్షేమాన్ని రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యతంశంగా తీసుకుని పలు పథకాలు అమలు చేస్తున్నట్లు సీఎం జగన్ తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మహిళల పాత్ర కీలకమైందన్నారు. వ్యవసాయం, పాడితో సహా పలు రంగాల్లో స్త్రీల భాగస్వామ్యం అధికంగా ఉందన్నారు. వారికి అన్ని విధాలుగా అండగా నిలవాలన్నదే ఏపీ ప్రభుత్వం స్థిర నిశ్చయం అన్నారు. స్త్రీల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వారికి పౌష్టికాహారాన్ని అందిస్తునట్లు స్పష్టం చేసారు. శిశు మరణాల నియంత్రణకు క్రియాశీలకంగా చర్యలు అమలవుతున్నాయన్నారు. గ్రామీణ స్త్రీల ఆరోగ్య సంరక్షణ, వారి పౌష్టికాహారం అందించే విషయంలో నిర్దేశిత ప్రణాళిక అమలు కావాలన్నారు, వివిధ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు నేరుగా వివరించే క్రమంలో స్త్రీ, శిశు సంక్షేమంపై సీఎం జగన్ నేరుగా సమాచార సందేశం పంపించారు. ఈ సందర్భంగా ఆయన స్త్రీ, శిశు సంక్షేమశాఖాధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసారు. స్త్రీ, శిశు సంక్షేమ విషయంలో ప్రత్యేక దృష్టిపెట్టినట్లు తెలిపాను. ఈ అంశంలో ప్రత్యే క శ్రద్ధ వహించాలని అధికారులకు క్రియాశీలకాదేశాలు జారీ చేసారు. అంగన్‌వాడీల్లో నాడు, నేడు ద్వారా సమగ్రాభివృద్ధి చేయాలన్నారు. పాఠశాల విద్యాశాఖతో కలిసి స్త్రీ, శిశు సంక్షేమ శాఖలు సమన్వయం కావాలన్నారు. పిల్లలకు అందించే ఆహారం విషయంలో ఎటువంటి లోటుపాట్లు జరిగినా, నిర్దేశిత సమయంలో వారికి అందించకున్నా తీవ్రంగా పరిగణిస్తామని స్పష్టం చేసారుప్రతి రోజు నిర్దేశించుకున్న ప్రమాణాల ప్రకారం ఆహారం అందుతుందా అనే అంశంపై నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికారులకు తెలిపారు. గుడ్ల పంపిణీని కుడా ప్రత్యేక యాప్ ద్వారా పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ఫ్రిడ్జిని ఏర్పాటు చేయాలన్నారు.. సుస్థిర ప్రగతి లక్ష్యాల్లో రా ష్ట్రం దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. గతంలో పిల్లల ఆహారం కోసం రూ.500 కోట్లు వ్యయం చేసేవారన్నారు. ఇప్పుడు తమ ప్రభుత్వం నెలకు సుమారుగా రూ.2000కోట్లు వరకు వ్యయం చేస్తుందన్నారు. విద్యా. వైద్యం, వ్యవసాయంతో పాటుగా స్త్రీ, శిశు సంక్షేమ విషయంలో ప్రభుత్వం పూర్తి శ్రద్ధను పెడుతుందన్నారు. పూర్వ ప్రాథమిక స్థాయి నుంచే పిల్లలకు ఇంగ్లీషుపై అవగాహన కల్పించడానికి ఫౌండేషన్, శాటిలైట్ స్కూల్స్ తీసుకుని వచ్చినట్లు తెలిపారు. శిశువులు, తల్లులు, చిన్నారులకు పోషకాహారాన్ని అందించే దిశలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ్, పోషణ్ ప్లస్ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. వీటి ద్వారా అందించే ఆహారం తల్లుల్లోను, పిల్లల్లోను మంచి పోషక విలువలను అందించే దిశలో ఉండాలన్నారు. అంగన్‌వాడీల్లో పిల్లలకు ఇచ్చే ఆహారంలో నాణ్యత, పౌష్టికతల విషయంలో కచ్చితంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశించారు. వీటిని నూతనంగా అందుబాటులోకి వచ్చిన సూపర్‌వైజరులు నిరంతరం పర్యవేక్షించి, ఎప్పటికప్పుడు నివేదికలు ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆహారపంపిణీపై నాణ్యత, పౌష్టికతలపై కేంద్ర ప్రభుత్వ సంస్థతో థర్డ్ పార్టీ పర్యవేక్షణ తప్పని సరిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమాలు సక్రమంగా అమలవుతుంది, లేనిది తెలుసుకోవడానికి ప్రత్యేక యాప్‌లను రూపకల్పనచేయాలన్నారు. తద్వారా సుస్థిర ప్రగతి లక్ష్యాలనుసాధించవచ్చని అధికారులు గుర్తించాలన్నారు. అంగన్ వాడీల్లో టాయిలెట్ల పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. సొంత భవనాల్లోనే కాకుండా అద్దె భవనాల్లో నడుస్తున్న అంగన్‌వాడీల్లో కుడా కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు.

అంగన్‌వాడీల పిల్లల ఆరోగ్య పరిస్థితులపై విలేజీ క్లినిక్కుల ద్వారా, ఆశా వర్కర్ల ద్వారా వైద్యాధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రామ సచివాలయంలోని సంక్షేమ సహయక కార్యదర్శి అంగన్‌వాడీల పర్యవేక్షణలో భాగస్వాములు కావాలన్నారు.

శారీరకంగా బలహీనంగా ఉన్న పిల్లలకు వైద్య సహయమే కాకుండా, ఆ పిల్లకు పౌష్టికాహారం మరింత పెంచేలా తగి ఆలోచనచేయాలన్నారు. దీని వల్ల రక్తహీనత, శారీరక బలహీనతలను మొదటి దశలోనే నివారించే అవకాశం ఉంటుందన్నారు. అంగన్‌వాడీలపై సూపర్‌వైజర్ల పర్యవేక్షణ జియోట్యాగింగ్ చేయాలన్నారు. స్త్రీల్లో అధికంగా కన్పిస్తున్న రక్తహీనత సమస్యను అరికట్టాల్సి వుంది.

# రాష్ట్రస్థాయి జర్నలిస్టు యూనిటీ కప్

## - విజేతగా కడప జట్టు
## - చేతులెత్తేసిన వైజాగ్ జట్టు


గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం, మార్చి 2 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి నాయకత్వంలో జరుగుతన్న మొట్టమొదటి రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో వైజాగ్, కడప జట్టు ఫైనల్స్‌లో తలపడ్డాయి. అనంతపురంలో 1వ స్టేట్ లెవెల్ జర్నలిస్టు యూనిటీ కప్ 2024 అనంతపురం స్పోర్ట్స్ అకాడమిలో ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న వైజాగ్ జట్టు 67 పరుగులకే కుప్పకూలిందని వైజాగ్ జట్టులో నరేంద్ర 18, సంతోష్ 11, గంగాధర్ 11 పరుగులు చేశారు. కడప బౌలర్లు ప్రణయ్ 3 వికెట్లు, శేషు 2, రమణ, శివ వికెట్ తీసుకున్నారు. కడప జట్టు కేవలం 9.3 ఓవర్లలో లక్ష్యాన్ని చేదించి 8 వికెట్లతో భారీ విజయాన్ని నమోదు చేసుకొని రాష్ట్రస్థాయి జర్నలిస్టు క్రికెట్ యూనిట్ కప్ 2024 ట్రోఫిని సొంతం చేసుకుంది. కొండయ్య 23, జాన్ 18, నవీన్ 17 పరుగులు చేశారు. ఈ మ్యాచ్‌లకు అంపైర్లుగా అబ్దుల్, విజయ్, స్కోరర్‌గా అంజలిరెడ్డి వ్యవహరించారు.



# కలుషిత జలాలతో రోగాలపాలు

## గుంటూరులో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి
## సిఎం జగన్‌కు అచ్చెన్నాయుడు లేఖ

**అమరావతి, మార్చి 2, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు సురక్షిత మంచినీర అందటం లేదని, కలుషిత జలంతో డయేరియా, కలరా ప్రబలి ఆసుపత్రుల్లో ప్రజలుచేరుతున్నారని పేర్కొంటూ రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు సిఎం జగన్‌కు శనివారం లేఖ రాశారు.. యుద్ధప్రాతిపదికన మంచినీరు అందించాలని విజ్ఞప్తిచేశారు.. అంతేకాకుండా గుంటూరు నగరంలో హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీ నిదులు దారిమళ్లించటం, పారిశుద్ధ్య నిర్వహరణలో నిర్లక్ష్యంగా వ్యవహరించటం, మంచినీటి పథకాలను సక్రమంగా నిర్వహించకపోవటం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను అర్థాంతంగా నిలిపివేయటం వంటి చర్యలతో ప్రజల ఆరోగ్య పరిస్థితి గాలిలో దీపంలా మారిందని అన్నారు. ప్రజలకు మంచినీరు సరఫరా చేయలేని పరిస్థితుల్లో రాష్ట్రప్రభుత్వం ఉండటం సిగ్గుచేటు కాదా? అని పేర్కొన్నారు. లక్షలాది మంది ఆసుపత్రులపాలు అవుతూన్న ఏమీ పట్టనట్టు అధికార యంత్రాంగం వ్యవహరించటం మీ ప్రభుత్వ పాలనా వైఫల్యం కాదా? అని ప్రశ్నించారు.. మీ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో సురక్షిత నీరు అందక ప్రాణాలు కోల్పోతున్న విషయం మీకు తెలుసా? అని పేర్కొన్నారు.. ఇంతటి భయానక పరిస్థితులపై ఒక్కసారైనా స్పందించారా? అంటూ లేఖలో పేర్కొన్నారు. కలుషిత నీరు సరఫరాతో గుంటూరులో డయేరియా బారిన పడిన నలుగురు మృతిచెందారని లేఖలో వెల్లడించారు.. వందల మంది ఆసుపత్రి పాలయ్యారన్నారు. అవే కలుషిత జలాల కారణంగా కలరా మహమ్మారి గుంటూరును వణికిస్తోందని తెలిపారు. ముగ్గురికి కలరా సోకిందని, ఇంతటి ప్రమాదక పరిస్థితులు తలెత్తితే చర్యలు తీసుకోవాల్సిన మంత్రి రజనీ అసలు విషయం బయటకు రాకుండా తొక్కిపెట్టటం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం కాదా? గుంటూరు పలుచోట్ల మంచినీటి పైపులైన్లు మురుగునీటి కాల్వలను క్రాస్ చేస్తూ వెళ్తున్నాయన్నారు.



# జగన్ పాలనలో మహిళలను ట్రాక్టర్‌తో తొక్కించి చంపటం సాధారణమైంది

-తెలుగు మహిళాధ్యక్షురాలు వంగలపూడి అనిత

**అమరావతి, మార్చి 2, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి పాలనలో దళిత గిరిజన మహిళల ప్రాణాలకు నిలువనీడ లేకుండా పోయిందని, హక్కుల కోసం అడిగితే ట్రాక్టర్‌తో తొక్కిచ్చి చంపటం సర్వసాధారణంగా మారిపోయిందని తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు.. శుక్రవారం పల్నాడుజిల్లా రెంటచింతల మండలం మల్లవరంలో సామునిబాయి అనే గిరిజన మహిళను వైకాపా మద్దతుదారుడు మణికంఠ నాయక్ ట్రాక్టర్‌తో తొక్కించి చంపటం హృదయవిదారకరమని అనిత వాపోయారు.. సైకో పాలనలో దళిత, గిరిజన మహిళలపై దారుణమైన సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. 2020 ఆగస్టులో గుంటూరు జిల్లా నకిరేకల్లు మండలం శివాపురం తండాకు చెందినప మంత్రూబాయి అనే గిరిజన మహిళను వైకాపాకుచెందిన శ్రీనివాసరెడ్డి ట్రాక్టర్‌తో దాడిచేసి చంపాడని అనాననరు.. గత ఏడాది జూన్‌లో ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం, రావివారి పాలెంలో హనుమాయమ్మ అనే దళిత మహిళను కోటేశ్వరరావు అనే వైకాపా నాయకుడు ట్రాక్టర్‌తో ఇదే తరహాలో అతిదారుణంగా హత్యచేశారన్నారు. జగన్‌రెడ్డి పరిపాలనలో నోరు తెరిచి హక్కులు అడగటమే నేరమన్నట్టు వైకాపా నేతలు, కార్యకర్తలు భావిస్తున్నారని దుయ్యబట్టారు.. జగన్ పైశాచికత్వం, సైకోయిజం క్రిందిస్థాయి వైకాపా కార్యకర్తలకు కూడా సోకినట్టు ఉందన్నారు.

# గుంతకల్లు టిడిపి అభ్యర్థిగా గుమ్మనూరు జయరామ్.?

## - కర్ణాటక కాంగ్రెస్ నేత ఒత్తిడితో జయరామ్‌కు టికెట్
## - స్థానిక అభ్యర్థులు వ్యతిరేకిస్తున్నా పట్టించుకోని అధిష్ఠానం



**అనంతపురం, మార్చి 2 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా గుంతకల్లు టిడిపి రాజకీయం రాష్ట్రస్థాయిలోనే రసవత్తరంగా మారనుంది. గుంతకల్లు టిడిపి టికెట్ కోసం రెండు మూడేళ్లుగా మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకట శివుడు యాదవ్, నువ్వా నేనా అన్నరీతిలో పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారు. వారిద్దరికి తోడు హిమబిందు కూడా, పెరుమాళ్ల జీవానందరెడ్డి టిడిపి టికెట్ కోసం తీవ్రస్థాయిలో ప్రయత్నించారు. ఈ నలుగురు గుంతకల్లు తెలుగుదేశం పార్టీ టికెట్‌పై పోటీ చేసి తమ అదృష్టాన్ని పరిక్షించుకోవాలని ఉన్నారు. జితేంద్ర గౌడ్, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉంటూ నియోజకవర్గంలో గట్టి పట్టు సంపాదించారు. ఈ నేపథ్యంలో టికెట్ తమకే వస్తుందని నేతలు ఎవరికి వారు గంపెడు ఆశలు పె ట్టుకుని ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. అయితే ఎవరూ ఊహించని విధంగా కర్నూలు జిల్లా ఆలూరు స్థానం నుంచి వైసీపీ ఎమ్మెల్యేగా రాష్ట్ర క్యాబినెట్‌లో మంత్రిగా ఉన్న గుమ్మనూరు జయరామ్‌కు గుంతకల్లు టిడిపి టికెట్ ఇచ్చే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ఈ వార్తలతో గుంతకల్లు టిడిపి నాయకులు కంగు తింటున్నారు. గుమ్మనూరు జయరామ్‌కు టికెట్టు ఇస్తే తాము ససేమిరా గెలుపుకోసం ప్రయత్నించమని అంతర్గతంగా ఆక్రోశం వెల్లగక్కుతున్నారు. మంత్రి గుమ్మనూరు జయరామ్‌కు వైసీపీ తరుపున కర్నూలు లోక్ సభ సీట్‌ను ఇచ్చేందుకు వైసీపీ గతంలో నిర్ణయించింది. అయితే గుమ్మనూరు జయరామ్ మాత్రం వైసీపీ తరుపున ఆలూరు వైసీపీ టికెట్ కావాలని వైసీపీ అధిష్టాన వర్గంపై ఒత్తిడి తెచ్చారు. సర్వేల్లో ఆలూరు స్థానంలో ఓడిపోతాడనడంతో వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన విరుపాక్షిని ఆలూరు వైసీపీ సమన్వయ కర్తగా ఆ పార్టీ నిర్ణయించింది. విరుపాక్షివైపే వైసీపీ అధిష్టాన వర్గం మొగ్గుచూపుతోంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేగా పోటీ చేసి మళ్లీ అసెంబ్లీఓల అడుగు పెట్టాలన్న ఆలోచనతో తెలుగుదేశం పార్టీలోకి వచ్చేందుకు కొద్దిరోజులుగా సన్నాహాలు చేసి సఫలీకృతుడైనట్లు తెలుస్తో ంది.

# దుర్గమ్మ హుండీలు లెక్కింపు


హుండీ కౌంటింగ్‌లో సిబ్బందితో స్వయంగా పాల్గొన్న ఆలయ ఈవో

**ఇంద్రకీలాద్రి, మార్చి 2, ప్రభాత'వార్త' :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్థం బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ దంపతులు విచ్చేయగా, ఆలయ ఈవో కెఎస్ రామారావు, ఛైర్మన్ కర్నాటి రాంబాబు ఆలయ మర్యాదలతో మంగళవాయిద్యముల నడుమ పూర్ణకుంభ స్వాగతం పలికి శ్రీశ్రీశ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్థం అనంతరం వేద పండితులు ఆశీర్వచనం చేయగా అమ్మవారి చిత్రపటము, ప్రసాదము అందచేశారు. భక్తులకు బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ మంగళాశీస్సులు అందచేశారు. బెజవాడ దుర్గమ్మకు దసరా ఉత్సవాల సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకల లెక్కింపు కొనసాగుతోంది. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు, ప్రొటెక్షన్ ఫోర్సు, ఆలయ అధికారులు, బోర్డు సభ్యులు, వన్‌టౌన్ పోలీసులు సమక్షములో శనివారం దుర్గమ్మ భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా రు.4కోట్ల 65 లక్షల 65వేల 102 లు నగదుతో పాటు 848 గ్రాముల బంగారం, 11 కెజీల వెండి కానుకలరూపంలోను, 3295 యుఎస్ఎ డాలర్లు,
4.5 ఒమన్ రియాల్స్, 70 యుకె పౌండ్లు, 145 కెనడా డాలర్లు, 110 ఆస్ట్రేలియా డాలర్లు, 20 యూరో డాలర్లు,
66 సింగపూర్ డాలర్లు, 12 మలేషియా రింగెట్, 130 యుఎఈ దిర్హామ్స్, 130 కువైట్ దినార్‌లు, 35 సౌదీ రియాల్స్, 3 కతార్ రియాల్స్ హుండీల ద్వారా లభించినట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈవో కెఎస్ రామారావు వెల్లడించారు.

# భూయజమాని సంతకంతో సంబంధం లేకుండా కౌలురైతులకు సిసిఆర్ కార్డులు అందేలా చూడండి

## - టిడిపి కార్యాలయంలో ఎపి కౌలురైతుల సంఘం ప్రతినిధుల వినతి

**అమరావతి, మార్చి 2, ప్రభాతవార్త ప్రతినిధి:** భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా వాస్తవ కౌలు రైతులందరికీ సీసీఆర్‌కార్డులు ఇవ్వాలని ఎపి కౌలురైతు సంఘం విజ్ఞప్తి చేసింది.. ఈమేరకు టిడిపి కేంద్రకార్యాలయంలో పార్టీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. రానున్న టిడిపి ప్రభుత్వంలో కౌలు రైతులందరికీ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు ఇవ్వాలని, భూమిలేని ఓసీ కౌలు రైతులకు కూడా 'రైతుభరోసా' ఇవ్వాలని కోరారు. సీసీఆర్ కార్డుతో సంబంధం లేకుండా సాగు చేస్తున్న వారందరికీ ఈ క్రాపింగ్ చేయాలనే డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎపి కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం. హరిబాబు, కృష్ణాజల్లా కార్యదర్శి పి. రంగారావు, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సిహెచ్ సైదులు, గుంటూరుజిల్లా కార్యదర్శి బి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


# మేదరమెట్ల 'సిద్ధం' సభలో వైఎస్సార్సీ మేనిఫెస్టో విడుదల

## - ఎంపి విజయసాయిరెడ్డి వెల్లడి - పోస్టర్, ఆడియో ఆవిష్కరణ చేసిన ప్రజాప్రతినిధులు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** ఈనెల 10న బాపట్ల జిల్లాలోని మేదరమెట్లలో జరిగే సిద్ధం సభలో తమ పార్టీ మేనిఫెస్టో ప్రకటిస్తామని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి తెలిపారు. ఈ ఐదేళ్లలో ఏమి చేశామో, భవిష్యత్తులో ఏమి చేస్తామో అన్ని వివరిస్తామన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన అంశాలతో మేనిఫెస్టో రూపొందించి ప్రకటిస్తామన్నారు. శనివారం ఒంగోలులోని కేబీ హోటల్ సమావేశంలో సిద్ధం మహాసభ పోస్టర్ ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. తొలుత ప్రజాప్రతినిధులు, మంత్రులు పోస్టర్, క్యాంపెయిన్ సాంగ్ ఆడియో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విజయసాయిరెడ్డి మాట్లాడుతూ మేనిఫెస్టోపై కసరత్తు జరుగుతుందని ఆయన తెలిపారు. సిద్ధం సభలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి 3.30గంటలకు సభనుద్దేశించి మాట్లాడతారని అన్నారు. గత నాలుగు సంవత్సరాల పది నెలల కాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఆర్థికాభివృద్ధికి రాబోవు ఐదు సంవత్సరాల కాలంలో చేపట్టనున్న కార్యక్రమాల గురించి మేనిఫెస్టోలో పొందుపరచడం జరుగుతుందన్నారు. సరైన సమయంలో రాబోవు ఐదు సంవత్సరాల్లో మనోరంజక పాలన కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. సిద్ధం సభకు వచ్చే వారికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈసారి సభకు 15లక్షలు మంది హాజరయ్యేలా వంద ఎకరాల్లో సభా ప్రాంగణాన్ని సిద్ధం చేశామన్నారు. మరో వంద ఎకరాలు కూడా సభా ప్రాంగణానికి ఆనుకొని అందుబాటులో ఉన్నాయన్నారు. ఆరు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో 43 నియోజకవర్గాల నుంచి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సందేశాన్ని వినడానికి రానున్నారని, వారికి ఏర్పాట్లలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు ఒక్కొక్కరిని కమిటీకి అధ్యక్షులుగా నియమించి ఆయన ఆదరణలో ఆ కమిటీ పనిచేస్తుందన్నారు. సభా ఏర్పాట్లను ఎమ్మెల్సీ తలసీల రఘురాం, రవాణా శాఖకు సంబంధించిన అంశాలను మజ్జి శ్రీనివాసరావు, తదితర కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎండాకాలం కాబట్టి తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లను కూడా అందజేయడం జరుగుతుందన్నారు. 25పార్లమెంట్లలో గెలిచేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు.

# బిసిల పక్షపాతి సిఎం జగన్మోహన్‌రెడ్డి

## జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య


ఎన్ మారేష్‌ను సన్మానిస్తున్న ఆర్ కృష్ణయ్య బిసి సంఘ ప్రతినిధులు

**విజయవాడ, మార్చి 2, ప్రభాత'వార్త' :** ఆంధ్రప్రదేశ్ బిసి సంఘం ఆధ్వర్యంలో వేముల బేబీరాణి సభా అధ్యక్షతన బిసి కుల సంఘాల సమావేశం జరిగింది. జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ముఖ్య అతిథులుగా విజయవాడలో ఒక హోటల్లో జరిగిన ఈ సమావేశములో పాల్గొని బిసి సంఘ రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతూ ఏపి బిసి కమీషన్ మెంబర్‌గా నియమించబడిన డాక్టర్ ఎన్ మారేష్‌ను సన్మాన కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) వెల్లంపల్లి శ్రీనివాస్ షేక్ ఆసిఫ్ మైలవరం నియోజకవర్గ సమన్వయ కర్త శరణాల సర్నాల తిరుపతిరావు విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి పలువురి బిసి సంఘ నేతలు పాల్గొని అభినందనలు తెలిపారు. ఆ క్రమంలో ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ గడచిన 8 నెలలుగా ఆంధ్రప్రదేశ్‌లో బిసిలకు సాంఘీకంగా ఆర్థికంగా రాజకీయంగా సముచిత స్థానం కల్పిస్తున్న వ్యక్తి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బిసిల పక్షపాతి అని వైఎస్ జగన్‌కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కేశినేని నాని మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా దక్కని సంక్షేమ పథకాలు ఎస్సీ బిసి మైనార్టీ వర్గాలకు ఆంధ్రప్రదేశ్‌లో దక్కుతున్నాయని సామాన్యులను చట్టసభలకు పంపిస్తున్న వైఎస్ జగన్‌కు దక్కుతుందన్నారు.

# విద్య, ఆరోగ్య, రక్షణ ద్వారానే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

## కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** విద్య, ఆరోగ్యం రక్షణ సరిగా ఉంటే రాష్ట్ర అభివృద్ధి వేగంగా కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ అన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోని గాంధీ సెంటీనరీ హాల్‌లో శనివారం జరిగిన సామాజిక సంస్థలు, ప్రజాసంఘాలు, నిరుద్యోగ ప్రతినిధులు, విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రజలు ప్రభుత్వం నుంచి ఏం ఆశిస్తున్నారనే అంశంపై చర్చలు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యం వర్థిల్లినపుడు మాత్రమే ప్రజాసమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. మేనిఫెస్టోలో పేర్కొన విధంగా నిరుద్యోగులు న్యాయం చేస్తామని దీసాదాస్‌మున్షీ తెలిపారు. ప్రజాసంఘాలు పాలనలో భాగస్వామ్యమైతే సమాజంలోని అంతమ పౌరుడి ఆకాంక్షలు కూడా ప్రభుత్వంకు చేరుతుందని తద్వారా వారి సంక్షేమం అభివృద్ధికి అనుకూలంగా కార్యాచరణ రూపొందించేందుకు ప్రభుత్వంకు అవకాశం లభిస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వార్ రూమ్ చైర్మన్ మల్లాది పవన్, డా. రియాజ్,ప్రసన్న, హరికృష్ణా, ఎర్షాద్, డా. హరినాథ్, డా. భూమయ్య, మల్లేశం, శివానంద స్వామి, అశోక్‌రెడ్డి, సురేశ్, శ్రీనివాస్, ప్రసాద్ తదితరలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌లో చేరిన భుంలింగగౌడ్

షుగర్ కేన్ ఇండస్ట్రీ డిప్యూటీ కమిషనర్ తీగల భుంలింగ గౌడ్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామాచేసి గాంధీ భవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్‌లో శనివారం చేరగా ఆయనకు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యుడు మైనంపల్లి హనుమంతరావు, టిపిసిసి కార్యనిర్వహక అధ్యక్షుడు ఎంఎల్‌సి మహేష్‌కుమార్‌గౌడ్, మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ దుబ్బాక నియోజకవర్గ



ఇన్‌చార్జి శ్రీనివాసరెడ్డి సిద్దిపేట ఇన్‌చార్జి హరికృష్ణ లక్ష్మణ్ ప్రభాకర్ సుప్రభాతరావు రాంచందర్ వెంకటరెడ్డి అశోక్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# మోడల్ స్కూళ్లలో ప్రవేశాల దరఖాస్తు గడువు పెంపు

## 11వ తేదీ వరకు అవకాశం

## ఏప్రిల్ 7న ప్రవేశ పరీక్ష

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్‌లో 6వ తరగతిలో ప్రవేశాల కోసం నిర్వహించే ప్రవేశ పరీక్షకు దరఖాస్తు గడువును మరోసారి పెంచారు. మార్చి 3 నుంచి 11వ తేది వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఏప్రిల్ 7న పరీక్షను నిర్వహించనున్నారు. రాష్ట్రంలో ఉన్న మోడల్ స్కూల్స్‌లో 2024-25 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో ప్రవేశాలతోపాటు.. 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు గల ఖాళీ సీట్లను భర్తీ చేయడానికి ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఇప్పటికే జారీ చేశారు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారు తమ హాల్ టికెట్లను ఏప్రిల్ 1 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశమిచ్చారు. రాష్ట్రంలో ఉన్న అన్ని మోడల్ స్కూల్స్‌లో ఏప్రిల్ 7వ తేదిన ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు 6వ తరగతిలో ప్రవేశాలకోసం పరీక్షను నిర్వహిస్తుండగా.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఉన్న ఖాళీ సీట్ల కోసం పరీక్షను నిర్వహించనున్నారు.
ఓసీ విద్యార్థులకు ఫీజును రూ. 200గా నిర్ణయించగా.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీహెచ్‌సీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు రూ. 125గా నిర్ణయించారు. ఈ నెల 12 నుంచి మోడల్‌స్కూల్స్‌కి చెందిన అధికారిక వెబ్‌సైట్‌లో పూర్తి సమాచారం పొందుపర్చినట్టు పాఠశాల విద్య శాఖ జారీ చేసిన ప్రకటనలో పేర్కొంది.

## ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో

# ఉచిత కరెంటు అమలుకు ఎంఎల్ఎల్‌సి కోడ్ అడ్డు

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు పథకం ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలలో ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో తాత్కాలికంగా వాయిదా పడింది. ఈ నెల ఒకటవ తేదీ నుంచి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు పథకం అమలవ డం తెలిసిందే. ఇందులో భాగంగా శుక్రవారంనాడు రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం అమలుకు సంబంధించి విద్యుత్ శాఖ ఉద్యోగులు అన్ని ప్రాంతాలను సందర్శించి ఈ ప థకం అమలుకు అర్హులైన వారికి జీఓ కరెంటు బిల్లులు ఇచ్చారు. ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలలోనూ ఈ పథకం అమలైనా కొన్నిచోట్ల చాలా మందికి ఈ పథకం అందుబాటులోకి రాలేదు.
దీనిపై ఫిర్యాదులు రాగానే ఈ సమస్యల పరిష్కారం కోసం శనివారం నుంచి జిహెచ్‌ఎంసి పరిధిలో ఆయా ప్రాంతాల జోనల్ కమిష నర్ కార్యాలయాలు, మండలాలలో అయితే తహసీల్దార్ కార్యాలయాలలో హెల్ప్ డెస్కలను ఏర్పాటు చేస్తామని అధికారులు ప్రకటించారు. అయితే ఈలోపు ఉమ్మడి ర ంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలలో ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఉచిత కరెంటు అమలుకు సంబంధించిన హెల్ప్ డెస్స్‌ల ఏర్పాటు ఆగిపోయింది. దీంతోపాటు ఈ రెండు జిల్లాలలో జిరో కరెంటు పథకం కూడా ఎంఎల్‌సి ఎన్నికలు ముగిసే వరకు ఆగిపోయిందని విద్యుత్ విభాగం అధికారులు తెలిపారు.

## మ్యాన్‌హోల్‌లో పనిచేస్తుండగా

# ఊపిరి ఆడక ముగ్గురు కూలీలు మృతి

**హైదరాబాద్ (జియాగూడ), మార్చి 2, ప్రభాతవార్త:** మ్యాన్‌హోల్‌లో పనులు చేస్తుండగా విషవాయువులతో ఊపిరి అందక ముగ్గురు వ్యక్తులు అసువులు బాసిన సంఘటన కుల్సుంపురా పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. పురానాపూల్ నుంచి జియాగూడ కొత్తరోడ్డులో భారీ సివరేజ్ పైపులైన్ మాన్యహోల్ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. పనులు చేస్తున్న సమయంలో విషవాయువులు, గ్యాస్‌తో ఊపరిరాడక ముగ్గురు కూలీలు దుర్మరణం చెందారు. మరొకరు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. పురానాపూల్ చౌరస్తా సమీపంలోని జియాగూడ కొత్త బైపాస్‌రోడ్డుపై గల ఎస్టీపి(సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్) నుంచి కార్వాన్ మొగల్‌కానాలా వరకు జలమండలి ప్రాజెక్టు విభాగంలో ఆధ్వర్యంలో300 ఎం.ఎం భారీ సివరేజ్ నిర్మాణ పనులు చేపడుతున్నారు. కొత్త పైపులైన్ నిర్మిస్తూనే దానికి స్థానిక కాలనీల సివరేజ్ లైన్‌లకు అనుసంధానం చేస్తున్నారు. దీనికితోడు జియాగూడ కబేళా నుంచి వచ్చే వ్యర్థపదార్థాల నుంచి రక్తంనీరు వేరు చేయడానికి పనులు చేపడుతున్నారు. నాగర్‌కర్నూలు జిల్లాకు చెందిన వెంకట్ రాములు(55),కామారెడ్డి జిల్లా బిచ్కుందకు చెందిన హన్మంతు(40),వనపర్తి జిల్లాకు చెందిన శ్రీనివాస్(40)లు కలిసి సివరేజ్ పనులు చేస్తున్నారు.పైపులైన్ పొడవునా భారీ మ్యాన్‌హోల్స్ నిర్మిస్తున్నారు.అందులోకి డ్రైనేజీ నీరు చేరకుండా గొనెసంచులను తొలగించేందుకు అందులోకి దిగారు.దీంతో ఒకసారి విషవాయువులు బయటకు వచ్చి ఉక్కిరిబిక్కిరై మరణించారు.శనివారం ఉస్మానియా మార్చురీలో మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.పనులల్లో నిర్లక్ష్యం వహించిన అయ్యప్ప ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ సంస్థపై కుల్సుంపురా పోలీసులు కేసు నమోదు చేశారు.కాగా పొట్టకూటి కోసం వచ్చి ముగ్గురు కూలీలు ఆసువులు బాసారు.

# ముగిసిన జెఇఇ మెయిన్ చివరివిడత సెషన్ దరఖాస్తు గడువు

## ఏప్రిల్ 4 - 15 వరకు పరీక్షలు

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) మెయిన్ తుది విడత పరీక్షలకు సంబంధించిన దరఖాస్తు గడువు శనివారంతో ముగిసింది. దేశ వ్యాప్తంగా చివరి విడత జేఈఈ మెయిన్ ఎడిషన్ పరీక్షలకు సుమారు 12.30 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలుస్తోంది. జేఈఈ తుది విడత పరీక్షలను ఏప్రిల్ 4 నుంచి 15 వరకు నిర్వహించనున్నట్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) పేర్కొంది. జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1తో జేఈఈ మొదటి విడత సెషన్ పరీక్షలు ముగిసిన విషయం తెలిసిందే. మొదటి సెషన్ పరీక్షలు ముగిసిన అనంతరం ఫిబ్రవరి 2 నుంచే తుది విడతకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణను ప్రారంభించి.. శనివారం వరకు దరఖాస్తులను స్వీకరించారు. రెండో విడత పరీక్షలు ఏప్రిల్ 4 నుంచి 15 వరకు నిర్వహించనున్నారు. తుది విడత పరీక్షలను నిర్వహించిన అనంతరం రెండింటిలో ఉత్తమ స్కోర్‌ను పరిగణనలోకి తీసుకొని విద్యార్థులకు ర్యాంకులను కేటాయిస్తారు. తొలివిడత పరీక్షలకు దేశ వ్యాప్తంగా 12,21,615 మంది దరఖాస్తు చేసుకోగా.. పరీక్షలకు 11,70,036 మంది హాజరయ్యారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 95.80 శాతం మంది హాజరైనట్టు ఎన్‌టీఏ ప్రకటించింది. తుది విడత జేఈఈ మెయిన్ ఫలితాలను ఏప్రిల్ 20న విడుదల చేయనున్నారు.

# ఆయిల్ పామ్ గెలలకు లాభదాయక ధరలు ప్రకటించాలి

## కేంద్రానికి వ్యవసాయ మంత్రి నాగేశ్వరరావు లేఖ

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** తెలంగాణలోని ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాల కోసం వాటి గెలలకు లాభదాయకమైన ధరలు ప్రకటించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు డిమాండ్ చేశారు. టన్నుకు కనీసం 18 వేల రూపాయలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు శనివారం కేంద్రానికి రాసిన లేఖలో నూనె ఉత్పత్తి శాతం 22 శాతం ఉన్నా, కేంద్రం 19 శాతంగా నిర్ణయించడం వల్ల రైతులకు నష్టం జరుగుతోందని తెలియచేశారు. ధరలను స్థిరీకరించేందుకు ముడి పామాయిల దిగుమతిపై సుంకాలను విధించాలన్నారు. రాష్ట్రంలో 1992 నుండి ఇప్పటి వరకూ దాదాపు 2 లక్షల ఎకరాలలో పామాయిల్ సాగు చేపట్టడం జరిగిందని చెప్పారు. ఈ సాగు విస్తరణకు 14 కంపెనీలకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కలు పెంపకానికి ఇప్పటి వరకూ 42 నర్సరీలను ఏర్పాటు చేశాయన్నారు. రాష్ట్రంలో పెరిగిన పంట మార్పిడి ఆవశ్యకత దృష్ట్యా పెద్ద ఎత్తున ఈ పంట సాగును చేపట్టేందుకు నిర్ణయించినట్లు వెల్లడించారు.

# డిజిపి ఆఫీసులో మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపి మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలు డిజిపి కార్యాలయంలో శనివారం ఘనంగా జరిగాయి.
ఈ సందర్భంగా డిజిపి రవి గుప్తాతో పాటు రైల్వే అదనపు డిజి మహేష్ భగవత్, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఎండి రమేష్, ఏఐజి రమణ కుమార్ తదితరులు శ్రీపాదరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కాగా పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలోనూ శ్రీపాద రావు జయంతి వేడుకలు ఘనం గా జరిగాయి.
ఈ కార్యక్రమంలో ఈ విభాగం ఎండి రమేష్ సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.



డిజిపి కార్యాలయంలో జరిగిన మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకల్లో పాల్గొన్న డిజిపి రవి గుప్తా. చిత్రంలో రైల్వే అదనపు డిజి మహేష్ భగవత్, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఎండి రమేష్, ఏఐజి రమణకుమార్ తదితరులు

# అగ్రవర్ణ పేదలకు ఇబిసి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## ఇబిసి జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్‌రెడ్డి



అగ్రవర్ణ పేదల అభ్యున్నతికి ఇబిసి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని సిఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న వి.రవీందర్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త :** తెలంగాణలోని అగ్రవర్ణ పేదల అభ్యున్నతి కోసం ఇబిసి కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ ఇబిసి జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్‌రెడ్డి శనివారం సిఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని అగ్ర కులాల్లో 80.శాతం మంది పేదరికంలో ముగ్గుతూ, దుర్భర జీవితనంను గడుపుతున్నారన్నారు. అగ్ర కులాలుగా పిలువబడుతున్న బ్రాహ్మణులు, క్షత్రీయులు, వైశ్యులు, రెడ్లు, కమ్మ, వెలమ, ముస్లిం, బలిజ కులాల్లోని పేదలు అర్ధాకలితో జీవనం సాగిస్తున్నారని తెలిపారు. కూడు, గూడు, గుడ్డల కోసం నిత్యం శ్రమిస్తున్నారన్నారు. పూట గడువాలంటే పొద్దం తా ఒళ్లంతా హూనం చేసుకుంటున్నారని తెలిపారు. ఓసీ కుల సర్టిఫికెట్లు ఉండడం వలన అపారమైన తెలివి తేటలున్నా ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు దూరమవు తున్నారన్నారు. బిసిలకు వర్తింపజేస్తున్న రిజర్వేషన్లు అన్నింటిని ఇబిసిలకు కూడా వర్తింపచేయాలని సీఏంను కోరామన్నారు. ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీల వలే ఈబిసి విద్యార్థులకు స్టడీ సర్కిల్, గురుకుల పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయాలని, స్కాలర్‌షిప్‌లు, మెస్ చార్జీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్వయం ఉపాధి, పావులా వడ్డీ రుణసౌకర్యం, గృహవసతి వంటి సంక్షేమ పతకాలలో సైతం రిజర్వేషన్లు కల్పించి ఆదుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డిని రవీందర్‌రెడ్డి వివరించారు.

# ఇంటర్ పరీక్షల్లో మూడు మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు

## రేపటి నుంచి సంస్కృతం మూల్యాంకనం

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బుధవారం నుంచి ప్రారంభమైన ఇంట ర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. శనివారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పేపర్-2 పరీక్ష జరిగింది. రాష్ట్రంలో మూడు మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదైనట్టు అధికారులు ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఇంగ్లీష్ పేపర్-2 పరీక్షకు 96.79 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు బుధవారం మొదటి సంవత్సరం వారికి ప్రారంభమైన విషయం తెలిసిందే. శనివారం జరిగిన పరీక్షలకు 4,49,868 మంది విద్యార్థులు రిజిష్టర్ చేసుకోగా వారిలో 4,35,387 మంది హాజరయ్యారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 96.79 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 14,481 మంది గైర్హాజరు అయ్యారు. ఇంటర్ ఇంగ్లీష్ పేపర్-2 పరీక్ష పరిశీలనకు ఇంటర్ బోర్డు నుంచి యాదాద్రి భువనగిరి, సిద్ధిపేట, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు అబ్జర్వర్స్‌ను పంపించినట్టు బోర్డు అధికారులు తెలిపారు. జనగాంలో రెండు, ఖమ్మంలో ఒకటి మాల్‌న ప్రాక్టీస్ కేసు నమోదైనట్టు అధికారులు తెలిపారు. రేపటి(సోమవారం) నుంచి సంస్కృతం జవాబుపత్రాల మూల్యాంకనం ప్రారంభం కానుంది. సుమారు 7.5లక్షల వరకు జవాబు పత్రాలు ఉండటంతో ముందుగా సంస్కృతం మూల్యాం కనం ప్రారంభించనున్నారు.

# డ్రగ్స్‌పై పోరుకు మరో వినూత్న కార్యక్రమం

## విద్యాశాఖ, టి.నాబ్‌తో కలిసి డ్రగ్‌ఫ్రీ హైదరాబాద్ పేరిట విద్యార్థుల్లో చైతన్యానికి సదస్సు

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** జంట నగరాలలో మాదకద్రవ్యాలను సమూలంగా పారదోలేందుకు కంకణం కట్టుకున్న సిటీ పోలీసు విభాగం ఇందులో భాగంగా ఆదివారం నాడు విద్యా శాఖ, తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్)తో కలిసి డ్రగ్ ఫ్రీ హైదరాబాద్ పేరిట విద్యార్థుల్లో చైతన్యం తెచ్చేందుకు సదస్సు నిర్వహి ంచనుంది. సిటీ పోలీసు కమిషనర్, హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఛైర్మన్ హోదాలో కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఈ సదస్సుకు అధ్యక్షత వహించనుండగా విద్యా శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి బుర్ర వెంకటేశం ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు.
ఆయనతో పాటు టి.నాబ్ డైరక్టర్ సందీప్ శాండిల్యా, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనర్లు అవినాష్ మొహంతి, డాక్టర్ తరుణ్ జోషి, టి.నాబ్ జాయింట్ సెక్రటరీ శ్రీకాంత్ సహా మరికొందరు ప్రముఖులు పాల్గొనున్నారు.
బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో ఉదయం పదిన్నర గంటలకు జరగనున్న ఈ సదస్సుకు నగరంలోని పలు పాఠశాలలకు చెందిన వెయ్యి మంది కి పైగా విద్యార్థులు హాజరు కానున్నారు. గత ఏడాది కూడా సిటీ పోలీసు విభాగం ఆధ్వర్యంలో ఈ తరహా సదస్సు జరిగింది. ఈ ఏడాది కూడా ఈ తరహా సదస్సుకు సిటీ పోలీసు విభాగం ఘనంగా ఏర్పాట్లు చేసింది.

# 40 శాతం ఫిట్‌మెంట్‌తో రెండో పిఆర్‌సిని ప్రకటించాలి

## ప్రభుత్వానికి తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు 2023 జులై 1 నుంచి రావలసిన రెండవ పీఆర్‌సీని 40 శాతం ఫిట్‌మెంట్‌తో వెంటనే ప్రకటించి అమలు చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ ఫసీయుద్దీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యాదనాయక్ పీఆర్‌సీ కమిటీ ఛైర్మన్ శివశంకర్‌ను కలిసి నివేదికను అందించినట్టు తెలిపారు.
కనీస వేతనం రూ. 30,400 గరిష్ట వేతనం రూ. 2,58,980గా ఉండేలా నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు. వైద్య, ఆరోగ్య శాఖను మిగిలిన ప్రభుత్వ శాఖల మాదిరిగా చూడొద్దని.. ఈ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు అనునిత్యం రకరకాల వ్యాధులతో ఉన్న రోగుల మధ్య తీవ్రమైన రిస్క్‌తో పనిచేయవలసి ఉంటుందన్నారు. అందుకోసం రిస్క్ అలవెన్స్‌తోపాటు మెరుగైన వేతన సవరణ చేయాలని కోరారు. ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్‌ను ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి ఇవ్వాలని అలాగే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.

# హైదరాబాద్, సైబరాబాద్ పరిధుల్లో 104 మంది ఇన్‌స్పెక్టర్ల బదలీ

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధుల్లో 104 మంది ఇన్‌స్పెక్టర్లు బదిలీ అయ్యారు. ఇందులో హైదరాబాద్ పరిధిలో 63 మంది, సైబరాబాద్ పరిధిలో 41 మంది బదిలీ అయ్యారు. ఈ మేరకు హైదరాబాద్, సైబరాబాద్ కమిషనర్లు కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, అవినాష్ మొహంతి ఆదేశా లు జారీ చేశారు.

# పత్తి క్వింటాలు రూ.7,500

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెల్ల బంగారంగా పిలిచే పత్తి ధరలు మెరుస్తున్నాయి. అంర్జాతీయ మార్కెట్లో బేళ్లు, గింజల ధరలు పెరగడంతో వ్యాపారులు పోటీ పడి మరీ పత్తి కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం క్వింటాలు 7,400 రూపాయల నుండి 7,500 రూపాయల వరకూ ధర పలుకుతోంది.. తెలంగాణలోని జిల్లా కేంద్రం ఖమ్మంలోని మార్కెట్ మార్కెట్ యార్డులో అత్యధికంగా 7.500 రూపాయలు పలుకగా, కరీంగనర్ జిల్లాలోని జమ్మికుంట మార్కెట్‌లో 7,400 రూపాయలు పలికి రెండో స్థానంలో నిలిచింది. ఇక వరంగల్ వ్యవసాయ మార్కెటన యార్డులో పత్తి ధర క్వింటాలుకు 7,100 రూపాయలు పలికింది. కాగా జమ్మికుంట ప్రతీ ఏటా అక్టోబరు నుండి ఇక్కడ పత్తి కొనుగోళ్లు ప్రారంభం అవుతాయి. ప్రారంభ సమయంలో క్వింటాలు 6,200 రూపాయలు మాత్రమే ధర పలికింది. దీంతో రైతాంగం నిరాశ చెందారు. ఆ సమయంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రంగ ప్రవేశం చేసింది. 8 నుండి 12 శాతం వరకూ తేమ ఉన్న పత్తికి మద్దతు ధర 7,020 రూపాయల నుండి 6,712 రూపాయలు వరకూ చెల్లించి కొనుగోళ్లు చేపట్టింది. అయితే మళ్లీ ఇప్పుడు పత్తి ధరలు పైపైకి ఎగబాకుతూ 7,500 రూపాయలకు చేరుకున్నాయి.

## తెలంగాణ కొలువుల జాతర ఆరంభంతో

# అమరవీరుల స్తూపానికి యూత్ కాంగ్రెస్ పాలాభిషేకం

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మెగా డిఎస్‌సి వేయడంతో పాటు అనేక ప్రభుత్వ శాఖలో ఖాళీలను భర్తీచేయడానికి కొలువుల జాతర ప్రారంభించడంతో తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి ఆధ్వర్యంలో గన్‌పార్క్ అమరవీరుల స్థూపంకు శనివారం పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భ:గా శివసేనారెడ్డి మాట్లాడుతూ 11,062 పోస్టులతో మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగులకు మానసిక స్థైర్యంను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కల్పించారని అన్నారు.నిరుద్యోగు జీవితాల్లో రేవంత్‌రెడ్డి వెలుగులు నింపుతున్నారు.ఇంటికో ఉద్యోగం ఇస్తానని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన అన్నారు. దేశంలో బిజెపి బిఆర్ఎస్‌లను ఓడించాలని ఆయన అన్నారు. మోడీ ప్రభుత్వ రంగసంస్థలను ప్రవేటుపరం చేస్తున్నారని అన్నారు. మా ప్రభుత్వం37 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తారని తెలిపారు.

# రామమందిర నిర్మాణమే రామ రాజ్యస్థాపనకు నాంది

## స్వామి దయానందుడి రచనలు యువతకు ఆదర్శం

## యోగా గురువు రాందేవ్ బాబా



శనివారం నల్లగొండలో మహర్షి దయానంద సరస్వతి ద్విశత జయంతి వేడుకలో మాట్లాడుతున్న యోగా గురువు రాందేవ్‌బాబా

**నల్గొండ, మార్చి 2, ప్రభాతవార్త:** స్వామిదయానందుడి రచన లను నేటి యువత అధ్యాయనం చేయాలని, భారతీయ గురుకులలో బోధన చేయుటకు ముందుకు రావాలని ఆర్యసమాజ్ 100 సంవత్సరాల వేడుకల్లో ప్రఖ్యాత యోగ గురువు రాందేవ్‌బాబా పాల్గొని మాట్లాడారు. శనివారం ఆర్యసమాజం నల్గొండ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్యప్రతినిధి సభ తెలంగాణ సౌజన్యంతో మహర్షి దయానంద సరస్వతి ద్విశత జన్మజయంతి వేడుకల్లో పాల్గొనడానికి నల్గొండకు విచ్చేసి ఆయన మాట్లాడుతూ రామమందిర నిర్మాణమే రామరాజ్యస్థాపనకు నాంది అని పేర్కొన్నారు.దీంతో దేశమంతా రామమయం అయిందన్నారు. అసదుద్దీన్ ఓవైసీ ఎంత ఎక్కువ మాట్లాడితే ప్రధాని మోదీకి అంత లాభమని,ఓవైసీ బిజేపి బీటి అని ప్రచారం ఉందని అది నేను చెప్పడం లేదని అన్నారు.ఓవైసీతో బిజేపికి ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. తమ సంస్థల ఆద్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాలు సామాజిక సేవ కోసమే కాని వ్యాపార దోరణితో కాదని తెలిపారు. భారతీయ సంస్కృతిలో రెండు రకాలైన సంవిధానాలు గలవాని వాటిలో ఒకటి రాజకీయపరమైనది. రెండవది సనాతన భారతీయ రాజ్యాంగమన్నారు.
భారత రాజ్యాంగ మూలాల్లో స్వామి దయానంద సరస్వతి మూలాలు ఉన్నాయన్నారు. దయానందుడు రాసిన సత్యార్ధ ప్రకాష్ గ్రంధ ప్రేరణతో అనేక మంది స్వతంత్ర సంగ్రామంలో జాతీయ నాయకులు ఉద్యమ బాట పట్టారని పేర్కొన్నారు. మన అందని గురువు దయానందుడి పురుషోర్దం వల్లనే దేశ సంస్కృతిలో అనేక సంస్కరణలు వచ్చాయని పేర్కొన్నారు. మన రాజ్యాంగంలో స్వామి దయానంద సరస్వతి సిద్దాంతాలే ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. జనవరి 22 తర్వాత బాల శ్రీరాముని అయోధ్యలో ప్రతిష్టాపించడం ద్వారా దేశంలో సనాతన ధర్మం ప్రాముఖ్యత పెరిగిందని పేర్కొనా న్నరు. శ్రీరామనవమి అనంతరం పూర్తిగా రామరాజ్యం ప్రభావం వేగమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీనికోసం ప్రతిపౌరుడు జాగృతంతో తమ కర్తవ్యాన్ని నిర్వహించాలన్నారు.
భారతీయ శిక్షాస్మృతిని కేంద్ర ప్రభుత్వం ఆమోదించి గొప్ప పనిచేసిందని రాబోయే కాలంలో అందరూ భారతీయ శిక్ష బోర్డును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పేద విద్యారి ్ధని విద్యార్ధులకు భారతీయ గురుకులాల్లో బోధన చేయడానికి ముందుకు రావాలన్నారు.
నల్గొండ జిల్లాలో ఆర్యసమాజ్ స్దాపించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకోవడం సందర్భంగా పెద్ద ఎత్తున ఉత్సవాలకు తరలివచ్చిన వారికి అభినందనలు తెలిపారు.తాను దేశ వ్యాప్తంగా పాదయాత్రలు చేశానని, నల్గొండ జిల్లాలో పాదయాత్రచేయలేదని త్వరలో చేస్తానని వారు అన్నారు. ప్రపంచ దేశాలకు చెందిన వారు ఎవరైనా సరే అయోద్యలో నిర్మించే గురుకులాలలో వేదాలను పారాయణ యజ్ఞములు స్వామి ప్రణవానంద సరస్వతి,స్వామి ఆర్యవైశ్య నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్యసమాజ్ నాయకులు విఠల్‌రావు, బి.శివుడు, శ్రీధర్,పటేల్ శివకుమార్,రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# 'సరిపోదా శనివారం' రిలీజ్ డేట్

నాచురల్ స్టార్ నాని , టాలెంటెడ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ సెకండ్ కొలాబరేషన్‌లో రాబోతున్న పాన్‌ఇండియా మూవీ సరిపోదా శనివారం.. చిత్రంలో నాని మునుపెన్నడూ కన్పించని యాక్షన్ ప్యాక్డ్ క్యారెక్టర్‌లో అలరించనున్నారు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య కళ్యాణ్ దాసరి భారీ బడ్జెట్‌తో భారీ కాన్వాయ్‌తో ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు.. ఇటీవల విడుదలైన



టీజర్‌కు మంచిస్పందన వచ్చింది.. తాజాగా మేకర్స్ ఈచిత్రాన్ని ఆగస్టు 29న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు అనౌన్స్‌చేశారు.. హీరో నాని పిడికిలి బిగించి మరో చేత్తో రౌడీని పట్టుకున్న అనౌన్స్‌మెంట్ పోస్టర్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంది.. ప్రియాంక అరుల్‌మోహన్ హీరోయిన్..ఎస్‌జె సూర్య కీలకపాత్రలో నటిస్తునాననరు. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు. ఈ పాన్‌ఇండియా మూవీ తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# బ్లాక్‌బస్టర్ హిట్ అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు

శివ కందుకూరి హీరోగా నటించిన యూనికన క్రైమ్‌థ్రిల్లర్ 'భూతద్దం భాస్కర నారాయణ'. స్నేహాల్, శశిధర్,కార్తీక్ నిర్మించిన ఈసినిమాకు పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహించారు.. డిఫరెంట్ కంటెంట్, కాన్సెప్ట్‌తోరూపొందిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ మార్చి 1న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైంది.. అన్ని వర్గాల ప్రేక్షకులను అందించి థ్రిల్లింగ్ ప్యాక్డ్ బ్లాక్‌బస్టర్ సక్సెస్ అందుకుంది.. ఈనేపథ్యంలోయూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహిం చింది.. హీరో శివ కందుకూరి మాట్లాడుతూ, సినిమా స్టార్ట్‌చేసినపుడు సినిమా భాగా వస్తే చాలు అని అనుకున్నామని, తర్వాత ప్రమోషనల్ మెటీరియల్ ప్రేక్షకులకు రీచ్ అయితే చాలనుకున్నామని తెలిపారు. అన్నిటికి మంచి ఒక మంచి హిట్ కొడితే బాగుండు అని కోరిక లోపల ఉండేదని, మా టీం అందరి కోరిక బలంగా ఉందన్నారు. మేం అనుకున్న హిట్ ఈసినిమాతో అందుకోవటం ఆనందంగా ఉందన్నారు. మాకు ఇంత బ్లాక్‌బస్టర్ ఇచ్చిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అని అన్నారు. అద్భుతమైన రివ్యూలు వచ్చాయన్నారు. ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తున్నారని, వారికి ఇవ్వాల్సిన విజువల్స్ ఎక్స్‌పీరియన్స్ ఈసినిమాతో





ఇవ్వటం చాలా ఆనందంగా ఉందన్నారు. నిర్మాతలు చాలా సపోర్ట్ చేశారని, మంచి కంటెంట్‌ఉన్న చిత్రాలనుప్రేక్షకులు ఎక్కడ ఉన్నా అయినా ప్రోత్సహిస్తారు అనే విషయాన్ని ఈచిత్రం రుజువు చేసిందన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ రాశీసింగ్, దర్శకుడు పురుషోత్తం రాజ్, రాజ్ కందుకూరి, నిర్మాతలు స్నేహాల్, శశిధర్ తదితరులు మాట్లాడారు.

# నితిన్ 'రాబిన్‌హుడ్'.. సంగతులు

హీరో నితిన్ తనకు బ్లాక్‌బస్టర్ 'భీష్మ'ను అందించిన దర్శకుడు వెంకీ కుడుముల దర్శకత్వంలో చేస్తున్న చిత్రం 'రాబిన్‌హుడ్'.. ఈచిత్రంలో పూర్తిగా భిన్నమైన లుక్‌లో అలరించనున్నారు.. మైత్రీమూవీ మేకర్స్ నిర్మిస్తున్న హ్యూమర్స్ యాక్షన్ అడ్వెంచర్‌లో నితిన్ దొంగగా నటిస్తున్నారు..



కొద్ది రోజు క్రితం విడుదల చేసిన క్యారెక్టర్ టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. వెంకీ కుడు ముల , నితిన్ పాత్రను చాలా డిఫరెంట్‌గా ప్రజెంట్ చేస్తున్నారు. పాత్ర సీరియస్‌గా కన్పించినా, అతని యాక్షన్స్ ఫన్ క్రియేట్ అవుతుంది. తాజాగా ఇంటర్వెల్ యాక్షన్ ఎపిసోడ్ షూటింగ్‌ను ప్రారంభించారు. ఎపుడూ డిఫరెంట్ కాన్సెప్ట్‌తో వచ్చే రామ్ లక్ష్మణ్ మాస్టర్స్ ఈ యూనిక్ యాక్షన్ బ్లాక్‌ని ఇంట్రెస్టింగ్‌గా డిజైన్ చేశారు. ఇంటర్వెల్‌లో రానున్న ఈ యాక్షన్ సక్వెన్స్ కోసం వారు స్పె షల్ కేర్ తీసుకుం టున్నారు.. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మాతలుగా వ్యవహరిస్తన్న ఈచిత్రా నికి అత్యున్నత సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. ఈచిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. నటకిరీటి రాజేంద్రప్రసాద్, వెన్నెల కిశోర్ కీలకపాత్రల్లో నటి స్తున్నారు.




న్యూ ఫొటో లుక్: సమంత రూత్ ప్రభు

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు 'గామి' విద్యాధర్ కాగిత దర్శకుడు.. కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీస్ నిర్మించిన ఈచిత్రంలో చాందినీ చౌదరి హీరోయిన్.. ఈసినిమాకు క్లౌజ్‌ఫండ్ చేశారు. వి.సెల్యులాయిడ్ ప్రజెంట్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. మార్చి 8న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలో హీరో విశ్వక్‌సేన్ మీడియాతో మాట్లాడారు..

# నిజంగా అఘోరా అనుకుని దానాలు చేశారు..

**గామి జర్నీ ఎపుడు స్టార్ట్ అయ్యింది?**

దర్శకుడు విద్యాధర్... నేను చేసిన 'వెళ్లిపోదామా' చూసి సంప్రదించారు. అప్పటికే ఈ నగరానికి ఏమైంది. రిలీజ్ కాలేదు.. తను కథ చాలా పెద్ద కాన్వాయ్‌లో కథ రాసుకున్నారు.. తను ఆ కథను తీయగలడనే నమ్మకంతో ప్రాజెక్టులోకి వెళ్లాను. ఈ సినిమాకు ఐదేళ్లు పడుతుందని నాకు ముందే తెలుసు.. ఒకవేళ ఏడాదిలో తియాలనుకుంటే వందకోట్లు పైగా బడ్జెట్ అవుతుంది.. వారణాసి, కుంభమేళలోగొరిల్లా షూట్ చేయగలిగాం... అలా బడ్జెట్ కలిసివచ్చింది.. సమమయే దీనికి పెద్దపెట్టుబడి.. ఇది ఎపుడొచ్చినా కొత్తగా



ఉండే సినిమా. ఈ తరహాలో ఇప్పటి వరక ఎవరూ తీయలేదు..

**అప్పటికీ ఇప్పటికీ మీ ఇమేజ్‌లోమార్పు వచ్చింది.. ఏమైనా మార్పులు చేశారా?**

అలాచేస్తే సినిమా చెడిపోతుంది.. మా టీంలో ఆ సందేహాలు లేవు. ఆ మీటర్‌లో లెక్కలు వేసుకుని చేసిన సినిమా కాదు.

**దర్శకుడు విద్యాధర్ గురించి చెప్పండి?**

విద్యాధర్ షూటింగ్ ముందుస్రినకప్పు అంతా చదవాలని చెప్పాడు.. చదివాను..చాలా పెద్ద స్క్రిప్టు.. చదువుతున్నపుడే అసలు దీన్ని ఎలా తీయగలమనే భయం వేసింది.. ఈసినిమాకోసం దర్శకుడు ఓ మూడేళ్లు ముందుగానే ప్రీప్రొడక్షన్ వర్క్‌చేసుకున్నాడు.. తన ఆఫీసు అంతా ప్రిపరేషన్ ఉంటుంది... దాదాపు తొమ్మిదేళ్లు ఈ సినిమాతోనే వున్నాడు.. తను అనుకున్న సినిమాను అనుకున్నట్టు తీయా లంటే ఎలాంటి రిసెర్చ్ చేయాలో ముందుగానే చేసుకున్నాడు. ఈసినిమా టీం మొత్తం పదిశాతం అయితే 90 శాతం కష్టం దర్శకుడితే..

**'గామి' విశ్వక్‌సేన్ గేమ్‌ఛేంజర్ అంటున్నారు... కథ,మేకింగ్ పరంగా అనుకోవచ్చా?**

ప్రతిసినిమాకు ఒకలానే కష్టపడతా. ప్రాణం పెట్టి పనిచేస్తాను. గామికి ఎంత కష్టపడ్డానో గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి, మెకానిక్ రాకీకి కూడ అంతే కష్టపడ్డాను.ఈమూడూ గేమ్‌ఛేంజర్స్ గానే భావిస్తాను.

**అఘోరాగా కన్పించటానికి ఎలాంటి హోంవర్క్ చేశారు?**

లుక్ విషయంలో చాలా కేర్ తీసుకున్నాం.. 15 రోజులకు ముందే షూటింగ్ గురించి తెలిపాక మెల్లగా ఆ లుక్‌లోకి రావటానికి ప్రిపేర్ అయ్యేవాడిని . అఘోర పాత్ర కోసం దర్శకుడు కావాల్సిన రీసెర్చ్‌చేశాడు. కుంభమేళాలో అయితే కొన్ని లక్షల మంది అఘోరాలు ఉంటారు.. వారిలో కలిసిపోయి ఉండేవాడిని నా స్లయిల్‌లో ఎక్స్‌ఫ్లోర్ చేసుకుంటూ వెళ్లాను.. నిజంగా నేను అఘోరా అనుకుని చాలా మంది దానాలు చేశారు. ఈసినిమా ప్రతిరోజు ఒక సవాలే.. మైనస్ 30 డిగ్రీల్లో షూట్ చేశాం. కాళ్లు చేతులూ గడ్డలు కట్టేసేవి... నిజంగా అవి తలుచుకుంటే ఇంత రిస్క్‌చేశామా ?, అన్పిస్తుంది.. ఇపుడు చేయమంటే మాత్రం చేయను (నవ్వుతూ).

**మిగతా భాషల్లో సినిమాను విడుదల చేస్తున్నారా?**

ప్రస్తుతం తెలుగు రిలీజ్‌పై దృష్టిపెడుతున్నాం. సినిమాను పిసిఎక్స్ ఫార్మెట్‌లో రిలీజ్ చేస్తున్నాం.. మన దగ్గర నాలుగు స్క్రీన్స్ ఉన్నాయి. ఒక తెలుగుసినిమా ఈ ఫార్మాట్‌లో రావటం తొలిసారి.

# కావాలని ఇలాంటి పాత్రలను ఎంచుకోలేదు: ఇమ్రాన్ హష్మీ...



షోటైమ్‌లో ఇమ్రాన్ హష్మీ తన యాంటీ హీరో పాత్రలను పోషించటంలో నిలకడగా రాణించారు. ఆయన రఘు ఖన్నా పాత్రలో పూర్తిగా లీనమయ్యారు.. హాట్‌స్టార్ స్పెషల్స్ షోటైమ్ మార్చి8 నుంచి ప్రత్యేకగా డిస్నీప్లస్ హాట్‌స్టార్‌లో ప్రసారంకానుందని తెలిపారు. దీనిపై ఇమ్రాన్ హష్మీమాట్లాడారు.. నేను పూర్తిగా క్లీన్ అని, నీతివంతమైన పాత్రను పోషించగలనని నేను నమ్మను అని అన్నారు. కనీసం నా స్క్రీన్ ఇమేజ్‌ను బట్టికాదు.. అందులో కొంత భాగం నేను కన్పించే తీరు వల్ల కావచ్చు అని అన్నారు. ప్రజలు నా గురించి కుట్ర లేదా, మోసపూరిత భావాన్ని ఫీల్ అవుతారని, నా మొదటి చిత్రం నుంచి నేను కావాలని ఈ పాత్రను ఎంచుకోలేదని అన్నారు. నా కెరీర్ ప్రారంభంలో అలాంటి పాత్రలకు అవకాశాలు వచ్చా యని, ఆదశలో ఎవ్వరూ కూడ సెలెక్టివ్‌గా ఉండలేదన్నారు. నాకు అందిన అవకాశాలను నేను ఉత్త మంగా ఉపయోగించు కుంటు న్నానని, కాలక్రమేణా ప్రేక్షకులు నన్ను గ్రేషేడ్స్ ఉన్న పాత్రల్లో ఆదరించారని అన్నారు. ఇమ్రాన్ హష్మీ, మహిమా మక్వానా దర్శకత్వం వహించిన ఈ ధారా వాహికలో మౌనిరాయ్, రాజీవ్ ఖండేల్వాల్, శ్రియాశరణ్, విశాల్ వశిష్ట, నీరజ్ మాధవ్, విజయ్ రాజ్, నసీరుద్దీన్‌షా కీలకపాత్రల్లో నటించారు.

# 'ప్రేక్షకుల వల్లే ఈ విజయం సాధ్యమైంది

## 'హనుమాన్' 50రోజుల వేడుకలో హీరో తేజ సజ్జా

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ హను-మాన్... యంగ్ హీరో తేజ సజ్జా హీరోగా ప్రైమ్‌షో ఎంటర్‌టైన్ మెంట్స్‌పై కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈచిత్రాన్ని నిర్మించారు.. సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదలైన ఈచిత్రాన్ని అన్నివర్గాల ప్రేక్షకులు ఆదరించారు. రికార్డుబ్రేక్ కలెక్షన్లు రాబట్టుకుంది.. ఈసందర్భంగా 50 రోజుల వేడుకను ఘనంగా నిర్వహించారు. దర్శకుడు మాట్లాడుతూ, 50 రోజుల పండగ చూసి చాలా కాలమైందన్నారు. అది హనుమాన్‌కు జరగటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈసినిమాకు పనిచేసిన అందరికీ ధన్యవాదాలు అని తెలిపారు. సక్సెస్‌ఫుల్ సినిమా ఇండ్రస్టీలోని చాలా మంది జీవితాలను మారుస్తుందని అన్నారు. అందుకే




సినిమా వేడుక చాలా ముఖ్యమని తెలిపారు.. ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి రాబోయే చిత్రాలకు హనుమాన్ విజయం గట్టిపునాది వేసిందని తెలిపారు. హీరో తేజ సజ్జా మాట్లాడుతూ, ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు. వారి వల్లే ఈ అద్భుత విజయం సాధ్యపడిందని తెలిపారు. కార్యక్రమంలో నిర్మాతనిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ,చాలా రోజుల తర్వాత 50 రోజుల వేడుక హనుమాన్‌తో జరుపుకోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి ఇంకా అద్భుతమైన చిత్రాలు రాబోతున్నాయని తెలిపారు. తేజ చాలా నమ్మ కంతో అంకితభావంతో సినిమా చేశారని అన్నారు. అనంతరం జ్ఞాపికలను ప్రదానం చేశారు.

# 'సేవ్ ది టైగర్స్ 2' ట్రైలర్

సూపర్‌హిట్ వెబ్‌సిరీస్ సేవ్ ది టైగర్స్ సీజన్2 వచ్చేస్తోంది.. ఫస్ట్‌సీజన్ సేవ్ ది టైగర్స్ ఆడియెన్స్‌ను బాగా ఆకట్టుకోవటంతోఈ సెకండ్‌సీజన్‌పై మంచి ఎక్స్‌పెక్టేషన్స్ ఏర్పడుతున్నాయి.. ఈనెల 15 నుంచి డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో సేవ్ ది టైగర్స్2 స్ట్రీమింగ్ కాబోతోంది. మహి.వి. రాఘవ్, ప్రదీప్ అద్వైతం ఈ వెబ్‌సిరీస్‌ను క్రియేట్ చేశారు. అరుణ్ కొత్తపల్లి దర్శకత్వం వహించారు.. ప్రియదర్శి, అభినవ్ గోమఠం, చైతన్యకృష్ణ, పావని, జోర్దార్ సుజాత, శ్రీకాంత్ అయ్యంగార్, గంగవ్వ తదితరులు నటించారు. ఈసిరీస్ ట్రైలర్‌ను శనివారం విడుదల చేశ్వారు. మహి.వి.రాఘవ్ మాట్లాడుతూ, సెకండ్ సీజన్‌ను అనౌన్స్‌చేయటం ఆనందంగా ఉందన్నారు. ఫస్ట్ సీజన్‌కు మించిన హ్యూమర్, సస్పెన్స్, ఫన్‌ను ఈ సీజన్2లో మీకు అందించబోతున్నామని తెలిపారు. ట్రైలర్‌ను చూస్తే ఈ మూవీ మంచి ఫన్ రైడింగ్‌గా ఉంటూ హిలేరియస్‌గా సాగింద న్నారు. వైవాహిక జీవితంలో విసిగిపోయిన భర్తలుగా ప్రియదర్శి, అభినవ్ గోమఠం, చైతన్య కృష్ణ మరోసారి తమ ఫ్రస్టేషన్‌తో నవ్వించారని అన్నారు. సంసారంలో ఒత్తిడి నుంచి రిలాక్స్‌కావటం కోసం ఈ ముగ్గురు చేసే ప్రయత్నాలు







హ్యూమరస్‌గా ఉన్నాయని తెలిపారు. భార్యలు కూడ తమ భర్తలకు బుద్ధి చెప్పే పనులు చేస్తుంటారని, ఈ క్రమంలోప్రియదర్శి అభినవ్, చైతన్య కృష్ణ.. ఈ ముగ్గురు హంసలేఖ మిస్సింగ్ కేసులో ఇరుకోనకవటంతో కథలో సస్పెన్స్ క్రియేట్ అవుతుందన్నారు. హంసలేఖ ఎవరు, ఆమెతో వీళ్లు చేసిన ఫ్రెండ్‌షిప్ ఎక్కడికి దారితీసింది.. ఆ కేసు నుంచి వీల్లు ఎలా బయటపడ్డారు అనే సీన్స్‌తో సేవ్ ది టైగర్స్2 ట్రైలర్ ఇంట్రెస్టింగా సాగింది.

## శ్రీవిష్ణుచే ఎమోషనల్ థ్రిల్లర్ 'ఆరంభం'

# ఫస్ట్ లిరికల్ సాంగ్

మోహన్ భగత్, సుప్రిత సత్యనారాయణ్, భూషణ్ కళ్యాణ్, రవీంద్ర విజయ్ కీలకపాత్రల్లో నటిస్తున్న సినిమా 'ఆరంభం' ఈసినిమాను ఏవీటి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అభిషేక్ వీటీ నిర్మిస్తున్నారు. అజయ్ నాగ్‌వి దర్శకత్వం వహిస్తున్నారు. ఎమోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఆరంభంసినిమా నుంచి ఫస్ట్‌లిరికల్ సాంగ్ అనగా అనగా... యంగ్ హీరో శ్రీవిష్ణు రిలీజ్ చేశారు. అనంతరం మాట్లాడారు.. టీజర్, ఫస్ట్‌లిరికల్ సాంగ్‌ను చూశానని, చాలా బాగుందన్నారు. ఫ్రెష్‌గా అన్పించిందన్నారు. ఈ మూవీ నుంచి ఫస్ట్‌లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేయటం చాలా హ్యాపీగా ఉందని, ప్రేక్షకులకు ఈచిత్రం నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. టీంకు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. అనగా అనగా.. పాటకు స్వరూప్ గోలి లిరిక్స్ అందించారు.. ఎస్‌పి చరణ్ ఆలపించారు.. సింజిత్ ఎర్రమిల్ల క్యాచీ ట్యూన్‌తో పాటను కంపోజ్ చేశారు. ఒక ఊరి నేపథ్యంగా ఆహ్లాదకరంగా ఈ పాటసాగింది.. త్వరలో ఈసినిమాను రిలీజ్ చేయనున్నారు.



# గురి తప్పని షూటర్ !



ప్రీతి రజాక్

ఆటలోనైనా, జీవితంలోనైనా అదృష్టం కోసం ఎదురుచూడకూడదు. పట్టుదలతో ప్రయత్నించాలి.. అవకాశాల్ని సృష్టించుకోవాలి. అవే మనల్ని అందలానికి చేరుస్తాయి అంటారు షూటర్ ప్రీతి రజాక్. భారత సైన్యంలో చేరి తన అసమాన్య ప్రతిభతో సుబేదార్ పదవిని అందుకోవడమే కాదు.. ఆ స్థాయికి చేరుకున్న మొదటి మహిళగానూ గుర్తింపు పొందారు.

**క్రీడల్లో రాణించాలంటే..** శారీరక దృఢత్వం సాధించాలి. కుటుంబ, ఆర్థిక కష్టాలను దాటగలగాలి. సామాజిక సవాళ్లకు ఎదురీదాలి. ఆ తర్వాతే మైదానంలో పోటీని తట్టుకుని నిలబడగలిగేది. ప్రత్యర్థితో తలపడి గెలిచేది. ఇందుకు ఎంతో ఆత్మవిశ్వాసం కావాలంటారు ప్రీతీ రజాక్. ట్రాప్ షూటర్‌గా జాతీయ, అంతర్జాతీయ పతకాలెన్నో అందుకున్నారీమె. 2022లో చైనాలో జరిగిన 19వ ఆసియన్ గేమ్స్ టీమ్ ఈవెంట్‌లో వెండి పతకం సాధించడంతోపాటు.. తన ప్రతిభకు గుర్తింపుగా ఆర్మీలో పనిచేసే అవకాశం అందుకున్నారు. అలా భారతసైన్యంలోని కార్ప్స్ ఆఫ్ మిలటరీ పోలీస్‌లో హవల్దార్‌గా చేరారీమె. తాజాగా పదోన్నతి సాధించి సుబేదార్ స్థాయికి చేరుకున్నారు. ఈ అరుదైన ఘనత దక్కించుకున్న మొదటి మహిళా క్రీడాకారిణి ప్రతీతీనే. ఇది నారీ శక్తికి దక్కిన విజయంగా ఆర్మీ అభివర్ణించింది. ప్రస్తుతం ప్రీతి ఆర్మీ మార్క్స్ మానషిప్ యూనిట్ (ఏఎమ్‌యూ)లో ఉండి 2024 ప్యారిస్ ఒలింపిక్ క్రీడలకి సన్నద్ధమవుతున్నారు. ఇండియాలోని ట్రాప్ విమెన్ ఈవెంట్‌లో ఆరో ర్యాంక్ ఆమెది.

**డేర్ డెవిల్‌గా...**
ప్రీతిది మధ్యప్రదేశ్‌లోని నర్మదాపురం దగ్గర్లోని ఇటార్సి పట్టణం. ఇక్కడే ఆమె తండ్రి డ్రైక్లీనింగ్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఈయనకి క్రీడల పట్ల ఉన్న ఆసక్తితో కూతుర్ని ప్రోత్సహించారు. తల్లి జ్యోత్స్న సామాజిక కార్యకర్త. 2015లో మధ్యప్రదేశ్‌లోని షూటింగ్ ఆకాడమీలో చేరారు. కోచ్ ఇంద్రజిత్ దగ్గర మెలకువలు నేర్చుకున్నారు. అంతా ఆడపిల్లలకు ఆటలేంటన్నా, ఆర్థిక ఇబ్బందులు వేధిస్తున్నా లక్ష్యంపై ఆమె గురి తప్పలేదు. ఆసియా క్రీడలకంటే ముందు.. జర్మనీలో జరిగిన ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ (ఐఎస్ఎఫ్ఎఫ్) జూనియర్ ప్రపంచకప్‌లో పాల్గొని తన బృందంతో పాటు రజతాన్ని అందుకున్నారు. 2019లో కే సీజన్‌లో మూడు రజతాలు సాధించింది. తాజాగా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మోటారు సైకిల్ మూడు రజతాలు సాధించింది. తాజాగా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మోటారు సైకిల్ విన్యాసాలు చేసిన డేర్ డెవిల్స్ బృందంలో ప్రీతీ ఒకరు. ఇంతటి ప్రత్యేకత సాధించిన ఆమె. మరెన్నో విజయాలు అందుకోవాలని కోరుతూ మనమూ శుభాకాంక్షలు చెబుదామా! □

# సాంకేతి 'కథా' నాయికలు

**ఆవిష్కరణలు, పరిశోధనలు, సైన్స్.. లాంటి విషయాలు అమ్మాయిలకు ఒంటపట్టవనేది పాతమాట. మరిప్పుడో? సైన్స్ అంటే సై అంటున్నారు. పరిశోధనల్లోనూ ముందుంటున్నారు. అందుకు ఉదాహరణే వీళ్లు. వయసుకు కళ్లెం. వేయడం ఎలానో చెప్పి ఒకమ్మాయి ప్రపంచ విజేతగా నిలిస్తే.. మరొకరు అంతరిక్ష పరిశోధనలకు ఎఐ జోడించి ఉమన్ అచీవర్ అవార్డుని గెలుచుకున్నారు. ఇంకొకమ్మాయి పేద రైతుల కోసం ఇంధన అవసరంలు లేని వాహనాన్ని తయారుచేసి శభాష్ అనిపించుకుంది.**

**ఎఐ పరిజ్ఞానాన్ని జోడించి...**
అంతరిక్ష పరిశోనల్లో.. ఇస్రో దూకుడు మనకు తెలిసిందే! ఈ పరిశోధనలకు ఎఐ పరిజ్ఞానం కూడా తోడైతే? హైదరాబాద్‌లోని ఇస్రోకు చెందిన



'అడ్వాన్స్‌డ్ డేటా ప్రాసెసింగ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (అడ్రిన్)లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న సాయి వెంకటలక్ష్మి అంతరిక్ష పరిశోధనల్లో తనదైన ముద్రవేస్తున్నారు. వాళ్ళ గూర్చి తెలుసుకుందాం. నాకు చిన్న తనం నుంచీ సైన్స్ అంటే ఇష్టం. అమ్మానాన్నల ప్రోత్సాహం కూడా తోడై తేలిగ్గానే.. ఇస్రోలో అడుగుపెట్టగలిగా. మా సొంతూరు విశాఖపట్నం. నాన్న రైల్వేలో డిప్యూటీ చీఫ్ ఇంజినీర్‌గా పనిచేసేవారు. పుట్టపర్తిలో బిఎస్సీ చేశాక. హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీలో స్టాటిస్టిక్స్ అండ్ ఆపరేషన్స్ రిసెర్చ్‌లో ఎంఫిల్ చేశా. పార్ట్‌టైమ్‌లో ఎంటెక్ చేశా. ఓ రోజు అనుకోకుండా మా ఫ్రెండ్ చేతిలో ఉన్న జిరాక్స్ కాపీని చూసి ఏంటని అడిగాను. ఇస్రోలో ఇంజినీర్ పోస్టులు పడ్డాయి. నువ్వూ దరఖాస్తు చేయమని సలహా ఇచ్చింది. ఇలా పరీక్షలు రాసి 1997లో హైదరాబాద్‌లోని ఇస్రోకు చెందిన అడ్రిన్‌లో చేరాను. ప్రస్తుతం అడ్వాన్స్‌డ్ టెక్నిక్స్ గ్రూప్‌కి సారథిగా పనిచేస్తున్నా. అంతరిక్ష పరిశోధనలను సులభతరం చేసేందుకు.. ఏఐ పరిజ్ఞానాన్ని జోడించి సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లు తయారుచేయడం మా పని. అలాగే స్పేస్ అండ్ రిమోట్ సెన్సింగ్ విభాగాలకు అవసరమైన సాంకేతికతనూ అందిస్తాం. భూఉపరితలాన్ని అధ్యయనం చేసేందుకు, మొదలుపెట్టి ఎన్ఆర్ సెన్సస్ వంటి ప్రాజెక్టుల్లో మా పరిశోధనలు కీలకంగా పనిచేశాయి. అలాగే



రీశాట్-1 కోసం.. ప్రణవ్ సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేశాం. ఏదైనా విపత్తులు సంభవించినప్పుడు శాటిలైట్ సేవలకు అంతరాయం ఏర్పడకుండా ఉండటానికి.. ఇంటర్నేషనల్ చార్టర్ ఆఫ్ స్పేస్, మేజర్ డిజాస్టర్ సంస్థతో కలిసి ఒక ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేశాం. శాటిలైట్లు పంపించిన చిత్రాలను ఎప్పటికప్పుడు విశ్లేషించేందుకూ ఏఐ పరిజ్ఞానాన్ని వాడుతున్నాం. కృతిమ మేధ, మెషిన్ లర్నింగ్ విభాగాల్లో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు యంగ్ ఇంజినీర్ అవార్డునీ, ఉమన్ అచీవర్ అవార్డునీ అందుకోవడం గర్వంగా ఉంది.

**పేద రైతుల కోసం...** వ్యవసాయ పనుల కోసం పెద్దరైతుల దగ్గర ట్రాక్టర్లు ఉంటాయి. మరి చిన్న రైతుల సంగతేంటి? ట్రాక్టర్లని అద్దెకు తెచ్చినా వాటికయ్యే ఇంధనం ఖర్చు భరించాలి. వీటికి పరిష్కారంగా జీరో బడ్జెట్‌తో నడిచే సౌరశక్తి వాహనాన్ని కనిపెట్టింది సుహానీ చౌహాన్.. ఢిల్లీకి చెందిన 17 ఏళ్ల సుహానీ చౌహాన్ ఎనిమిదో తరగతిలో ఉండగా ఓసారి పల్లె ప్రాంతాలకు వెళ్లింది. అక్కడి రైతుల సాగు ఇబ్బందులు చూసి పెద్దయ్యాక వాళ్లకు ఉపయోగపడే ఆవిష్కరణ ఏదైనా చేయాలనుకుంది. ఇంటర్‌కొచ్చాక సౌరశక్తితో నడిచే 'సో ఆప్ట్' అనే వాహనాన్ని రూపొందించింది. ఈ వాహనాన్ని సౌర ఫలకాలతో రూపొందించడం వల్ల కాలుష్యాన్ని వెలువరించదు. ఏటా రూ.1,800 కోట్ల ఇంధనం ఆదా అవుతుందట. ఈ వాహనంతో పొలానికి నీరు పెట్టడం, విత్తనాలు చల్లడం, గుంతలు తవ్వడం వంటి పనులూ చేసుకోవచ్చు అంటున్న సుహానీ ఈ ఆవిష్కరణకుగానూ జాతీయస్థాయిలో ఇచ్చే ప్రధానమంత్రి రాష్ట్రీయ పురస్కార్‌ను అందుకుంది. □

# కూరగాయలు పాడవుతున్నాయా !



అప్పటికప్పుడు తాజాగా కూరగాయల్ని కోసుకొచ్చి వండే రోజులు కావివి. కనీసం మార్కెట్ నుంచి కూడా ఏ రోజుకారోజు తెచ్చుకోలేం. అందుకే, వారానికోసారి మార్కెట్ నుంచి కొనుక్కురావడం, ఒక రోజు ముందే కట్ చేసుకుని బాక్సుల్లో సర్దుకోవడం వంటి పనులు ఇప్పుడు అందరి జీవితాల్లోనూ ఓ భాగం అయిపోయాయి. ఇంతవరకూ బాగానే ఉన్నా భద్రపరచడమే ఓ పెద్ద సవాల్. వీటిని ముక్కల్లా కత్తిరించి స్టోర్ చేసినా, నేరుగా కూరగాయల్ని ఫ్రిజ్‌లో పెట్టాలనుకున్నా తేమ లేకుండా చూసుకోవడం చాలా ముఖ్యం. లేదంటే వాటిల్లో నీరూరి పాడయిపోతుంటాయి. మీకూ ఇలాంటి అనుభవముందా అయితే ఈ సారి ఇందుకోసం డ్రెయిన్ స్టోరేజ్ బాక్సుల్ని ఎంచుకోండి. రకరకాల పరిమానాల్లో తొరుకుతున్నాయి. ఈ బాక్సుల్లో ఉండే జాలీ నుంచి నీళ్లు అడుగుకి చేరడం వల్ల కూరగాయలూ, పండ్లూ ఏ మాత్రం పాడవ్వవు. □

# మేకప్ తొలగిద్దాం..



పెళ్లిళ్లు, పార్టీలు అంటూ మేకప్‌ను వేసుకుంటాం. మరి దాన్ని తొలగించ దానికి టిష్యూని వాడి పైపైన తొలగిస్తాం. లేదంటే అలానే నిద్రపోతుంటాం. ఇలా చేయడంవల్ల మొటిమలు చర్మానినన పాడుచేస్తాయి. వీటిని దూరం చేయాలంటే..

★ తేనె సహజమైన మేకప్ రిమూవర్‌గా పని చేస్తుంది. చర్మాన్ని కాంతిమంతంగా చేస్తుంది. రెండు స్పూన్ల తేనె తీసుకుని దానిలో కాటన్ బాల్‌ను ముంచి ముఖంపై ఐదు నిమిషాలు మృదువుగా మసాజ్ చేసి ఆపై గోరువెచ్చని నీటితో శుభ్రం చేస్తే మరి.

★ పచ్చిపాలల్లో విటమిన్లు, ప్రొటీన్లు చర్మాన్ని ఆరోగనయంగా ఉంచడమే కాదు, మేకప్‌నూ తొలగిస్తాయి. పాలల్లో కాటన్ బాల్ ముంచి పది నిమిషాలు పాటు మర్దన చేసి ఆపై నీటితో శుభ్రం చేయాలి. పాలు సహజ మాయిశ్చరైజర్‌లా పనిచేసి మెరుపును అందిస్తాయి.

★ ముఖానికి ఆవిరి పట్టి కూడా మేకప్‌ను సులభంగా తొలగించవచ్చు. పదినిమిషాలు ఆవిరిపట్టి.. తరవాత కాటన్ క్లాత్‌తో ముఖం తుడుచుకుంటే చాలు. చెమటతో పాటు మురికి పోతుంది. మొటిమలు రాకుండా ఉంటాయి.

★. దోసకాయ రసం.. ఉబ్బిన కళ్లకు ఉపశమనానినన అందించడమే కాదు, సహజ మేకప్ రిమూవర్‌గానూ ఉపయోగ పడుతుంది. దీనిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు మొటిమల నుంచి కాపాడటంతో పాటు సహజ క్లెన్సర్‌గా పని చేస్తాయి. దోసకాయ రసంలో కాటన్ బాల్ ముంచి చర్మంపై రాసుకోవాలి. తరవాత నీటితో శుభ్రం చేసుకుంటే సరి. □


# నాన్‌వెజ్ బిర్యానీ రుచులు

వేడుక.. పార్టీ.. సంతోష సందర్భం ఏదైనా సందడంతా బిర్యానీదే..కొత్తిమీర, పుదీనా పరిమళాలు.. కమ్మని నెయ్యి సువాసనలు, ఘాటైన మసాలాలు.. ఘుమఘుమలాడే రుచులతో.. వావ్ అనిపించే మటన్, చికెన్, ఫిష్, ప్రాన్స్, బిర్యానీలు మీ కోసం సిద్ధంగా ఉన్నాయి. లాగించేయండి మరి.

## మటన్ బిర్యానీ

**కావాల్సినవి :** మారినేషన్ కోసం: మటన్-కేజీన్నర, అల్లంవెల్లులి ముద్ద-ఒకటిన్నర చెంచా, పసుపు-అర చెంచా, నిమ్మరసం, కారం, పెరుగు-రెండు చెంచాల చొప్పున, గరంమసాలా-చెంచా, ఉప్పు-తగినంత, తరగిన పచ్చిమిర్చి-రెండు, వేయించిన ఉల్లిపాయ ముక్కల కోసం... నూనె-నాలుగు పెద్ద చెంచాలు, ఉల్లిపాయలు-ఏడెనిమిది (సనననగా ముక్కలుగా)

**దమ్ బిర్యానీ కోసం :** బాస్మతి బియ్యం-కెజి, నూనె-చెంచా, నెయ్యి-మూడు పెద్ద చెంచాలు, మసాలాదినుసులు (దాల్చిన చెక్క, ఇలాచీ, బిర్యానీ ఆకులు), కుంకుమపువ్వు కలిపిన పాలు- కొన్ని .



**తయారీ :** వెడల్పాంటి గిన్నెలో మటన్, అల్లం వెల్లుల్లి ముద్ద, నిమ్మరసం, పసుపు, కారం, గరం మసాలా, ఉప్పు, పచ్చిమిరపకాయ ముక్కలు వేసి బాగా కలపాలి. దీనికి పెరుగు పచ్చిబొప్పాయి తురుము జత చేయాలి. ఇందులోనే కొత్తిమీర, పుదీనా ఆకులు, వేయించిన ఉల్లిపాయ ముక్కలు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని దాదాపు ఏడెనిమిది గంటలు ఫ్రిజ్‌లో పెట్టాలి. పొయ్యి వెలిగించి పాన్ పెట్టి కాస్త నూనె వేసుకోవాలి. అది వేడయ్యాక ఉల్లిపాయ ముక్కలను వేసి కరకరలాడే వరకు వేయించాలి. మరోవైపు బియ్యానినన అరగంట నానబెట్టాలి. పొయ్యి వెలిగించి గిన్నె పెట్టి ఎక్కువ మొత్తంలో నీళ్లు పోయాలి. అవి మరిగేటప్పుడు బియ్యం వేసుకోవాలి. కొద్దిగా ఉప్పు జత చేయాలి. మరో పొయ్యి మీద మందమైన అడుగు ఉండే పెద్ద పాత్ర పెట్టి నూనె, నెయ్యి వేసికోవాలి. దీంట్లో గరంమసాలా దినుసులు, మారినేట్ చేసిన మటన్ వేసి అయిదు నిమిషాలు ఉడికించాలి. కొత్తిమీర, పుదీనా, మూడొంతులు ఉడికించిన బియ్యంతోపాటు, కుంకుమపువ్వుపాలు జత చేయాలి. దీనిపై మరోపొర బియ్యం, కుంకుమపువ్వు పాలు పోసి, కొత్తిమీర, పుదీనా, వేయించిన ఉల్లిపాయ ముక్కలు వేసి మూత పెట్టాలి. మూత అంచును గోదుమ పిండితో పూర్తిగా మూసేయాలి. మూతపై ఏదైనా బరువు పెట్టాలి. ఈ గిన్నెను చిన్నమంటపై 45 నిమిషాల నుంచి గంటపాటు ఉడికించాలి. ఆ తర్వాత సర్వింగ్ బౌల్‌లోకి తీసుకుని మరిన్ని వేయించిన ఉల్లిపాయ ముక్కలు ఉడికించిన గుడ్ల2తో గార్నిష్ చేసుకుంటే టేస్టీ టేస్టీ మటన్ బిర్యానీ రెడీ.

## చికెన్ బిర్యానీ

**కావాల్సినవి :** చికెన్ ముక్కలు-కిలో, బాస్మతి-కిలో, వేయించిన ఉల్లిపాయ ముక్కలు-కప్పు, పచ్చిమిరపకాయలు-ఏడెనిమిది, మసాలా దిను సులు-కొన్ని, నిమ్మరసం, అల్లంవెల్లుల్లి ముద్ద, జీలకర్ర ధనియాల పొడి, బిర్యానీ మసాలా, జీలకర్ర పొడి ధనియాల పొడి.

**తయారీ:** ఇప్పుడువేయించిన ఉల్లిపాయ ముక్కలు, కాస్తంత నూనె వేసి మరోసారి కలియబెట్టాలి. దీన్ని గిన్నెలో సమానంగా పరిచి పెరుగు పోయాలి. దీంట్లో మసాలా దినుసులు (బిర్యానీ ఆకు, మిరియాలు, దాల్చి చెక్క, ఇలాచీ, లవంగాలు, జాపత్రి) వేసి



గంటపాటు నానబెట్టాలి. వేరొక గిన్నెలో బియ్యాన్ని ఇరవై నిమిషాలు నానబెట్టాలి. స్టవ్ వెలిగించి గిన్నె పెట్టి నీళ్ల పోసి (కప్పు బియ్యానికి నాలుగు కప్పుల చొప్పున) ఉప్పు వేసి మరిగించాలి. ఇందులో షాజీరా వేసి, కాస్తంత నూనె పోయాలి, నీళ్ల మరుగుతున్నప్పుడు బియ్యం వేసి ఓసారి కలపాలి. మూడొంతులు ఉడికిన తర్వాత మంటను చిన్నగా చేసి చిల్లుల గరిటెతో అన్నాన్ని తీస్తూ చికెన్ మిశ్రమంలో పొరలా వేసుకోవలి. దీనిపై వేయించిన ఉల్లిపాయ ముక్కలు కొత్తిమీర, పుదీనా తరుగు, నిమ్మరసం వేసుకోవాలి. దీంట్లో గులాబీ నీళ్ల పోసుకోవాలి. వీటిపై మరోసారి అన్నాన్ని పొరలా వేసుకోవాలి. చివరగా పుదీనా, ఉల్లిపాయ తరుగు, కుంకుమపువ్వు పాలు, నెయ్యి వేసుకోవాలి. మూత పెట్టి అంచులను గోధుమపిండితో పూర్తిగా మూసి, ఏదైనా బరువును పెట్టాలి. మొదట పద్ది నిమిషాలు మంట పెద్దగా, ఆ తర్వాత మరో పదినిమిషాలు మధ్యస్థంగా, చివరికి చిన్నగా పెట్టుకోవాలి. అంతే ఘుమఘుమలాడే చికెన్ దమ్ బిర్యానీ రెడీ.

## ఫిష్ బిర్యానీ



**కావాల్సినవి :** చేప ముక్కలు-ఏడెనిమిది, బాస్మతి బియ్యం-అరకిలో, టొమాటో ప్యూరీ-చిన్న కప్పు, అల్లంవెల్లుల్లి ముద్ద-చెంచాన్నర, వేయించిన ఉల్లిపాయ ముక్కలు-కప్పు కరివేపాకు-రెండు రెమ్మలు, పెరుగు-రెండు చెంచాలు, కారం-పెద్ద చెంచా, పసుపు-పావు చెంచా, గరంమసాలా-చెంచా, సన్నగా తరిగిన పుదీనా, కొత్తిమీర కొద్దిగా, పచినచమర్చి అయిదారు, నూనె-నాలుగైదు చెంచాలు, మసాలా దినుసులు-కొన్ని, నిమ్మరసం-రెండు చెంచాలు, ఉప్పు-తగినంత.

**తయారీ :** చేప ముక్కలను శుభ్రం చేసి నిమ్మరసం, పసుపు, ఉప్పు వేసి బాగా కలిపి పక్కన పెట్టుకోవాలి. పొయ్యి మీద గిన్నె పెట్టి నీళ్ళు పోసి మరిగించాలి. ఈ నీళ్లలో లవంగాలు, ఇలాచీలు, షాజీరా, దాల్చిన చెక్క, ఉప్పు వేయాలి. ఇందులోనే కడిగిపెట్టుకున్న బియ్యాన్నీ వేసి ముప్పావు వంతు వరకు ఉడికించాలి. మరో పాన్ టొమాటో పేస్ట్, అల్లంవెల్లుల్లి ముద్ద, వేయించిన ఉల్లిపాయ ముక్కలు, కరివేపాకు, పెరుగు, ఉప్పు, కారం, పసుపు, గరంమసాలా, సన్నగా తరిగిన పుదీనా, కొత్తిమీర, పచ్చిమిర్చి ముక్కలు, నూనె, నిమ్మరసం వేసి కలపాలి. ఈ గిన్నెను పొయ్యి మీద పెట్టి చిన్నమంటపై పది నిమిషాలు ఉడికించాలి. కూర నుంచి నూనె బయటకు వచ్చే వరకు ఉడికించాలి. ఆ తర్వాత చేప ముక్కలను వేసి కొన్ని నీళు పోసి అయిదు నిమిషాలు ఉడికించాలి. దీనిపై ముప్పావు వంతు ఉడికించిన అన్నం నెయ్యి వేసుకోవాలి. మూత పెట్టి పావుగంటపాటు చిన్న మంటపై ఉడికించుకోవాలి. అంతే బిర్యానీ రెడీ.

## ప్రాన్స్ బిర్యానీ




**కావాల్సి నవి :** బాస్మతి బియ్య-కప్పున్నర, రొయ్యలు-రెండు కప్పులు, నక్షత్ర పువ్వు- ఒకటి, లవంగాలు-మూడు, మిరాయాలు- నాలుగైదు చెంచాలు, పచ్చిమిర్చి-మూడు, పుదీనా తురుము-రెండు పెద్ద చెంచాలు, అల్లంముక్కలు, వెల్లుల్లి రెబ్బలు-నాలుగైదు చొప్పున, కొత్తిమీర-కొద్దిగా, నెయ్యి-అరకప్పు, ఉల్లిపాయలు-మూడు (సన్నగా), కుంకుమపువ్వు పాలు-రెండు చెంచాలు, అల్లం ముక్కలు-కొన్ని.

**తయారీ :** పొయ్యి మీద గిన్నె పెట్టి, నీళ్లు పోసి అవి వేడయ్యాక అందులో బాస్మతి బియ్యం, నక్షత్రపువ్వు, లవంగాలు, మిరియాలు, బిర్యానీ ఆకులు, ఉప్పు వేసి ఉడికించాలి. మరొక గిన్నెలో రొయ్యలు, నిమ్మరసం, ఉప్పువేసి కలిపి పెట్టుకోవాలి. బ్లెండర్‌లో పచ్చి కొబ్బరి తురుము, పచ్చిమిరపకాయలు, పుదీనా, కొత్తిమీర, అల్లం, వెల్లుల్లి ముక్కలు వేసి కాసిన్ని నీళ్లు పోసి మెత్తగా బ్లెండ్ చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఓ పెద్ద గిన్నెలోకి తీసుకోవాలి. ఇందులో రొయ్యలు వేయించిన ఉల్లిపాయ ముక్కలను వేసి కలపాలి. ముప్పావవు వంతు ఉడికిన అన్నాన్ని నీళ్లు పారబోసి చిల్లుల గిన్నెలో వేసి పక్కన పెట్టుకోవాలి. పొయ్యి వెలిగించి పాన్‌లో నెయ్యి వేసి వేడయ్యాక ఉల్లిపాయ ముక్కలను వేసి వేయించాలి. వీటిపై మళ్లీ అననం, వేయించిన ఉల్లిపాయలు, సన్నగా చీల్చిన అల్లం ముక్కలు, గరంమసాలా వేసుకోవాలి.దీనిపై రొయ్యల మిశ్రమాన్ని వేయాలి. చివరగా మిగిలిన అన్నాన్ని వేసి..దీనిపై వేయించిన ఉల్లపాయ ముక్కలు,గరంమసాలా , అల్లం ముక్కలు కాస్తంత నెయ్యి, కుంకుమపువ్వు పాలు, పుదీనా వేసి మూత పెట్టేయలి. దీన్ని ఇరవై నిమిషాలు మగ్గించాలి. ఆ తర్వాత పొయ్యి కట్టేసి మరో ఇరవై నిమిషాలు గిన్నెను అలాగే ఉంచాలి. అందులోని ఆవిరికి రొయ్యలు పూర్తిగా ఉడికిపోతాయి. □

# దేవుడి ప్రేమ గొప్పది..

అంతర్వాణి



'యెహోవా ఉత్తముడని రుచి చూచి తెలిసికొనుడి ఆయనను ఆశ్రయించు నరుడు ధన్యుడు..ఆయన యందు భయభక్తులు ఉంచువానికి ఏమియు కొదువలేదు, సింహపు పిల్లలు లేమిగలవై ఆకలిగొనును యెహోవాను ఆశ్రయించువారికి ఏ మేలు కొదువయై యుండదు' (కీర్తన 36: 8,9,10). సువార్త పేరుతో క్రైస్తవులు ఇతర మతస్తులను మతమార్పిడులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తుంటారు. ఆరోపణలే కాదు, దౌర్జన్యాలు, దాడులు, హింసలకు పాల్పడుతున్నారు. చర్చిలపై దాడులు చేస్తూ, వాటిని తగులబెట్టి, ధ్వంసం చేస్తున్నారు. అయినా క్రైస్తవులు దాడులకు ప్రతిదాడులు పూనుకోవడం లేదు. తమపై జరుగుతున్న దాడులను శాంతియుతంగా ఖండిస్తూ, నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. సరే, దేవుడి గురించి బోధిస్తూ, ఎవరూ ఎవరినీ బలవంతంగా మతమార్పిడులకు పాల్పడలేరు. తాము నమ్మిన దేవుడిని, మతాన్ని మార్చడం ఎవరితరం కాదు. అయితే యెహోవా దేవుడు, యేసుక్రీస్తు నిజమైన దేవుడని, ఆయన సర్వమానవాళి కోసం మరణించాడని, దృఢంగా విశ్వసించేవారు తప్పనిసరిగా ప్రభువును వెంబడిస్తారు.

యేసుక్రీస్తును వెంబడించడం అంటే మతాన్ని స్వీకరించడం కాదు, ఆయనను వెంబడించడం. ఎందుకంటే యేసుప్రభువే మార్గం, సత్యం, జీవమని స్వయంగా ప్రభువే చెప్పారు. యెహోవా ఉత్తముడని రుచి చూడమని దావీదు తన అనుభవాన్ని చెబుతున్నాడు. దేవుడంటే గుడ్డిగా నమ్మడం కాదు. ఆయన ప్రేమను, రక్షణను రుచిచూడమని దేవుడి వాక్యం సెలవిస్తున్నది. ఆయనను ఆశ్రయిస్తే ఏ కొరత ఉండదు, సమస్యలు ఏవైనా వాటన్నింటిలో నుండి దేవుడే పరిష్కారం చూపుతాడు. ఆయన పరిష్కరించలేని సమస్య అంటూ ఏవీ లేవు. అన్నింటికంటే ఆయన తన ప్రాణాల్ని మనకోసం ఇచ్చాడు. ఈ త్యాగం ఎంతో గొప్పది. మనం సదా తనతో కూడా రాజ్యం ఏలాలని, తనతో ఉండేందుకు మనల్ని తీసుకునేపోయేందుకు మళ్లీ రానై ఉన్నాడు. కాబట్టి దేవుడు ప్రేమ, త్యాగాన్ని రుచి చూడాలి. దేవుడి రాకడ చాలా సమీపంగా ఉంది. ఆయన రాకడకు అన్ని సూచనలు కనిపిస్తున్నాయి. కాబట్టి వ్యర్థమైనవాటిపై మనస్సు ఉంచుకోకుండా, దేవుడిపై మనసు, దృష్టిని పెట్టి, ఆయనను సేవిద్దాం.

-పి.వాణిపుష్ప

## రచనలకు ఆహ్వానం

మార్చినెల అనగానే 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' అని మనకందరికీ తెలిసిందే. మహిళలు అన్నిరంగాల్లో శరవేగంగా ముందుకు దూసుకెళ్తున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక, శాస్త్ర, సాంకేతిక, సైన్యం తదితర రంగాల్లో స్త్రీలు సాధిస్తున్న విజయాలు, ఎదుర్కొంటున్న సమస్యలపై రచనలు రాసి మాకు పంపండి. సొంతంగా రాసిన రచనలుగా ఉండాలి, కాపీ కొట్టి నవిగా ఉండ కూడదు. ఆసక్తిగల వారు వెంటనే పంపగలరు. మా చిరునామా: 'చెలి', వార్త, ఎడిటర్, 396, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్, తెలంగాణ. ఈ మెయిల్ : cheli@vaartha.com

# ప్యారిస్ ఒలింపిక్స్‌పైనే భారత బాక్సర్లు ఫోకస్



**న్యూఢిల్లీ:** ప్యారిస్ ఒలింపిక్స్ టార్గెట్‌గా భారత స్టార్ బాక్సర్లు పోటీపడుతున్నారు. ఏడుగురు పురుషులు, ఇద్దరు మహిళలతో కూడిన భారతబాక్సర్ల బృందం వరల్డ్ క్వాలిఫికేషన్ టోర్నమెంట్‌లో తాడోపేడో తేల్చుకోనుంది. మార్చి 3న ఇటలీలో మొదలయ్యే మొదటి క్వాలిఫికేషన్ టోర్నీలో స్టార్ బాక్సర్లు శివథాపా, దీపక్ భోర్లా, నిషాంత్‌దేవ్‌లో తమ పంచ్ పవర్ చూపేందుకు తహతహలాడుతున్నారు.

ఒలింపిక్స్ బాక్సింగ్ విభాగంలో 49 బెర్తులు ఖాళీగా ఉన్నాయి. ఈ టోర్నీలో కనీసం సెమిఫైనల్ చేరినా విశ్వక్రీడల బెర్తు దక్కడం ఖాయం. అయితే భారత బాక్సర్లకు క్వాలిఫికేషన్ రౌండ్‌లో గట్టిపోటీ ఎదురవు తుంది. ఎందుకంటే ఎబుర్జెన్ మార్టినెజ్ (కొలంబియా) జపాన్‌కు చెందిన టొమోయ త్సూబోల్, కజకిస్థాన్‌కు చెందిన సబిర్‌ఖాన్, వెనిజిలాకు చెందిన యోఎల్ ఫినోల్ వంటి హేమాహేమీలు ఈ టోర్నీలో బరిలోకి దిగుతున్నారు. భారత స్క్వాడ్ మహిళల్లో 60 కిలోల్లో జైస్మిన్ లంబమోరియా, 66కిలోల బరువున్న అంకుశిత బోరోలున్నారు. 51 కిలోల పురుషుల్లో దీపక్ భోరియా, మహ్మద్ హుసాముద్దీన్ 57 కిలోలు, శివథాపా 63.5 కిలోలు, సంజీత్ 92 కిలోలు, నిశాంత్‌దేవ్ 71 కిలోలు, లక్ష్యచాహర్ 80 కిలోలు, నరేంద్ర బెర్వాల్ 91 ప్లస్ కిలోల విభాగంలో పోటీపడుతున్నారు.







# ఐపిఎల్‌ప్రాక్టీస్‌వల్లే శ్రేయస్‌పై వేటు!

**న్యూఢిల్లీ:** తనకు తగిలిన గాయాన్ని సాకుగా చూపించి రంజీమ్యాచ్‌లకు దూరంగా ఉన్న అయ్యర్ ఐపిఎల్‌కోసం ప్రాక్టీస్‌చేస్తుండటంతో బిసిసిఐ ఆగ్రహానికి గురయ్యాడు. అయ్యర్ ఇంగ్లండ్‌తోజరిగిన రెండు టెస్టుల్లోనూ పాల్గొన్నాడు. గాయం కారణంగా జట్టుకు దూరం అయిన ఆతడికి వార్షిక కాంట్రాక్టులో చోటివ్వకుండా బిసిసిఐ పక్కనపెట్టేసింది. ఇందుకు పలు కారణాలున్నాయి. రంజీ టోర్నీ క్వార్టర్‌ఫైనల్‌లో ముంబయి తరపున ఆడాలని బిసిసిఐ కోరగా ఫిట్‌నెస్‌తోలేనని తెలిపి ఐపిఎల్‌లో తాను కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న కోల్‌కత్తాజట్టుతో చేరి ప్రాక్టీస్ చేస్తున్నట్లు గుర్తించింది. బిసిసిఐ సెలక్టర్ చీఫ్ అజిత్ అగార్కర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేయడంతో ఆతడికి సెంట్రల్ కాంట్రాక్టు దక్కలేదని తెలుస్తోంది. గాయాన్ని సాకుగా చూపి మ్యాచ్‌లకు దూరంగా ఉన్న అయ్యర్ ఐపిఎల్‌కోసం ప్రాక్టీస్‌చేయడంవల్లనే ఆతడిపై వేటువేసారు. ఇషాన్‌కిషన్, శ్రేయస్ అయ్యర్‌ను వార్షిక కాంట్రాక్టు ఒప్పందానికి ఈసారి పరిగణనలోకి తీసుకోవడంలేదు. ఆటగాళ్లు జాతీయ జట్టుకుప్రాతినిధ్యం వహించని సమయాల్లో దేశవాళీ టోర్నీల్లో కచ్చితంగా ఆడాలని బిసిసిఐ వెల్లడించింది. రంజీ క్వార్టర్స్‌లో ఆడకపోవడంతో వార్షిక కాంట్రాక్టు కోల్పోయిన శ్రేయస్ తమిళనాడుతో జరిగే సెమీఫైనల్ మ్యాచ్‌కు అందుబాటులో ఉంటాడని తెలుస్తోంది.

# ప్రక్షాళన దిశగా ఆరెంజ్ ఫ్రాంచైజీ
## కెప్టెన్‌గా ప్యాట్‌కమిన్స్!





**హైదరాబాద్:** ఐపిఎల్ సందడి మొదలవుతోంది. ఈనెల 22నుంచి ప్రారంభం అయ్యే ఐపిఎల్ 17వ సీజన్‌కు ఫ్రాంచైజీలు కసరత్తులు ముమ్మరంచేసాయి. సిఎస్కే ప్రాక్టీస్ షురూచేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకూడా కీలకనిర్ణయాలు తీసుకుంది. ప్యాట్ కమిన్స్‌కు సారధి బాధ్యతలు అప్పగిస్తోంది. బౌలింగ్ బ్యాటింగ్‌తోపాటు కెప్టెన్సీ సమర్థంగా నిర్వర్తించే సత్తా ఉన్న కమిన్స్‌కోసం సన్‌రైజర్స్ 20.50 కోట్లు కుమ్మరించింది. దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లోసన్‌రైజర్స్ ఈస్టరన్‌కేఫ్‌ను మార్క్‌రమ్ గట్టిగా నడిపించినా ఐపిఎల్‌లో సత్తా చాటలేక పోతున్నాడు. గతసీజన్‌లో హైదరాబాద్ పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగున నిలిచింది. మరో వైపు 17వ సీజన్‌ప్రారంభానికి ముందు సన్‌రైజర్స్‌కు షాక్ తగిలింది. బౌలింగ్ కోచ్ డేల్ స్టెయిన్ ఈసీజన్‌నుంచి తప్పుకుంటున్నాడు. కొత్తకెప్టెన్‌తోపాటు కొత్త బౌలింగ్ కోచ్‌ను మరికొన్ని రోజుల్లో ఆరెంజ్ ఆర్మీ నియమించుకుంటుంది. ఇప్పటికే జట్టులో ఎయిడెన్ మార్క్‌రమ్, అబ్దుల్ సమద్, రాహుల్‌త్రిపాఠి, గ్లెన్‌ఫిలిప్స్, హెన్రిచ్‌క్లాసెన్, మయాంక్‌అగర్వాల్, అన్మోల్‌ప్రీత్ సింగ్, ఉపేంద్రయాదవ్, నితీష్‌రెడ్డి, షాబాజ్ అహ్మద్, అభిషేక్‌శర్మ, మార్కోజాన్సన్, వాషింగ్టన్ సుందర్; సాన్‌వీర్‌సింగ్, భువనేశ్వర్ కుమార్, యాంక్ మార్కండే, ఉమ్రాన్ మాలిక్, నటరాజన్, ఫజహుల్‌హక్‌ఫరూఖీ, ట్రావిస్ హెడ్, వనిందు హసరంగ, ప్యాట్‌కమిన్స్, జయదేవ్ ఉనద్కత్, ఆకాశ్‌మహరాజ్‌సింగ్; జాతవేద్ సుబ్రహ్మణియన్‌లుంటారు.



# ఆటకోసం రాజకీయాలకు గంభీర్ గుడ్‌బై!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 17వ సీజన్‌కుముందు భారత మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్ రాజకీయాలకు స్వస్తిచెప్పాడు. ఎంపిగా కొనసాగుతున్న ఆతడు వచ్చే ఎన్నికల్లో పోటీచేయకూడదని నిర్ణయించుకున్నాడు. ఎక్స్‌వేదికగా తనను రాజకీయాల నుంచి ఎన్నికలలో పోటీనుంచి దూరంగా ఉంచాలని బిజెపి పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డాకు విజ్ఞప్తి చేసాడు. నన్ను రాజకీయ విధులనుంచి తప్పించాలని గౌరవనీయ జెపినడ్డాను కోరుతున్నా. ఇకపై నేను క్రికెట్‌పై పూర్తిగా దృష్టిసారించాలనుకుంటున్నా. ఎంపిగా ప్రజలకు సేవచేసే అవకాశం ఇచ్చినందుకు ప్రధానిమోడీ, అమిత్‌షాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నా జైహింద్ అని గంభీర్ తనపోస్టులో రాసాడు. గత ఎన్నికల్లో గంభీర్ ఉత్తరఢిల్లీనుంచి బిజెపి ఎంపిగా గెలిచాడు.

అప్పటినుంచి ఎంపిగా క్రికెట్‌కోచ్‌గా కొనసాగాడు. లెజెండ్స్‌క్రికెట్ లీగ్‌లో ఆడటమే కాకుండా స్టార్ స్పోర్ట్స్ కామెంట్రేటర్‌గా విధులు నిర్వహించాడు. ఎంపిగా ఉన్న సమయంలో క్రికెట్‌పైనే ఎక్కువ దృష్టిపెట్టాడన్న విమర్శలు ఆతనిపై ఉన్నాయి.

# కిషన్‌వ్యవహారశైలిపై బిసిసిఐ సీరియస్

**న్యూఢిల్లీ:** స్టార్‌క్రికెటర్ ఇషాన్ కిషన్ వ్యవహార శైలిపై బిసిసిఐ సీరియస్‌గా ఉంది. అందువల్లనే ఆతడికి సెంట్రల్ కాంట్రాక్టులో చోటివ్వలేదని తెలుస్తోంది. ఇంగ్లండ్‌తో సిరీస్‌కు ప్రయత్నించినా అందుబాటులో లతేకపోవడం తోనే సెంట్రల్ కాంట్రాక్టు ఇవ్వకపోవడానికి ప్రధాన కారణంగా క్రికెట్ వర్గాలు చెపుతున్నాయి. దక్షిణాఫ్రికా పర్యటనమధ్యలోనే వ్యక్తిగత కారణాలతో జట్టు నుంచి బయటకొచ్చేసిన ఇషాన్ దుబాయ్‌లో పార్టీకి వెళ్లడం సెలక్టర్లకు నచ్చలేదు. ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కైనా అందుబాటులో ఉంటాడని భావిస్తే దానికి దూరంగా ఉన్నాడు. మరోవైపు ఐపిఎల్‌కోసం సిద్ధం అవుతున్న విడియోలు వైరల్ అయ్యాయి. దేశవాళీ క్రికెట్ ఆడాలనిసూచించినా నిర్లక్ష్యంచేసి లీగ్‌కోసం ప్రాక్టీస్‌చేసుకోడం బిసిసిఐకి ఆగ్రహం పెంచింది. అందువల్లనే సెంట్రల్ జాబితాలో స్థానం ఇవ్వలేదని తెలుస్తోంది. జాతీయ జట్టుకు దూరంగా ఉండి మళ్లీ రావాలంటే దేశవాళీ క్రికెట్ ఆడాల్సిందేనన్న రాహుల్‌ద్రవిడ్ సూచలనను కూడా ఇషాన్ పట్టించుకోలేదు. ఇంగ్లండ్ సిరీస్‌కు సంప్రదించినా సరైన స్పందన రాలేదని తెలుస్తోంది. అందువల్లనే ఇషాన్‌కు సెంట్రల్ కాంట్రాక్టు జాబితాలో చోటివ్వలేదని తెలుస్తోంది.

# ఐపిఎల్‌తో రిషబ్‌పంత్ రీఎంట్రీ: గంగూలీ





**న్యూఢిల్లీ:** రోడ్డుప్రమాదంలో గాయపడి ఏడాదిపాటు ఆటకు దూరమైన క్రికెటర్ రిషబ్‌పంత్ ఈ ఐపిఎల్‌లో ఆడతాడని ఢిల్లీ కేపిటల్స్ జట్టు డైరెక్టర్ భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ వెల్లడించారు. పంత్‌కు మార్చి 5న జాతీయ క్రికెట్ అకాడమీ నుంచి అనుమతి లభించే అవకాశం ఉందని, ఆ తర్వాత మార్చి 22నుంచి ప్రారంభమయ్యే ఐపిఎల్‌కోసం జట్టు కెప్టెన్‌పై మేనేజ్‌మెంట్ ఆలోచిస్తుందన్నారు. మార్చి ఐదున పంత్‌కు అనుమతి లభించనివ్వండి వెంటనే జట్టులోచేరతాడు. అప్పుడే కెప్టెన్సీ గురించి మాట్లాడతామని అతడికి సుదీర్ఘమైన కెరీర్ ఉందని, మ్యాచ్‌లవారీగా పంత్ ఆటను చూస్తామని, ఇప్పుడే అంచనా వేయలేమని గంగూలీ అన్నాడు. వికెట్‌కీపింగ్ బాధ్యతలనుంచి తప్పుకుని బ్యాటర్‌గానే పంత్ కొనసాగనున్నాడు. దీనిపై మాట్లాడుతూ జట్టులో అనేకప్రత్యామ్నాయ ఆటగాళ్లు ఉన్నారన్నారు. వికెట్‌కీపింగ్‌లో కుమార్ కశాగ్రా, రిక్కిభుయ్, షాయ్‌హోప్, ట్రిస్టన్‌స్టబ్స్ ఉన్నారు. పంత్‌ఫిట్‌గా తిరిగొస్తే జట్టుకు మరింత బలం అవుతుందని, అన్ని ఫార్మాట్లలోప్రతిభ చూపిన ఆటగాళ్లుమాజట్టులో ఉన్నారన్నాడు. అయినా పంత్ టీమ్‌లో చాలాముఖ్య మైనవాడని, ఆతడు పూర్తిసీజన్ ఆడాలని ఆశిస్తున్నట్లు గంగూలీ అన్నాడు.

# గూగుల్ యాక్షన్‌కు కేంద్రం రియాక్షన్..

**న్యూఢిల్లీ, మార్చి 2:** బిల్లింగ్ విధానాలను పాటించకపోవడంపై టెక్ దిగ్గజం 'గూగుల్' కొన్ని భారతీయ కంపెనీల మధ్య ఏర్పడిన వివాదం గురించి చర్చించడానికి ఐటి మంత్రి 'అశ్విని వైష్ణవ్' సోమవారం మార్చి 4 గూగుల్ ప్రతినిధులను ఆహ్వానించారు.

సర్వీస్ ఫీజు చెల్లింపులపై వివాదాలను పేర్కొం టూ గూగుల్ భారతీయ కంపెనీ 10 యాప్‌ల ను తొలగించడానికి సిద్ధమైంది. ఇందులో భారత్ మ్యాట్రిమోనీ, జాబ్ సెర్చ్ యాప్ నౌక్రి వంటివి కూడా ఉన్నాయి. అయితే గూగుల్ చేపట్టిన ఈ చర్యకు కంపెనీలు కొంత అసహనం వ్యక్తం చేశాయి. అభివృద్ధి చెందుతున్న స్టార్టప్‌లను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని, గూగుల్ అధికారులతో చర్చ జరిపిన తర్వాత సానుకూలమైన ఫలితం రావచ్చని, తప్పకుండా ఈ కంపెనీలను రక్షించడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి 'అశ్విని వైష్ణవ్' తన ఆశాభావం వెల్లడించారు. భారత దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన మ్యాట్రిమొనిడాట్‌కమ్, భారత్ మ్యాట్రిమొని, జోడి వంటి యాప్స్ సంభావ్యతను వివరిస్తూ, భారతదేశ ఇంటర్నెట్‌కు ఇది చీకటి రోజుగా పేర్కొన్నారు. ఒక్క భారత్ మ్యాట్రియోని మాత్రమే 50 మిలియన్లకు పైగా డౌన్‌లోడ్‌లను కలిగి ఉందని ఆయన పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత కూడా యాప్ డెవలపర్లు నిబంధనలను ఉల్లంఘించినట్లు, ఈ కారణంగానే ఆ యాప్‌లను తొలగించనున్నట్లు స్పష్టం చేసింది. ఆండ్రాయిడ్ ప్లాట్‌ఫారమ్








ద్వారా భారతీయ మార్కెట్లో 94శాతం వాటాను కలిగి ఉన్న టెక్ దిగ్గజం త్వరలో ఐటి మంత్రిని కలిసిన తర్వాత ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందనేది తెలుస్తుంది.

## ప్లే స్టోర్ నుంచి నౌకరీ, 99 ఏకర్స్ ఔట్..

**న్యూఢిల్లీ, మార్చి 2:** సర్వీసు ఫీజు చెల్లింపులపై వివాదం తలెత్తిన నేపథ్యంలో, భారత్‌లోని తన ప్లే స్టోర్ నుంచి కొన్ని యాప్‌లను గూగుల్ తొలగిస్తోంది. ఈ క్రమంలోనే తమ సంస్థకు చెందిన నౌకరీ, నౌకరీ రిక్రూటర్, నౌకరీగల్ఫ్, 99ఏకర్స్, శిక్షా మొబైల్ అప్లికేషన్లను గూగుల్ డీలిస్ట్ చేసినట్లు ఇన్ఫోఎడ్జ్ లిమిటెడ్ శనివారం వెల్లడించింది. 'ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే గూగుల్ మా కంపెనీ యాప్‌లను ప్లే స్టోర్ నుంచి తొలగించింది. మాతో పాటు ఇతర సంస్థల మొబైల్ అప్లికేషన్లు కూడా ఇదే పరిస్థితి ని ఎదుర్కొంటు న్నాయి. ఇప్పటికే మా యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకున్న యూజర్లు యథావిధిగా వాటిని వినియోగించుకోవచ్చు. ఇతర యాప్ స్టోర్ల నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న వారికీ ఎలాంటి ఇబ్బంది ఉండదు. తదుపరి కార్యాచరణపై మేం చర్చలు ప్రారంభించాం. వీలైనంత త్వరగా గూగుల్ ప్లే స్టోర్‌లో మా యాప్‌లను పునరుద్ధరించేలా చర్యలు తీసుకుంటాం' అని బిఎస్ఇ ఫైలింగ్ సందర్భంగా ఇన్ఫోఎడ్జ్ వెల్లడించింది. 15-30శాతంగా ఉన్న ఛార్జీల వ్యవస్థను తొలగించాలని కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఆదేశాలు జారీ చేయడంతో గూగుల్ ప్రస్తుతం 11-26శాతం ఫీజును వసూలుచేస్తోంది. వీటిపై సుప్రీంకోర్టు ఎటువంటి ఊరట ఇవ్వకపోయినా, కొన్ని సంస్థలు ఫీజులు చెల్లించడం లేదని గూగుల్ పేర్కొంది. ఈ మేరకు 10 కంపెనీలపై చర్యలు చేపట్టింది. వాటి మొబైల్ యాప్‌లను ప్లే స్టోర్ నుంచి తొలగిస్తోంది. సుప్రీంకోర్టులో గూగుల్ ప్లే స్టోర్ విధానాలను సవాలు చేస్తున్న సంస్థల్లో మ్యాట్రిమోనిడాట్‌కామ్, షాదీడాట్‌కామ్, ఇన్ఫోఎడ్జ్, అన్‌అకాడమీ, ఆహా, డిస్నీప్లస్ హాట్‌స్టార్, ట్రూలీ మ్యాడ్లీ, క్యాక్‌క్వాక్, స్టేజ్, కుటుంబ్, టెస్ట్‌బుక్ తదితర కంపెనీలు న్నాయి.





# రిలయన్స్, డిస్నీ మధ్య డీల్ ఓకే

**ముంబై, మార్చి 2:** రిలయన్స్ ఇండస్ట్రీస్, వాల్ట్ డిస్నీల మధ్య ఒప్పందం కుదిరింది. తమ మీడియా వ్యాపారాలైన వయాకామ్ 18, స్టార్ ఇండియా విలీనానికి ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఒప్పందంలో భాగంగా రిలయన్స్‌కు చెందిన వయాకామ్ 18, స్టార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో విలీనం కానుంది. జాయింట్ వెంచర్‌కు రిలయన్స్ ఇండస్ట్రీస్ నేతృత్వం వహిస్తుంది. ఈ మీడియా వెంచర్‌కు ముఖేశ్ అంబానీ సతీమణి నీతా అంబానీ చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. వాల్ట్ డిస్నీ ఉదయ్ శంకర్ వైస్ ఛైర్మన్‌గా ఉంటారు. ఈ ఒప్పందానికి నియంత్రణ సంస్థలు, వాటాదారుల నుంచి ఆమోదం లభించాల్సి ఉంది. 2024 చివరి త్రైమాసికంలో గానీ, 2025 తొలి త్రైమాసికానికి ఈ ప్రక్రియ పూర్తికానుంది. విలీనం తర్వాత సంస్థ దేశంలోని దిగ్గజ వినోద రంగ సంస్థల్లో ఒకటిగా నిలవనుంది. ఈసంస్థకు స్టార్ ఇండియా నుంచి ఎనిమిది భాషల్లో 70 ఛానళ్లు, రిలయన్స్‌కు చెందిన వయాకామ్ 18 నుంచి 38 ఛానళ్లు కలిపి మొత్తం 120టెలివిజన్ ఛానెళ్లు ఉన్నాయి. ఇవన్నీ ఒకే గొడుకు కిందకు రానున్నాయి. ఇవి కాకుండా డిస్నీ హాట్‌స్టార్, జియో సినిమా పేరుతో రెండు స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లు ఉండనున్నాయి. భారత వినోద పరిశ్రమలో సరికొత్త శకానికి ఈ ఒప్పందం ద్వారా నాంది పలికినట్లు అయిందని రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ముఖేశ్ అంబానీ పేర్కొన్నారు. తమ వ్యాపారాభివృద్ధితో పాటు దేశంలోని ప్రేక్షకులకు సరసమైన ధరకే కంటెంట్‌ను అందించడం వీలు పడుతుందని చెప్పారు.





# 98% వెనక్కి వచ్చిన రూ.2వేల నోట్లు


**ముంబై, మార్చి 2:** మే 19, 2023 నాటికి చెలామణిలో ఉన్న రూ.2వేల నోట్లలో 97.62శాతం బ్యాంకింగ్ వ్యవస్థలోకి తిరిగి వచ్చినట్లు ఆర్‌బిఐ తెలిపింది. రూ.2వేల నోట్ల ఉపసంహరణ 2023 మే 19న ప్రకటించారు. ఆ సమయంలో రూ.3.56 లక్షల కోట్ల విలువైన రెండువేల నోట్లు చెలామణిలో ఉన్నాయి. ఫిబ్రవరి 29, 2024 సమయానికి చెలామణిలో ఉన్న మొత్తం నోట్ల విలువ రూ.8,470 కోట్లకు తగ్గిందని ఆర్‌బిఐ ఒక ప్రకటనలో తెలిపింది. సెంట్రల్ బ్యాంకు తన క్లీన్ నోట్ పాలసీలో భాగంగా అధిక విలువ కలిగిన నోట్లను చెలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది. రూ.2వేల నోట్లను డిపాజిట్ చేయడానికి, లేదా మార్చుకునే సదుపాయం అక్టోబర్ 7, 2023 వరకు దేశంలోని అన్ని బ్యాంకు బ్రాంచ్‌లలో అందుబాటులో ఉంది. అక్టోబర్ 9, 2023 నుంచి ఆర్‌బిఐ ఇష్యూ కార్యాలయాలు వ్యక్తులు, సంస్థల నుంచి రూ.2వేలు బ్యాంకు నోట్లను వారి బ్యాంకు ఖాతాలలో డిపాజిట్ చేయడానికి కూడా స్వీకరిస్తున్నాయని ఆర్‌బిఐ ఒక ప్రకటనలో తెలిపింది. ఇంకా దేశంలోని ప్రజలు తమ బ్యాంకు ఖాతాలకు క్రెడిట్ కోసం దేశంలోని ఏ పోస్టాఫీసు నుంచి అయినా, ఏదైనా ఆర్‌బిఐ ఇష్యూ ఆఫీసులకు ఇండియా పోస్ట్ ద్వారా రూ.2వేల నోట్లను పంపుతున్నారని తెలిపింది. 2016లో రూ.500, రూ.1000 నోట్ల చట్టబద్ధమైన టెండర్ స్థితిని ఉపసంహరించుకున్న తర్వాత ఆర్థిక వ్యవస్థ కరెన్సీ అవసరాన్ని త్వరగా తీర్చడానికి ఆర్‌బిఐ నవంబరు 2016లో రూ.2వేల నోట్లను ప్రవేశపెట్టింది. ఇతర డినామినేషన్లలోని నోట్లు తగిన పరిమాణంలో అందుబాటులోకి వచ్చిన తర్వాత రూ.2వేల నోట్లను ప్రవేశపెట్టాలనే లక్ష్యం నెరవేరింది. 2018-19లో రూ.2వేల నోట్ల ముద్రణ నిలిచిపోయింది. ఇక నుంచి 2వేల రూపాయల నోట్లు చట్టబద్ధంగా కొనసాగుతున్నాయని ఆర్‌బిఐ స్పష్టం చేసింది.




# వాణిజ్యం

# అనంత్ మాటలకు ముఖేశ్ కన్నీటిపర్యంతం

**ముంబై, మార్చి 2:** భారత సంపన్నుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిపతి ముఖేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ, రాధికా మర్చంట్‌ల ప్రీ-వెడ్డింగ్ వేడుకలు గ్రాండ్‌గా జరుగుతున్నాయి. తొలిరోజు ఈవెంట్‌లో అనంత్ అంబానీ మాట్లాడారు. ఈ సందర్భంగా తన ఆరోగ్య సమస్యల గురించి చెబుతుండగా ముఖేశ్ తీవ్ర ఉద్వేగానికి లోనయ్యారు. తన కోసం ఈ ముందస్తు పెళ్లి వేడుకలను మరింత ప్రత్యేకంగా చేసేందుకు తన కుటుంబం చాలా కష్టపడిందని అనంత్ తెలిపారు. 'నా జీవితం పూర్తిగా పూలపాన్పు కాదు. ఎన్నో ముళ్లు గుచ్చుకున్న బాధనూ అనుభవించా. చిన్నప్పటి నుంచి చాలా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొన్నా. కానీ ఆ బాధను నేను మర్చిపోయేలా నా తల్లిదండ్రులు నాకు ఎల్లప్పుడు అండగా నిలిచారు. అనుకున్నది సాధించేలా నన్ను ప్రోత్సహించారు' అని చెప్పారు. కుమారుడి మాటలకు ముఖేశ్ కన్నీళ్లు పెట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.





# 6% పెరిగిన బుల్లెట్ హోల్‌సేల్ అమ్మకాలు

**న్యూఢిల్లీ, మార్చి 2:** ఐషర్ మోటార్స్‌లో భాగమైన ప్రముఖ లగ్జరీ బైకుల తయారీ కంపెనీ రాయల్ ఎన్‌ఫీల్డ్ అమ్మకాలపరంగా కీలక మైలురాయిని చేరినట్లు ప్రకటించింది. ఫిబ్రవరిలో హోల్‌సేల్ అమ్మకాల్లో 6శాతం వృద్ధితో 75,935 యూనిట్లను నమోదు చేసినట్లు కంపెనీ తెలిపింది. గత యేడాది ఇదే కాలంలో 71,544 యూనిట్ల అమ్మకాలను జరిపినట్లు అధికారులు తెలిపారు. దేశీయ విక్రయాలు ఫిబ్రవరిలో 5శాతం వృద్ధితో 67,922 యూనిట్లుగా నమోదు కాగా, ఇది గత యేడాది ఇదే నెలలో 64,436యూనిట్లుగా ఉంది. ఫిబ్రవరి 2023లో ఎగుమతులు 7,108యూనిట్లతో పోలిస్తే ప్రస్తుతం 13శాతం పెరిగి 8,013 యూనిట్లకు చేరుకున్నాయి. కంపెనీ సిఇఒ బి గోవిందరాజన్ మాట్లాడుతూ, గత కొన్ని నెలలుగా అమ్మ కాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా కొత్త మోడళ్లను లాంచ్ చేయడం, వాటి పని తీరు బాగా ఉండడం వల్ల ప్రస్తుత మోటార్ సైకిళ్ల బుకింగ్‌లు, రిటైల్‌లలో బలమైన వృద్ధి జరిగిందని అన్నారు. ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకోవడంతో అమ్మకాల పరంగా ఆశాజనకంగా ఉన్నాము, వచ్చే యేడాదిలో కూడా ఈ సానుకూల అమ్మకాలను కొనసాగిస్తామని ఆయన తెలిపారు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.